ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH

Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126

Regd. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఆంధ్రభూమి చందాదారులు

	స్థానిక ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	5-00	5-65	6-40
మూడు నెలలకు	14-68	16-90	19-00
అర్ధ సంవత్సరానికి	29-76	33-75	38-00
సంవత్సరానికి	59-52	67-00	75-50

వివరాలకు :- సర్క్యులేషన్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం. ప్ర.)

దోమ తెరల అల్లికకు
శ్రేష్ఠమైన రకం నూలు
మరియు
అన్ని సైజులలో రెడీమేడ్ దోమ తెరలకు
వచ్చేయండి :
తేజూ మల్స్
టెక్స్‌టైల్ ఎంపోరియం,
ఎమ్. జి రోడ్, సికింద్రాబాద్

సంపుటి 12 సంచిక 318 * సికింద్రాబాద్ 25—8—1972 శుక్రవారం * 8 పేజీలు : 16 పైసలు
(Inclusive of Excise Duty)

సిమ్లా ఒప్పందం సింహావలోకనానికై నేడే భారత, పాక్ అధికారుల చర్చలు

అధీన ప్రాంత శ్రేణి గుర్తింపులో పేచీల నివారణకై యత్నం

న్యూఢిల్లీ, ఆగస్టు 24 (యు.ఎన్ ఐ)

గత జూలైలో శిఖరాగ్ర చర్చల అనంతరం తొలిసారిగా భారత, పాకిస్తాన్ ఉన్నతాధికారుల సమావేశం రేపు శుక్రవారం జరుగనున్నది.

అధికారులస్థాయి సమావేశం జరపాలనే కార్యక్రమం లేకపోయినా సిమా ఒప్పందం అనంతర పరిణామాలను, వస్తుతః పరిస్థితిని సింహావలోకనం చేయడానికై ఈ సమావేశం జరపాలని ప్రధాని ఇందిరాగాంధీ వాక్ అధ్యక్షుడు భుట్టోకు చేసిన సూచన ఫలస్వరూపంగా చర్చలు జరుగుతున్నాయి.

ఉభయదేశాల సైన్యాధికారులు చర్చలు జరుపుతున్నారు. కాని జమ్మూ-కాశ్మీర్‌లో అధీన ప్రాంత శేణి నిర్ధారణలో చిక్కులు ఉత్పన్నమైనవి.

ఈ చిక్కులను పరిష్కరించడంలో సైనికాధికారులకు రేపటి చర్చలపై నిర్దేశ సూచనలు చేయాలని ఆశిస్తున్నారు.

ఉభయదేశాల సైన్యాధికారులు తిరిగి ఈ నెల 28న సుచేతగఢ్‌వద్ద సమావేశం కానున్నారు.

జమ్మూ-కాశ్మీర్‌లో అధీన ప్రాంత శేణిని గుర్తించడంలో కృతకృత్యులు కాగలరా లేదా అనే విషయంపైనే సేనాధికారుల చర్చల సాఫల్యం ఆధారపడి ఉన్నది.

ఒకవేళ అధీనప్రాంత శ్రేణి గుర్తింపు జరిగినా సేనల ఉపసంహరణ పట్టేనెల 4నాటికి పూర్తయితుందా లేదా అనేది సంశయాస్పదం. సిమా ఒప్పందంలోని సెప్టెంబర్ 4వతేదీనాటికి ఉపసంహరణ ముగియవలసి ఉన్నది.

అధీనప్రాంత శేణి నిర్ధారణ పిమ్మటనే మిగిలిన రంగాలనుండి సేనల ఉపసంహరణ సమస్య పరిశీలనకు వస్తుంది.

ప్రధాని ఇందిరాగాంధీ, ప్రధాన కార్యదర్శి శ్రీ పి. ఎన్. హక్సార్, భారత అధికారుల బృందానికి నాయకత్వం వహిస్తారు.

విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ టి. ఎన్ కౌల్ తదితర అధికారులు చర్చలలో పాల్గొంటారు.

చర్చలు రేపు సాయంత్రం 4గంటలకు ప్రారంభమౌతాయి.

జె. వి. ఆరోగ్య పరిస్థితి మరింత ఆందోళనకరం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఆగస్టు 24

రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు ఆరోగ్య పరిస్థితి నేటి సాయంత్రం మరింత క్షీణించింది.

శ్రీ నరసింగరావు అస్వస్థులు కావడంతో గత మంగళవారం ఉదయం ఇక్కడి ఇ. ఎన్. టి ఆసుపత్రిలో ముక్కు, సంబంధించి స్వల్ప ఆపరేషన్ జరిపారు.

అయితే మెదడులో రక్తనాళాలు దెబ్బతినడంతో ఆయన తీవ్ర అస్వస్థతకు గురైనారు.

ఆయన పరిస్థితి నేడు కొంచెం క్షీణించినట్లు ఆసుపత్రి సూపరింటెండెంటు శ్రీ ఎ. వి. ఎన్. రావు నేడు తాజా విలేకరులకు చెప్పారు.

శ్రీ జె. వి. తండ్రి శ్రీ గోపాలరావు ఆదిలాబాద్ జిల్లా లక్షెట్టిపేట తాలూకా జ్వారక గ్రామంనుండి నిన్న ఇక్కడికి కబురు పంపినట్లు చూశారు.

రాష్ట్ర గవర్నర్ శ్రీ బ్రజకుమార్ నెహ్రూ, ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, రాష్ట్ర మంత్రి శ్రీ దేవానందరావు తదితరులు మాజీ మంత్రులు పెద్దమనుషులు పలువురు అధికారులు అనధికారులు ఆయనను సందర్శించారు.

భూసంస్కరణలకు ఆటంకాలు కల్పించే శక్తులపట్ల అప్రమత్తత

కేంద్ర, రాష్ట్ర రహస్య పోలీసుశాఖకు ఆదేశాలు

హైదరాబాద్, ఆగస్టు 24 (యు ఎన్ ఐ)

భూ సంస్కరణల అమలును భగ్నం చేయడానికిగాని ఆటంకాలు కల్పించడానికి ప్రయత్నాలు జరుగుతాయేమో జాగ్రత్తగా గమనించారని కేంద్ర, రాష్ట్ర వత్వం రహస్య పోలీసు శాఖలకు ఆదేశాలు ఇచ్చినట్టు నేడు ఇక్కడ విశ్వసనీయంగా తెలియవచ్చింది.

భూ సంస్కరణలను డిసెంబర్ నెలాఖరులోగా అమలు జరపాలని గడువు నిర్ణయించినందువల్ల, కాంగ్రెస్ పార్టీలోని కొందరితో సహా, స్వప్రయోజన పరులు కొందరు, భూసంస్కరణలను, ముఖ్యంగా కమతాల పరిమితి నిబంధనను నీరుగార్చడానికి ప్రయత్నాలు తీవ్రతరం చేసినట్టు ప్రభుత్వంలోని అగ్రనాయకులు భావిస్తున్నట్టు తెలుస్తున్నది.

ఈ స్వప్రయోజనపరులే సంస్కరణలు సరిగా అమలు కాకుండా ఆటంకాలు కల్పించవచ్చునని కూడా అగ్రనాయకులు భావిస్తున్నారు.

సాంఘిక న్యాయం దృష్ట్యానే కాకుండా కాంతిపూర్వక పరిరక్షణాపరమైన దృష్ట్యా కూడా తీవ్రతర భూసంస్కరణలను సమర్థవంతంగా అమలు జరపవలసిఉంది.

భూ సంస్కరణల అమలును జాప్యంచేస్తే, భూములు లేని పేద ప్రజలలోనూ, ఇతర వర్గాలలోనూ పెద్ద తిరుగుబాటు రాగలదని ప్రధానమంత్రితోసహా పలువురు అగ్రనాయకులు ఇదివరకే సూచన హెచ్చరిక చేసారు.

అటువంటి పరిస్థితి రాకుండా నివారించాలని ప్రభుత్వం భావిస్తున్నది. అందుకే భూసంస్కరణలను సమర్థవంతంగా అమలు జరిపాలని భావించి అవసరమైన చర్యలు తీసుకొంటున్నది. ఈ సందర్భంలోనే రహస్య పోలీసుశాఖకు ఇచ్చిన ఆదేశాలను అత్యధిక ప్రాముఖ్యం ఉన్నదని అభిజ్ఞవర్గాలవారు భావిస్తున్నారు.

సమితిలో ప్రవేశానికి బంగ్లాదేశ్‌కు అర్హత లేదనిపాకిస్తాన్ వాదన

డిసెంబర్ 21వ తేదీనాటి భద్రతామండలి తీర్మానం అమలు పరచాలని పట్టుదల

న్యూఢిల్లీ, ఆగస్టు 24 (పి టి ఐ)

డిసెంబర్ 21వ తేదీన భద్రతామండలి ఆమోదించిన తీర్మానాన్ని ఆచరణలో పెడితే తప్ప తాజా ప్రభుత్వం సమితిలో ప్రవేశాన్ని కోరే అర్హత సంపాదించజాలదని పాకిస్తాన్ వాదించింది.

సమితి ఉపరితలో అసెంబ్లీ తీర్మానానికి విరుద్ధంగా పాకిస్తాన్‌ను విడగొట్టడంవల్ల బంగ్లాదేశ్ ఆవిర్భవించిందని పాకిస్తాన్ వాదిస్తున్నదని అధికవర్గాలను పేర్కొంటూ పాక్ రేడియో వెలడించింది.

తన్మధ్యలో సమితిలో సభ్యత్వం పొందడానికి బంగ్లాదేశ్‌కు అర్హతలేదని తీవర్గాలు తెలియజేశాయి.

సమితిలో సభ్యత్వం పొందడానికి నియమావళిలో సూచించిన అర్హతలు బంగ్లాదేశ్‌కు లేవని పాకిస్తాన్ వాదిస్తున్నది.

రాజకీయ పరిస్థితులను, పైరాలిలను రక్షించడంలో తాజా అధికారులు విఫలమైనారని ఇస్లామాబాద్ వర్గాలు ఆరోపించాయి.

పాకిస్తాన్, భారత దేశానికి లొంగిపోయిన సైనికులపై తాజా అధికారులకు ఎటువంటి సంబంధం లేదనీ, అయితే యుద్ధ ఖైదీల సమస్యను అడ్డం పెట్టుకొని గుర్తింపు సంపాదించుకోవాలనుకోవడం 1949వ సంవత్సరం జెనీవా ఒప్పందాన్ని ఉల్లంఘించడమేనని ఇస్లామాబాద్ వర్గాలు పేర్కొన్నట్టు పాకిస్తాన్ రేడియో ఒలియజేసింది.

ఉభయమండలి తీర్మానాన్ని ఆచరణలో పెట్టడంలో తాజా విఫలమైనా చెందిఉండాలి లేదా అతిక్రమణంట్టు అయిష్టతైనా ఉండి ఉండాలని విదు వ్యాఖ్యానించినట్టు రేడియో పాకిస్తాన్ పేర్కొన్నది.

తమ ఈ విధానాన్ని దృష్టిలో ఉంచుకొని కార్యదర్శులు, విదేశాంగ మంత్రులు స్థాయితో జరిపే సమావేశాలు ఫలప్రదమై సిమా ఒప్పందం ఆచరణకిత్మ మరింత వ్యవధి తరించాగలిస్తే పర్యావరణాన్ని ఈ వర్గాలు వెలడించినట్టు పాక్ రేడియో పేర్కొన్నది.

సిమా ఒప్పందాన్ని ఆచరణలోకి తేవాలన్నదే భారత పాకిస్తాన్ అభిమతమని తీవర్గాలు పేర్కొన్నవి.

యుద్ధ సమయంలో సింధీ ప్రాంతాన్ని పీడి ఇంచయుకు పోయిన పాకిస్తాన్ జాతీయులను తంగిపచ్చిన తర్వాత ఓడితక్కువ గలమని పాక్ ప్రభుత్వం హామీఇచ్చినట్టు పాకిస్తాన్ రేడియో పేర్కొంటుంది.

కలకత్తాలో నక్సలైట్ల రేడియో ప్రసారయంత్రాలు పోలీసుల స్వాధీనం

కలకత్తా, ఆగస్టు 24 (యు ఎన్ ఐ)

సెంట్రల్ కలకత్తాలో మొన్న రాత్రి ఒక ఇంటిపై దాడిచేసి రెండు రేడియో ట్రాన్స్‌మిటింగ్ యంత్రాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ రేడియో ప్రసారయంత్రాలను నక్సలైట్లు ఉపయోగించినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు.

ఒకనక్సలైట్ విద్యార్థిని అరెస్టుచేయడానికి పోలీసులు ప్రయత్నించారు. ఐతే ఆ విద్యార్థి తప్పించుకుని వెళ్ళిపోయాడు.

ఆదే భవనంలో ఒక వ్యాపారస్థుడిని అతని కుమారుడిని పోలీసులు అరెస్టు చేసారు.

ఈ రేడియో ప్రసార యంత్రాలను ఇతర ప్రాంతాలతో కమ్యూనికేషన్ కోసం వినియోగించారో లేక విదేశాలతో సంబంధాలకు ఉపయోగించారో తెలియలేదు. తూర్పుప్రాంతాలలోకూడా ఇదే విధంగా దాడులు జరిపి పోలీసులు ఇంతకుపూర్వం రెండు ప్రసార యంత్రాలను స్వాధీనపరచుకున్నారు.

అంతర్జాతీయ జల వ్యవహారాల సభ

ముసాయిదా రచనకు నేడు కె. యల్. రావు ప్రయాణం

న్యూఢిల్లీ ఆగస్టు 24

జిత్యరాజ్యసమితి ఆధ్వర్యంలో జరగబోయే అంతర్జాతీయ జల వ్యవహారాల మహాసభకు చర్చనీయాంశాల ముసాయిదా తయారు చేయడానికి వివిధదేశాల ప్రతినిధులతో కూడుకున్న కార్యాచరణబృందం సమావేశంలో పాల్గొనడానికి కేంద్ర ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు రేపుసాయంత్రంఇక్కడినుండిన్యూయార్క్ బయిల్దేరి వెడతారు.

ఆరురోజులపాటు సాగే ముసాయిదా రచన సమావేశం ఈనెల 27వ తేదీనాడు ప్రారంభమవుతుంది.

ఆర్థికసాంఘికమండలి అలాంటి సహజ వనరుల కమిటి సమావేశంపై రోమ్‌లో జరగనున్నప్పుడు ఈ మహాసభను ఏర్పాటు చేయాలనే ఆలోచన వచ్చినది.

బొంబాయి మునిసిపల్ సిబ్బంది పనిలోప్రవేశం

బొంబాయి, ఆగస్టు 24 (పి టి ఐ)

ఎడమూడు రోజులుగా సాగిన 90 వేల మంది మునిసిపల్ సిబ్బంది సమ్మె విరమించి నేడు పనికి హాజరవడంతో బొంబాయిలో పౌరజీవనం యథాస్థితికి వచ్చింది. మునిసిపల్ ఆస్పత్రులు చాలా భాగం నేడు పనిచేశాయి. మహారాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ 1240 బస్సులు బొంబాయి వీధులలో తిరుగ ప్రారంభించాయి. ఈ రోజు శ్రావణ పౌర్ణమి సందర్భంగా మునిసిపల్ పాఠశాలలు సెలవు ఇచ్చారు.

మునిసిపల్ సమ్మె సందర్భంగా అరెస్టు చేసిన ఉద్యోగులను పోలీసులు గత రాత్రి విడుదల చేసారు.

విశాఖ, శ్రీకాకుళం దుర్భిక్ష పరిస్థితిపై మంత్రుల చర్చలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
విశాఖపట్టణం, ఆగస్టు 24

విశాఖపట్టణం జిల్లాలోని దుర్భిక్ష పరిస్థితిపై గృహవసతిశాఖ మంత్రి ఎల్. లక్ష్మణదాస్ జిల్లా అధికారులు అనధికారులతో చర్చలు జరిపారు.

నాగార్జునసాగర్ ఎడమకాలువ గట్టుకు 11వ మైలువద్ద గండి

ఆంధ్రభూమి ప్రతినిధి)
విజయవాడ, ఆగస్టు 24

నాగార్జునసాగర్ ఎడమకాలువ గట్టు 11వ మైలువద్ద, హలియా ఆక్వెడక్ట్ సమీపంలో నిన్న సాయంత్రం గండిపడినది.

గట్టు తెగిన కారణంగా ఎడమ కాలువ ద్వారా నీటి సరఫరాను నిలిపివేశారు. ఈ ప్రాంతం రైతులు సేద్యానికి నీటి తీరక నందున ఇబ్బంది పడుతున్నారు. వరి తడి తర వంటలు నాటేపని దెబ్బతినడమే కాక ఇటీవల నాటినవారు ఎండిపోతున్నది. ఈ కాలువ గట్టుకు గండిపడిన కారణంతెలియరాలేదు.

ప్రధానితో మైసూర్ ముఖ్యమంత్రిసమావేశం

న్యూఢిల్లీ ఆగస్టు 24 (యు ఎన్ ఐ)

మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ డి దేవరాజ అర్స్ నేడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకుని రాష్ట్రంలో రాజకీయ పరిస్థితినిగురించి ఆమెకు వివరించిచెప్పారు.

పాకిస్తాన్‌కు ఆసియా బ్యాంక్ 11కోట్ల రుణం

న్యూఢిల్లీ ఆగస్టు 24 (యు ఎన్ ఐ)

ఆసియా అభివృద్ధిబ్యాంకు పాకిస్తాన్‌కు 11కోట్ల 95లక్షల రూపాయలమేర (డాలర్ల రూపంలో) పారిశ్రామికాభివృద్ధి రుణం ఇవ్వడానికి నిర్ణయించినది.

ఈ రుణం వివరాలను రూపొందించడానికి బ్యాంకు ప్రతినిధులు పాకిస్తాన్‌కుచేరుకున్నారు.

రైలులోనుండి దుమికి దొంగలను పట్టుకున్న బాలికల సాహసం

బొంబాయి, ఆగస్టు 24 (యు ఎన్ ఐ)

కాలేజీ విద్యార్థినులైన యిద్దరు బాలికలు లోకల్ ట్రయిన్‌లోనుండి దుమికి జేబుదొంగలను పట్టి రైల్వే పోలీసులకు అప్పగించారు.

అంజలీకులకర్ణి, అలకనాయక్ అనే బాలికలు యిద్దరు నిన్న చర్చిగేట్ స్టేషన్‌లో రైలుఎక్కారు. వారు ఉన్న స్త్రీల కంపార్టుమెంటులోకి ముగ్గురు అబ్బాయిలు ఎక్కారు. ఆ ముగ్గురిలో ఒకవ్యక్తి చెవులరింగులు అమ్మకానికి తెచ్చినట్లు ప్రచారించాడు.

బాలికలు ఆరింగులనాణ్యాన్ని పరీక్షిస్తున్నారు. తలోగా తక్కిన యిద్దరు అబ్బాయిలు హడావిడిగా రైలుదిగడం అంజలీకులకర్ణి గమనించింది. ఆమె పోలీసు ఆఫీసర్‌కుమార్తె. ఒక బాలికకు చెందిన హాండ్‌బ్యాగ్ తెరచి ఉంచడం అదిఖాళీగా ఉండడంకూడా ఆబాలిక గమనించింది.

వెంటనే యిద్దరుబాలికలు లోకల్‌లో నుండి దుమికి దొంగలనుపట్టుకున్నారు. బ్యాగ్‌లోనుండి మాయమైన కొన్నివస్తువులు ఒక అబ్బాయిపద్ద దొరికాయి. ఆ దొంగలను రైల్వేపోలీసులకు అప్పగించారు.

ఉదయం 11 గంటల ఆటతో బ్రహ్మాండమైన విడుదల
రేపు మరియు ఆదివారం రోజు 4 ఆటలు: ఉ. 11-00, 2.30, 6.00, 9.30



వెంకటేశ—హైదరాబాద్ సాగర్—ఆబిడ్స్, హైదరాబాద్ చిత్రాంజలి—సికింద్రాబాద్
నవీన్—వరంగల్ అశోక్—నిజామాబాద్ రాఘవ మహల్—ఖమ్మం
——అడ్వాన్స్ బుకింగ——
"వెంకటేశ" "సాగర్"లలో రోజూ ఉ॥ 11 గంటల నుండి మ॥ 1గంట వరకు పైతరగతికి కలదు.
"చిత్రాంజలి"లో ఆటల సమయాలలో కలదు

ఉపాధికల్పన పథకాల అమలుకు 90 కోట్ల రూపాయల మంజూరు

న్యూఢిల్లీ ఆగస్టు 24 (యు.ఎన్.ఐ)

రాష్ట్రాలలోను, కేంద్రపాలిత ప్రాంతాలలోనూ ఉపాధికల్పన పథకాలను కేంద్ర ప్రభుత్వం 90కోట్ల రూపాయలు కేటాయించింది.

విద్యావంతులైన నిరుద్యోగులకు ఉపాధి కల్పించడానికి ఉద్దేశించిన పథకాలను కొనసాగించడానికి 18కోట్ల రూపాయలను ఖర్చు చేసారు.

ప్రాథమిక విద్యా కార్యక్రమాలను అమలు జరపడం ద్వారా 20కోట్ల రూపాయలు ఖర్చు చేస్తారు. ఉద్యోగావకాశాలు, శిక్షణావకాశాలు కల్పించి ఇంజనీరింగ్, సాంకేతిక నిపుణులు, వైజ్ఞానిక వేత్తలు మొదలైన గొరికోసం ప్రత్యేక ఉపాధి కల్పన పథకాలను అమలు జరుపుతారు. ఈ పథకాలకు 27కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా.

జలాంతర్గాములలో చైనాకు మూడవస్థానం

వాషింగ్టన్ ఆగస్టు 24 (పి.)

అణుశక్తి చోదిత జలాంతర్గాములకి పేరు పడినదగిన పెన్ అడ్మిరల్ హైమన్. జి రికోవర్ పార్లమెంటుకు చైనా జలాంతర్గాముల బలాన్ని గురించి అపు అంచనాలను తెలియచేసారు. జలాంతర్గాముల బలంలో చైనాకు మూడవస్థానం లభిస్తుందని వెల్లడించారు.

చైనా జలాంతర్గాములు ఎక్కడైనా కనిపించాయా అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ "అదినేను చెప్పలేదు తీర సమీప ప్రాంతాలలో తిరుగుతున్నట్టు మట్టకు మనకు తెలుసు" అని ఆయన వివరించారు.

'నాట్' దేవత

న్యూఢిల్లీ, ఆగస్టు 24 (పి టి ఐ)

పిల్లలు చూడటానికి చిన్నదైనా యుద్ధంలో శత్రువులకు సింహస్వప్నమైన "నాట్" విమానాన్ని ఇక్కడ ఒక గ్రామీణుడు దేవతగా భావించి ప్రమిక్కాడు. ఇక్కడ జరుగుతున్న "డిఫెన్స్ ఎగ్జిబిషన్"లో నాట్ విమానాన్ని కూడా ప్రదర్శిస్తున్నారు.

పంచాంగం

శుక్రవారం, ఆగస్టు 25

స్వస్తిశ్రీ శాంధమాన పరీధావినామ సంవత్సర శ్రావణ కృష్ణ పాడ్యమి రాత్రి గం. 10-08 నిం॥ల వరకు. తదుపరి విదియ శతభిషం రాత్రి గం 8-13 నిం॥ల వరకు తర్వాత పూర్వాభాద్ర వర్జ్యం రాత్రి గం 2-14 నిం॥ల నుండి గం 3-44 నిం॥ల వరకు

ఉదయము కొత్త వ్యాపారముల ప్రారంభమునకూ ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్వీకృతులైనవీకూ, క్షౌరంగ సంబంధ విషయములకూ, గృహ వసతియందు మార్పులకూ బండుమి తులనుండి నమాయాపేక్షకూ శుభము.

మధ్యాహ్న సాయం సమయములు బహిరంగ సభలకూ, వ్యాపార సంబంధ విషయములకూ గృహవసతియందు మార్పులకూ సంగీత నాటక, రంగనచిత్రరంగ సంబంధ విషయములకూ ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ స్వీకృతులైనవీకూ, బహిరంగసభలకు శుభము

వ్యాపార రంగం:- వెండి బంగారములు. స్టాకులు, షేర్ల ధర హెచ్చును మూనెలు, నూనెగింజలు, పత్తి, జనపనార, యథాతథముగా నుండును.

ఆంధ్రభూమి

శుక్రవారం, 25 ఆగస్టు 1972

భుట్టో మడత పేచీల బెడద

పాకిస్తాన్ ప్రెసిడెంట్‌గారి "నర్మసచివు"లిద్దరు ఇవాళ ఢిల్లీ వస్తున్నారు:- ఒకానొక ముఖ్యమైన రాచకార్యాన్ని నెరవేర్చడానికి భుట్టోగారు వారిద్దరినీ పంపిస్తున్నారు:- వాళ్లు బహుశా తమ పని ముగిసేవరకూ ఢిల్లీలో ఉంటారు:- వారి శుభ నామధేయాలు- శ్రీ రఫీ రజా, శ్రీ అజీజ్ అహమ్మద్:- ఉభయులూ భుట్టోగారికి సన్నిహిత సలహాదారులేగాని అజీజ్‌గారికి భారతదేశం పేరు చెవితే ఒళ్లుమంట:- నిరంతరం ఇండియాను ద్వేషిస్తూ పేచీలకు దిగడమే పాకిస్తాన్‌కు అన్నివిధాలా శ్రేయస్కరమని అజీజ్ దృఢవిశ్వాసం:- రఫీ రజాగారు కొంతలో కొంత సబబుకు కట్టుబడే మనిషి అంటారు:- విసుగు విరామం లేకుండా సంపూర్ణంగా కాలం గడపడం పాకిస్తాన్‌కు క్షేమంకాదనీ, ఇండియా-పాకిస్తాన్‌ల మధ్య ప్రేమాభిమానాలు లేకపోయినా, కలహాలకు స్వస్తిచెప్పి సహజీవనం చేస్తే బాగుంటుందనీ, రఫీగారు వాదిస్తూంటారట:-

రెండు విభిన్న దృక్పథాలవారిని జోడించి, తన ప్రతినిధులుగా పంపించడంలో ప్రెసిడెంటు భుట్టోగారు తన సహజ ప్రవృత్తికి అనుగుణంగానే వ్యవహరించారు:- తనది ద్వంద్వవ్యక్తిత్వంగనుక, ఉభయధోరణులకూ ప్రాతినిధ్యం ఉండాలనుకున్నారు:- సంభాషణలో మెత్తదనం పనికిరాదు:- భారత ప్రభుత్వంతో కరుకుగా వ్యవహరించాలి:- మొండితనం ప్రదర్శించాలి:- అందుకు తగిన వ్యక్తి అజీజ్:- అంగళ్లకూడా దిగిరాకుండా శతించగలడు:- సరే, బాగుందిగాని, అజీజ్ మహాశయుడు మరీ "ఓవర్‌యాక్షన్" చేసి, తెగేదాకా లాగితే:- వ్యవహారం పూర్తిగా బెడసికొట్టడం భుట్టో మహాశయుడికి యిష్టంలేదు:- అజీజ్‌కు అప్పుడప్పుడు "జెకు"వేస్తూ సర్దిచెప్పడానికి రజాగారు పనికొస్తారు:- —అది భుట్టోగారి అతిగడుసుతనం:- "కలహం" అనే పాము దావకూడదు, సంప్రదింపులనే కర్ర విరగకూడదు:- ప్రతిష్టంభనతో ఇండియాను విసిగించాలి.

ఇలాంటి టక్కరితనం "శుద్ధదండుగ" అని భుట్టో మహాశయుడు ఎప్పటికి గ్రహించి దారికి వస్తాడో చెప్పలేము:- యింకా ఎంత నాటకం ఆడతాడో బొత్తిగా ఊహించలేము.

ప్రధాని శ్రీమతి గాంధీగారికి అందుకే చికాకు వేసింది:- సిమ్లా ఒప్పందం ప్రకారం, భుట్టో మహాశయుడు తనవంతు కర్తవ్యాలను నెరవేరుస్తాడనీ, వాటిలో మళ్లీ కొత్తపేచీలకు దిగడనీ శ్రీమతి గాంధీ ఆశించారు:- గట్టిగా మాటయిచ్చాడు మరి:- ఓంప్రథమం రెండు సమస్యలు చక్కబెడితే తక్కినవి నిదివిమీద చూసుకోవచ్చునని సిమ్లాలో రెండుపక్షాలవారూ ఏకాభిప్రాయానికి వచ్చారు:- (1) డిసెంబరు యుద్ధానంతరం, స్వాధీనప్రాంతాల విభజనరేఖ మారిపోయింది:- కొత్తవస్థితిని దృష్టిలో ఉంచుకుని హద్దులరేఖను మళ్లీ భాయపర్చి గుర్తులు పెటాలి:- పరస్పరవుల జోక్యం అనే ప్రసక్తి లేకుండా, రెండు ప్రభుత్వాల ప్రతినిధులూ న్యాయంగా తనిఖీచేసి, ఉమ్మడిగా ఒక అంగీకారానికి రావాలి:- వెనుకటి "అంతర్జాతీయ" సరిహద్దులరేఖ చెల్లదు:- అది చెరిగిపోయింది:- అంచేత ఐక్యరాజ్యసమితి పర్యవేక్షకుల డ్యూటీ ముగిసింది:- వాళ్లు యింక బిడాణా నర్దుకుని సెలవుతీసుకోవాలి:- (2) బాంగ్లాదేశ్‌ను అధికారికంగా గుర్తించడం విషయంలో, భుట్టోగారు సత్వరం చర్య తీసుకోవాలి:- పాక్ జాతీయ అసెంబ్లీకి యథార్థాన్ని గట్టిగా నచ్చచెప్పి, బాంగ్లాదేశాన్ని గుర్తించేటట్టు చూడాలి:- అది ఎంత త్వరగా జరిగితే అంత మంచిది:- పాక్ యుద్ధఖైదీల విడుదల సమస్య దానితో ముడిపడిందికనుక, గొలుసుకట్టు సమస్యల్ని త్వరగా పరిష్కరించాలి:- అర్జంటు పనులు పూర్తయితే, అందరూ హాయిగా ఊపిరి పీల్చుకోవచ్చును:- క్రమంగా తక్కిన లావాదేవీలనుకూడా ఓ కొలిక్కి లాగడానికి అవకాశం ఏర్పడుతుంది.

సిమ్లా సమావేశంలో అన్నింటికీ తలూపిన భుట్టోగారు, తీరా రంగంలో దిగాక పేటు పిరాయించారు:- ఒప్పందాన్ని అమలు జరపడంలో అడుగడుగునా మడతపేచీలు వస్తున్నాయి:- బాంగ్లాదేశ్ గుర్తింపు విషయాన్ని చెట్టెక్కించేశాడు:- కథ మొదటికొచ్చింది:- చైనా నియంతల పత్తాను చూసుకుని శీర్షాసనం వేస్తున్నాడు:- ఒట్టుతీసి గట్టున పెట్టేశాడు:- కాశ్మీర్‌లో యదార్థ స్వాధీనప్రాంత విభజన హద్దులకు కొతగుర్తులు పెట్టే కార్యక్రమం ముందుకు సాగడం లేదు:- ఉన్నతస్థాయి మిలిటరీ అధికారుల బృందాలు గొడవలు పడుతున్నాయి

ప్రధాని శ్రీమతి గాంధీగారు ఆలోచించారు:- సిమాఒప్పందం అనే [illegible] ముందుకు నడవడం లేదు:- భుట్టోగారికి సరాసరి వర్తమానం పంపించారు:- "యీ మడత పేచీలన్నీ దేనికి:- ఇవాళు మీ మనస్సులో ఉద్దేశమేమిటో లేఖ్చి చెప్పండి:- ఒప్పందం ప్రకారం నడుచుకోవాలనే ఆలోచన ఉందా లేదా? ఉంటే మీ యిబ్బందులు తెలియపర్చండి,- ఒకవేళ మీకు కొత్తకొత్త బేరాలు వస్తూంటే, వాటిని కొంచెం వర్జించండి:- ఏది ఏమైనా, అవరోధాల్ని తొలగించి, ముందుకు సాగడం శ్రేయస్కరం"

వర్తమానం ఫలితమే పాకిస్తాన్ ఉన్నతాధికారుల అగమనం:- వాళ్లు మన అధికారుల్ని కలుసుకుని అన్ని సంగతులూ మాట్లాడతారట:- భుట్టో తరఫున సమస్తమూ విశదీకరించి, యిబ్బందులు ఎందుకు వస్తున్నాయో వివరిస్తారట:- అసలు సంగతి మనకు ముందే తెలుసును:- పాకిస్తాన్ పంజాబీలు భుట్టోను బెదిరిస్తున్నారు:- వాళ "మొదటినుంచీ పాక్ రాజకీయాలను తమ గుప్పెటలో పెట్టుకుని శాసిస్తున్నారు:- వాళ అనుగ్రహంలేనిదే భుట్టో మహాశయుడు అధికారంలో ఉండలేడు:- పాక్ పంజాబీలకు ఇండియాపట్ల బద్ధవైరం:- అందుకే సిమా ఒప్పందాన్ని భగ్నం చెయ్యాలని వాళ్లు సంకల్పించారు:- చైనా నియంతలకు భారత ఉపఖండంలో శాంతి ఏర్పడటం యిష్టంలేదు:- పదవీవ్యామోహం మినహా మరొక ధ్యాసలేని భుట్టో పాక్ పంజాబీలు చైనా నియంతలూ ఎలా ఆడిస్తే అలా ఆడుతున్నాడు. ఈనరివలి భుట్టోతో ఎలా వ్యవహరించడమనేది మన సమస్య

27న నగరంలో వీరబ్రహ్మాలయం శంకుస్థాపన

హైదరాబాద్, ఆగస్టు 24

నగరంలో కాలిబండలోని వీరబ్రహ్మ వసంతరాయ ఆశ్రమంలో ఈనెల 27న ఉదయం 9గంటలకు గోవర్ధన పీఠాధిపతి శ్రీశ్రీ నిరంజనదేవ తీర్థస్వామి అనంతరగదుడు శంకరాచార్య (పూరీ శంకరాచార్య) శ్రీ పోతులూరి వీరబ్రహ్మాలయానికి శంకుస్థాపన చేస్తారు

కర్నూలుజిల్లా ఆదోనిపట్టణ వాస్తవ్యులు శ్రీ కాశీకామలింగేశ్వర దర్శకర్తలు బ్రహ్మశ్రీ ఈరన్న అచార్యులు బందెపల్లి శ్రీమతి ఈరమ్మగార్ల దన సహకారంతో కాలిబండలోని యదార్థ కాలజ్ఞాన ప్రచారక పీఠాధిపతి శ్రీ స్వామి లింగస్వామి పర్యవేక్షణలో ఈ శంకుస్థాపన ఉత్సవం జరుగుతుంది

ఈ ఆలయ నిర్మాణస్థలమును శిల్పకళా సార్వభౌమ శ్రీ గణపతిస్థపతిగారు పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా జరిగేసభకు టౌన్ ప్లానింగ్ జాయింట్ డైరెక్టర్ శ్రీ ఆర్. సోమసుందరరావు అధ్యక్షత వహిస్తారు

బెజారీసీ డైరెక్టర్ శ్రీ బి జయసేన ప్రారంభోపన్యాసం చేస్తారు.

శ్రీ పి. సూర్య ప్రకాశం ఆహ్వానసంపు ప్రముఖులుగా వ్యవహరిస్తారు.

ఆంధ్రాయూనివర్సిటీలో జర్నలిజం విభాగం ఏర్పాటుపై చర్చలు

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్టణం, ఆగస్టు 24

ఆంధ్రవిశ్వవిద్యాలయంలో జర్నలిజం కోర్సును ఏర్పాటు చేసే ప్రతిపాదనపై యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ త్రైసభ్య కమిటీ రెండు రోజుల చర్చలను పూర్తి చేసుకొని వెళ్లినది ఆంధ్ర విశ్వవిద్యాలయం జర్నలిజంలో ఒక సంవత్సరం డిప్లొమాను, డిగ్రీకోర్సును ప్రారంభించదలున్నది విద్యార్థులకోసం ఒక బెల్ఫింటరును కూడా ఏర్పాటు చేయదలున్నది

గుమ్మడి, గుర్జన్ కలప నాణ్యతపై పరిశోధనలు

విశాఖపట్టణం, ఆగస్టు 24

రాష్ట్రంలో విరివిగా లభించే గుమ్మడి గుర్జన్ చెట్టుకలప శ్రేష్ఠతను గురించి జరిపిన ప్రాథమిక పరిశోధనలు ఈకలప చెట్టుకర్ర అంత శ్రేష్ఠమైనదని చెదలు ఇతర కీటకాలు దీనికి పట్టవని, పుచ్చిపోదని ఆంధ్ర విశ్వవిద్యాలయ కెమిస్ట్రీ శాఖ అధిపతి ప్రొఫెసర్ ఎల్. రామచంద్రరావు పత్రికా విలేకరులకు తెలిపారు.

ఈ కలపపై పరిశోధనకు ఇండియన్ నేవినల్ సైన్స్ అకాడమీ 30వేల రూపాయలను మంజూరు చేసినది

పోదకాంబ అనే మరోచెట్టుపై జరిపిన పరిశోధనవల్ల రకపు పోటును తగ్గించడానికి అది ఉపయోగపడుతుందని పుంసత్వాన్ని హెచ్చించుతుందని స్పష్టమైనదని కూడా ప్రొఫెసర్ రామచంద్రరావు తెలియచేశారు

గ్రామాలలోని పేదలకు గృహవసతి కల్పనకై 12 రాష్ట్రాలలో శాసనం

న్యూఢిల్లీ ఆగస్టు 24 (యు ఎన్ ఐ)

గ్రామ ప్రాంతాలలో భూవసతి లేని పేదలు ప్రస్తుతం తామున్న స్థలాలలోనే గృహాలు నిర్మించుకొనే హక్కును కల్పించేందుకు దేశంలోని 12 రాష్ట్రాలు ఇప్పటికే శాసనాలు చేయాయి మిగతా రాష్ట్రాలు కూడా ఈ విషయంలో తగు చర్యలు తీసుకుంటున్నాయి

కేంద్ర నిర్మాణ కార్యక్రమాల గృహవసతిశాఖ మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత తన మంత్రిత్వశాఖకు చెందిన పార్లమెంటరీ సలహా సంఘం సమావేశంలో పై విషయం చెప్పారు

భూవసతిలేని పేదలకు గ్రామ ప్రాంతాలలో ఇళ్ల స్థలాలు ఏర్పాటు చేయటానికి కేంద్రం ఒక పథకాన్ని వర్తమాన సంవత్సరంలో అమలు జరుపనున్నదనీ, ఇందుకై కేంద్రం వీలోటు కేటాయించిందనీ శ్రీ దీక్షిత తెలియజేశారు

వివిధ రాష్ట్రాలకు కేంద్రం ఆయా రాష్ట్రాలు ఎదుర్కొంటున్న సమస్యనుబట్టి గృహవసతి పథకాలను అమలు జరపగల అవకాశాలనుబట్టి గ్రాంట్లు మంజూరుచేసిందని ఆయన అన్నారు.

వచ్చే పంచవర్ష కాలంలో గృహవసతి లేని పేదలకు గృహసౌకర్యాన్ని కలుగచేసే బృహత్పథకం ప్రారంభించే పిలుపునిస్తున్నదని శ్రీ దీక్షిత తెలియజేశారు. ఐదవ ప్రణాళికా కాలంలో అంచలవారీగా గృహనిర్మాణ పథకాలు అమలుజరిపే విషయము పరిశీలనలో ఉన్నదని ఆయన చెప్పారు

ఇళ్ల స్థలాలను పేదలకు పంచి ఇచ్చే కార్యక్రమాలను సత్వరంగా అమలు జరపాలని సభ్యులు కోరారు.

11 నగరాలలో మురికివాడల అభివృద్ధికై కేంద్రం ఒక కొత్త పథకాన్ని ప్రవేశపెట్టనదని కేంద్ర గృహ వసతిశాఖ సహాయమంత్రి శ్రీ డి పి ఎల్లోపాధ్యాయ చెప్పారు

కలకత్తా, బొంబాయి, ఢిల్లీ మదరాసు, హైదరాబాద్, అహమ్మదాబాద్, బెంగుళూర్, కాన్పూర్, పూనా నాగపూర్, లక్నోలలో తమపథకాలకు ప్రవేశపెడతారు

తాష్కెంట్‌లో భారత ప్రతినిధులకు స్వాగతం

తాష్కెంట్, ఆగస్టు 24 (యు ఎన్. ఐ)

ఆంధ్రప్రదేశ్ విధానసభ స్పీకర్ విడతల రంగారెడ్డి నాయకత్వాన నిన్న ఇక్కడకు వచ్చిన భారత ప్రతినిధి వర్గానికి ఆదరపూర్వకమైన స్వాగతం లభించినట్టు టాస్ తెలిపింది

భారత-సోవియట్ స్నేహ ఒప్పంద వార్షికోత్సవం, భారత స్వాతంత్ర్య రజతోత్సవాలసందర్భంగా "మైత్రీ మహోత్సవాలు"లో పాల్గొనే నిమిత్తం ఆ ప్రతినిధి వర్గం ఇక్కడకు వచ్చింది

సోవియట్ రిపబ్లిక్ 50వ వార్షికోత్సవ తరుణంలో రష్యా సందర్శించడం తమకు హర్షదాయకంగా ఉన్నదని శ్రీ విడతల రంగారెడ్డి అన్నారు

ఉభయదేశాల ప్రజల మధ్య స్నేహం, పరస్పరవిశ్వాసానేకాక సహకారం, అవగాహన పటిష్ఠపడ్డాయి. కాపట్యాన్ని, బాధిత పడుచుండటం సమాధేశాలు తోడ్పడగలవని ఆయన అన్నారు

తాష్కెంట్ పర్యటనా నంతరం, మాస్కో, లెనిన్‌గ్రాడ్ నగరాలను, యూక్రెయిన్, వోల్గా రష్యా, కీవ్ రాజధాని నగరాలనూ ఆ ప్రతినిధివర్గం సందర్శిస్తుంది

విచక్షణ లేకుండా స్త్రీలు, పిల్లలపై దాడులు

వియత్నాంలో పర్యటించివచ్చిన అమెరికామాజీఅటార్నీజనరల్ చెలడి

న్యూయార్క్, ఆగస్టు 24 (యు ఎన్ ఐ)

అమెరికా యుద్ధ విమానాలు ఉత్తర వియత్నాంలో ఆస్పత్రులను, పాఠశాలలను, ఆనకట్టలను, చర్చిలను ధ్వంసం చేసున్నాయని, వృద్ధులను, స్త్రీలను పిల్లలను హత్యచేస్తున్నాయని అమెరికా మాజీ అటార్నీ జనరల్ రామ్‌సేక్లార్క్ "లైఫ్" పత్రికలో రాశారని టాస్ వార్తా సంస్థ తెలియ జేసింది

ఇండో చైనాలో అమెరికా యుద్ధ నేరాలపై దర్యాప్తు జరుపుతున్న అంతర్జాతీయ సంఘం నిష్పక్షపాతగా కార్క్ ఇటీవలనే ఉత్తర వియత్నాం సందర్శించారు.

ఉత్తర వియత్నాం దక్షిణ ప్రాంతంలో అమెరికా విధ్వంస కాండ ఎక్కువగా ఉన్నదని ఆయన తెలిపారు.

ఏప్రిల్ 16 నుండి ఆగస్టు 4 వరకు హైఫాంగ్ నగరంపై అమెరికా యుద్ధ విమానాలు 101 సార్లు దాడి జరిపినట్టు తెలిసినదని ఆయన చెప్పారు.

ఈ దాడులలో మొత్తం సుమారు 2500 బాంబులు వేసి ప్రజలను హత్య చేసాయని ఆయన పేర్కొన్నారు

నగరంలో పద్మశాలి కాలనీ శంకుస్థాపన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 24

గత సోమవారంనాడు కవాడిగూడలో పద్మశాలి సహకార హౌసింగ్ సొసైటి నిర్మించనున్న కాలనీకి రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ టి అంజయ్య శంకుస్థాపన జరిపారు

రాష్ట్ర సహకార హౌసింగ్ సొసైటీల సమాఖ్య అధ్యక్షులు, నగర మాజీమేయర్ శ్రీ ఆనం విశ్వనాథం ఈసభకు అధ్యక్షత వహించారు

హౌసింగ్ సొసైటి అడ్‌హాక్ కమిటి చైర్మన్ శ్రీ టి రామచందర్ సభికులకు స్వాగతం చెప్పారు

పద్మశాలి సహకార హౌసింగ్ సొసైటి 250 మంది సభ్యులతో ప్రారంభించామని శ్రీ టి. రామచందర్ తెలియజేశారు. కార్మికమంత్రి శ్రీ అంజయ్య సహకారం తోడే తామీ సొసైటిని ఏర్పాటుచేయగలిగామని ఆయన అన్నారు

శ్రీయుతులు అడ్డగట్ల నరసయ్య, నగర కార్పొరేషన్ మాజీ కౌన్సిలర్ శ్రీ శంకరరావు సోమూర్ సోదరులు సభలో [illegible]

శ్రీ ఆనం విశ్వనాథం సభలో ప్రసంగిస్తూ ఈ హౌసింగ్ సొసైటి నిర్మించే కాలనీకి ఆర్థిక సహాయాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు

ఈ కాలనీలో నిర్మించబోయే మార్కండేయ సామి దేవాలయానికి మంత్రి మాజీకారావు శంకుస్థాపన చేశారు.

సొసైటి కార్యవర్గం

ఇటీవల జరిగిన సమావేశంలో 89-మంది పద్మశాలి హౌసింగ్ సొసైటి కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైరు.

శ్రీయుతులు టి. రామచందర్ (అధ్యక్షుడు) సి హెచ్. లక్ష్మణరావు, (ఉపాధ్యక్షుడు) టి లక్ష్మయ్య (కోశాధికారి) పి. విశ్వనాథం (ప్రధాన కార్యదర్శి) వి సత్యనారాయణ (సంయుక్త కార్యదర్శి) జి ఛెంటయ్య, (అర్గనైజింగ్ కార్యదర్శి)

శ్రీయుతులు టి కూమయ్య, ఓ. దుర్గయ్య, ఓ యాదగిరి, ఎస్. రామదాస్, జి రామలింగం, వి యాదగిరి పంతులు, డి చిన్నసరసింహం వి రాజారాం (ఇతర సభ్యులు)

జి. ఆర్. నరసయ్య పదవీ విరమణ

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, ఆగస్టు 24

శ్రీ జి. ఆర్. నరసయ్య నిజామాబాద్ ప్రభుత్వ ఉన్నత బాలిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పదవీ విరమణ చేసిన సందర్భములో విద్యార్థులు ఉపాధ్యాయులు, బోధులు సన్మానం చేశారు.

ఆయన 33 సంవత్సరములు నిరాడంబరముగ, నిష్పాక్షికముగ ఉద్యోగమునచేసి విద్యార్థి లోకానికి మాతృవరులై మార్గదర్శకులైనారు

ఆయన పెక్కు సంవత్సరాలు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా నుండి జనిత్వాల, సిరిసిల్ల, కరీంనగరం, చెన్నూరు, నిజామాబాద్‌లో అదర్శప్రాయముగా సరళంగా కృషిచేశారు.

శాసన సభ్యులవలెనే మునిసిపల్ చైర్మన్ ఎన్నిక

మంత్రి మానిక్‌రావు వెల్లడి

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, ఆగస్టు 24

మునిసిపల్ కౌన్సిల్స్ పదవీ కాలం పూర్తికాగానే మున్సిపాలిటీల ఎన్నికలు జరపడానికి స్పెషల్ ఆఫీసర్లను నియమిస్తారని రాష్ట్ర మునిసిపల్ పరిపాలనామంత్రి శ్రీ మానిక్‌రావు అన్నారు

మునిసిపల్ చైర్మన్‌లను ప్రజలు శాసన సభ్యులను ఎన్నుకున్నట్టుగానే ప్రత్యక్ష ఎన్నికల పద్ధతిలో ఎన్నుకుంటారనిఆయన చెప్పారు. త్వరితలో మునిసిపాలిటీల చైర్మన్‌లకు మరిన్ని అధికారాలిస్తారని ఆయన చెప్పారు

కౌన్సిలర్లలో అధిక భాగం తమ పార్టీ పాలకుల సౌకర్యాల గురించే పట్టించుకుంటారని మిగతావాటిని గురించి, మొత్తం మీద పట్టణ అభివృద్ధి గురించి పట్టించుకోరని ఆయన విమర్శించారు. కౌన్సిలర్ల మధ్య స్పర్థలను నివారించేందుకు మునిసిపాలిటీలను ఆరునెలలపాటు స్పెషల్ ఆఫీసర్ల క్రింద ఉంచి అతరువాత ఎన్నికలు జరపాలని ఆయన అన్నారు

పట్టణ మునిసిపల్ చైర్మన్ డాక్టర్ వి. చక్రధరరావు, మునిసిపల్ పాలనామంత్రి శ్రీ మానిక్‌రావుకు, హాంట్లాడ్స్, సహకార చక్కెర ఫ్యాక్టరీల మంత్రి శ్రీ రాజారామ్‌కు సంయుక్తంగా సన్మానపత్రం అందజేశారు

పట్టణంలో గొట్టపుబావుల తవ్వకానికి, డ్రైనేజి పథకానికి మునిసిపల్ కౌన్సిల్‌కు సహాయపడాలని శ్రీ చక్రధరరావు, రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించారు

నిజామాబాద్ మునిసిపల్ కౌన్సిల్ సమస్యలు తనకు తెలుసునని శ్రీ మానిక్‌రావు ద్వారా ఇవి పరిష్కారమయ్యేలా చూసానని మంత్రి శ్రీ రాజారామ్ అన్నారు.

వైస్ చైర్మన్ శ్రీ వేణుగోపాల్ వందన సమర్పణ చేసారు.

అత్యంత ఆధునిక చేతి గడియారం

టోక్యో ఆగస్టు 24 (ఎ పి)

గడియారాల పరిశ్రమలో అత్యంత ఆధునికమైన ఒక కొత్తరకం చేతి గడియారాన్ని జాపనీస్ సంస్థ ఒకటి తయారుచేసింది దీనిని "లిక్విడ్ క్రిస్టల్" చేతిగడియారమని వ్యవహరిస్తారు. ఇందులో మామూలు గడియారాలకువలె కదిలే ముళ్లు, ఇతర కదలికలు ఉండవు ఒకదిన్నర వోల్టుల శక్తితోనడిచే చిన్న రజత విద్యుత్ ఘటంతో ఇది పని చేస్తుంది

సమయాన్ని అంకెలలో ఎప్పటికప్పుడు కచ్చితంగా చూపిస్తుంది నెల రోజులలో 15 సెకండ్లకంటే ఎక్కువ తేడారాదు అంతకచ్చితంగా పని చేస్తుంది గడియారం

ఖరీదు లక్షయెన్లవరకు ఉంటుంది. అంటే ఇది 2500 డాలర్లతో సమానం. తొలుత వెలకు రెండువేల గడియారాలు పంపుతున తయారుచేసి జపాన్‌లోనే అమ్మాలని వీటినితయారు చేసున్న సంస్థ నిర్ణయించింది

ఈ సంవత్సరం ఆఖరులోగానే ఇవి అమ్మకానికి విడుదల కావచ్చునని అంచనా.

రాష్ట్రంలో కరవు నివారణకు తీవ్ర స్థాయిలో ప్రభుత్వ కృషి

నల్లగొండ జిల్లా పరిషత్ ప్రత్యేక సమావేశంలో టూరిజం మంత్రి దేవానందరావు వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

నల్లగొండ, ఆగస్టు 24

రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులవల్ల కలిగే దుష్పరిణామాలను అరికట్టటానికై రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన ప్రయత్నాలు చేస్తుందని రాష్ట్రటూరిజంశాఖ మంత్రి డాక్టర్ సి. హెచ్ దేవానందరావు వేడిక్కడ నల్లగొండ జిల్లా పరిషత్ సమావేశంలో చెప్పారు

నల్లగొండ జిల్లాలోని వందయిడి సమితుల అధ్యక్షులూ, జిల్లా అధికారులూ, తాలూకాల అధికారులు జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్ అధ్యక్షుడు, రెవిన్యూ శాఖ సభ్యుడు శ్రీ ఇక్బాల్‌సింగ్ ప్రభృతులు హాజరైన ప్రత్యేక సమావేశంలో మంత్రి దేవానందరావు పై విషయం చెప్పారు

నల్లగొండజిల్లాలో వర్షాభావం కారణంగా ఏర్పడిన కరువు పరిస్థితులను అంచనా వేయటానికై, ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు మంత్రి శ్రీ దేవానందరావును ఇక్కడికి పంపారు

శ్రీ దేవానందరావు నాలుగు రోజులుగా నల్లగొండ జిల్లాలో పర్యటించి పరిస్థితుల నన్నింటినీ సమగ్రంగా పరిశీలించారు.

ఈ వర్షాభావ పరిస్థితుల కారణంగా అటుంత్యోదులూ, కరువు మంచినీటి కొరత, పశువులకు మేత లభించక పోవటం ఇత్యాది ఇబ్బందులు కలిగాయనీ, వీటిని తొలగించేయటానికై రాష్ట్ర ప్రభుత్వం కాయికశక్తులు కృషిచేయా కేంద్రం నుండి తక్షణ సహాయాన్ని కోరిందని, త్వరలోనే కేంద్ర పరిశీలక బృందం రాష్ట్రంలో పర్యటించనున్నదని మంత్రి దేవానందరావు తెలియజేశారు

ప్రస్తుతమున్న ఇబ్బందులలో ముఖ్యమైనది. వీరి కార్మికులకు ఉపాధిని కల్పించటం ఈ విషయంలో ప్రభుత్వం సాధ్యమైనంత ఎక్కువగా ఉపాధికల్పనకై ప్రయత్నిస్తున్నది ఈ పరిస్థితిలో వ్యాపారస్తులు ప్రజాప్రయోజనాలు మరచి అక్రమ వ్యాపారానికి దారితీయరాదని మంత్రి దేవానందరావు హెచ్చరిక చేసారు

ప్రభుత్వం త్వరలోనే నల్లగొండ జిల్లాలోని ప్రజాప్రతినిధులను సరఫరా చేస్తుందనీ, తదితర సహాయక అవసరాలను గురించి కూడా తాను ముఖ్యమంత్రికి తెలియజేస్తానని ఆయన అన్నారు

జిల్లాలో కరువు పరిస్థితులను పరిష్కరించటానికై ఒక కోటి రూపాయలు ఖర్చు చేయవలసి యుంటుందని జిల్లా కలెక్టర్ శ్రీ సుబ్బయ్య అన్నారు

రెవిన్యూశాఖ సభ్యుడు శ్రీ ఇక్బాల్ సింగ్ ఈ సభలో ప్రసంగిస్తూ కరీంనగర్ మెదక్ జిల్లాలు రంగారెడ్డి నల్లగొండ జిల్లాలో కరువుపరిస్థితులు తీవ్రంగా ఉన్నాయన్నారు, నల్లగొండజిల్లాలో మంచినీటి సౌకర్యాలు కల్పించవలసిన అవసరం ఎంతయిన ఉందని ఆయనకిస్తారు.

ఆహార సంస్థనుండి ఆహారధాన్యాలను నల్లగొండజిల్లాకువంపి కరువుబాధ తొలగించే ఏర్పాటు చేయాలని సమితుల అధ్యక్షులు మంత్రికి విజ్ఞప్తి చేశారు

జిల్లాలో కరువు నివారణకై ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను గురించి జిల్లా కలెక్టర్ వివరించారు



మంత్రి శ్రీ జి రాజారామ్‌కు పౌర సన్మానం జరిపిన సందర్భంగా నిజామాబాద్ మున్సిపల్ కౌన్సిల్ అధ్యక్షులు డాక్టర్ వి చక్రధరరావు పత్రం సన్మానం చదువుతున్న దృశ్యం వేదికలోమంత్రులు జి రాజారామ్, మానిక్‌రావు, వైస్ చైర్మన్ శ్రీ వేణుగోపాల్‌లను చూడవచ్చు

క్రీడాభూమి

ఒలింపిక్ క్రీడలకు భారత డిప్యూటీ మంత్రి పయనం

న్యూఢిల్లీ, ఆగస్టు 24

ఒలింపిక్ క్రీడలో పాల్గొంటున్న మన క్రీడాకారుల వసతులను పరిశీలించడానికి కేంద్ర డిప్యూటీ విద్యామంత్రి శ్రీ కె ఎస్. రామస్వామి, నోర్త్ జోన్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ శ్రీ ఆర్ ఎల్ ఆనంద్ వేడిక్కడి నుండి బయలుదేరి వెళ్లారు. వారు మనక్రీడాకారుల ఆటలను కూడా పరిశీలిస్తారు.

లాలా స్మారక కబడ్డీ పోటీలు

హైదరాబాద్, ఆగస్టు 24 (పి టి.ఐ)

లాలాస్మారక కబడ్డీ టోర్నమెంట్స్ 'ఏ'డివిజన్ పోటీలు దూలపేట నవయువక మండలి ఆధ్వర్యంలో వచ్చేనెల రెండవ వారంలో జరుగుతాయి.

జనవాక్యం

షంషాబాద్‌లో కళాశాల అవశ్యకత

ఆర్యా,

హైదరాబాద్ జిల్లాలోని షంషాబాద్ తాలూకా కేంద్రం ఈ తాలూకాలో మొత్తం 7 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఇక్కడ ఒక బాలికల పాఠశాల, బాలుర ఉన్నత పాఠశాలఉన్నాయి తాలూకాలో ప్రతి సంవత్సరం దాదాపు ఐదువందల మంది విద్యార్థులు, ఎస్ ఎస్ సి పరీక్షలో ఉత్తీర్ణులవుతూంటారు తాలూకా కేంద్రమైన ఇక్కడ జూనియర్ కళాశాలలేనందున కొద్దిమంది శ్రీమంతులు మాత్రమే హైదరాబాద్ మొదలైన ఇతర ప్రాంతములకు వెళ్లి చదువుకుంటూ ఉన్నారు. బీద విద్యార్థులు విద్యాసక్తి ఉన్నా ఆర్థిక స్థితి బాగాలేక చదువు మానుకోవలసివస్తున్నది

విద్యార్థుల ఆసక్తిని గమనించి ఇక్కడ జూనియర్ కళాశాల స్థాపించాలని విద్యాశాఖాధికారులకు మనవిచేస్తున్నాము

ఎ శేషకుమార్

ఎ. అరుణ కుమార్

తదితరులు

షంషాబాద్

నగరంలో నేరము

అవతార్ మెహర్ బాబామిషన్: నారాయణగూడ బైపాస్ రోడ్డులో సాయంత్రం 6 గంటలకు బహిరంగసభ శ్రీ ఎమ్ డి. అనంతబుచ్చిన అధ్యక్షతనహిస్తారు డాక్టర్ జి ఎస్ ఎస్. మూర్తి, సి.డి బేగ్ ముఖ్యులు ప్రసంగిస్తారు.

రాజ్యాంగం 26వ సవరణను సవాలుచేస్తూ సుప్రీంకోర్టులో మాజీసంస్థానాధీశులపిటిషన్

ప్రణాళికల విజయానికి ప్రజల పాత్ర అవసరం

కేంద్ర మంత్రి డి.పి. ధార్ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 24 (పి టి ఐ యు ఎస్ ఐ)

ఆర్థికవృద్ధి కార్యక్రమాలలో ప్రజలు క్రియాశీలకమైన పాత్రను వహించడం వల్ల ప్రణాళికలు ప్రారంభం కాగలవని ప్రణాళికా మంత్రి శ్రీ డి పి ధార్ నిన్న లోక్ సభలో అంగీకరించారు.

ప్రణాళికల్ని అంగీకరించడంలో తమ పాత్ర మాత్రం వహించాడటంలేదని, అయితే ఇందుకు కాంగ్రెస్ ను మాత్రమే నిందించి ప్రయోజనంలేదని ఆయన అన్నారు. సమాజంలోని యావన్మందికీ నాయకులందరికీ కూడా ఈ విషయంలో బాధ్యత ఉన్నదని ఆయన చెప్పారు.

వెనుకబడిన ప్రాంతాలకు సంబంధించిన ఒక తీర్మానంపై చర్చలో జోక్యం చేసుకుంటూ ఆయన పైవిధంగా అన్నారు.

ప్రజలు క్రిందిస్థాయినుండి ప్రణాళికలలో పాల్గొన్నప్పుడే అవి విజయవంతమవుతాయని శ్రీ ధార్ చెప్పారు. అసలు ప్రణాళికా కార్యక్రమం యావత్తూ క్రిందిస్థాయినుండి ప్రారంభం కావాలని ఆయన పేర్కొన్నారు.

గ్రామాలు, సమితులు పునాదిరాళ్ళుగా ప్రణాళికలను నిర్వహించాలని ఆయన సూచించారు. గతం నుండి పాఠాలు నేర్చుకుని ఇకముందట కింది స్థాయినుండి ప్రణాళికను ప్రారంభించాలని ఆయన చెప్పారు.

దేశం యావత్తూ అభివృద్ధిని గురించి పట్టించుకుంటే తప్ప ప్రణాళికలు దెబ్బతింటాయని ఆయన అన్నారు.

అన్ని పార్టీలవారు విశేషాలను పిన్నకించి ఐదవ ప్రణాళికను రూపొందించడంలో కేంద్ర ప్రభుత్వంతో సహకరించాలని ఆయన సూచించారు.

నిర్మాణాత్మకమైన ప్రతిపాదన ఎవరి నుండి వచ్చినాసరే దానిని పూర్తిగా పరిశీలిస్తామని ఆయన చెప్పారు.

రాష్ట్రాల మధ్య ఒకే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలమధ్య అసమానతలున్నాయి. వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధిలనేది ఐదవ ప్రణాళిక మార్గదర్శిక సూత్రంగా ఉంటుందని ఆయన చెప్పారు.

ధరల సమస్యపై బంగ్లాదేశ్‌లో ఉద్యమాలకు నిర్ణయం

సెప్టెంబరు 8వ తేదీన ఆకలి యాత్రకు భాషానీ వర్గం విజ్ఞప్తి

రాజ్‌బరి (బంగ్లాదేశ్) ఆగస్టు 24 (ఎ ఎన్ ఐ)

అక్టోబరు 10వ తేదీకల్లా కొత్త రాజ్యాంగాన్ని తీసుకురాకపోతే, దేశవ్యాప్తంగా ఆందోళన జరపాలని నేషనల్ ఆవామీపార్టీ (భాషానీవర్గం) నిర్ణయించినది.

ధరల పెరుగుదల, ఆహార కొరత సమస్యలు సత్వర పరిష్కారానికి అవామీలీగ్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే నిమిత్తం బంగ్లాదేశ్‌లోని వామపక్షపార్టీ ఆందోళనా కార్యక్రమాలను రూపొందించినట్టు ఢాకా నుండి యు ఎన్ ఐ విలేకరి తెలుపుతున్నారు.

అధికారపార్టీ శాసనసభ్యులలో అవినీతి పెరిగిన విషయాన్ని కూడా ప్రజల దృష్టికి ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం కూడా ఆ పార్టీల కార్యక్రమంలో ఒకటి.

ముజఫర్ అహ్మద్ వర్గానికి చెందిన నేషనల్ అవామీపార్టీ, బంగ్లాదేశ్ కమ్యూనిస్ట్ పార్టీలు కూడా ఉద్యమం జరపబోవలసిన వాటిలో ఉన్నాయి. ఆ రెండూ మాస్కో అనుకూల పార్టీలే.

పౌరులందరకు ఆహార ధాన్యాలు సరిపడా చేయాలని ఆందోళనలో వచ్చేవారం జరపతేదిన భాషానీవర్గం జరపనున్న ఆకలియాత్ర పముఖమైనది.

కార్మికుల సాధనకు జరిపే ప్రజా ఉద్యమానికి తొలి చర్యగా ఈనెల 26వ తేదీన నిరసన ప్రదర్శనలు, ఊరేగింపులు జరపాలని బంగ్లాదేశ్ కమ్యూనిస్టుపార్టీ నిర్ణయించినది.

ఖమ్మంజిల్లా బంజారా యువజన సేవా సంఘం

(ఆంధ్రభూమి విలేకరి)

కొత్తగూడెం, ఆగస్టు 24

ఖమ్మం జిల్లా బంజారా యువజన సేవా సంఘ జిల్లాక సమావేశం ఇటీవల స్థానిక ఆర్య వైశ్య అన్నసత్రంలో జరిగింది. శ్రీ భూక్యాలక్ష్మా నాయక్ అధ్యక్షతవహించారు. ఈ సమావేశానికి దాదాపు 600 మంది బంజారా యువకులు హాజరైనారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ బి బిక్కులాల్ జిల్లాక నివేదికను సమర్పించారు. "గరీబీ హఠావో" నినాదాన్ననుసరించి, బంజారా జాతి సంక్షేమానికై విద్య, వ్యవసాయ, ఆర్థిక, సామాజిక రంగాలను మెరుగుపరచవలసిందిగా కోరుతూ సమావేశం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. జిల్లాకలెక్టర్‌కు ఒక వినతి పత్రం సమర్పించడానికై నిర్ణయించారు.

ఈ క్రిందివారిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు: శ్రీ ఎమ్ బాలూనాయక్, ఉపాధ్యక్షులు: శ్రీ జ లాందేవ్ నాయక్, శ్రీ బి బిక్కులాల్ రాథోడ్, ప్రధానకార్యదర్శి: శ్రీ బి భగవాన్‌దాస్ రాథోడ్, సంయుక్త కార్యదర్శులు: శ్రీ బన్సీలాల్ రాథోడ్, శ్రీ లాలూ రాథోడ్, అర్గనైజరు: శ్రీ బిక్షం నాయక్, శ్రీ బాలూ రాథోడ్, కోశాధికారి: శ్రీ రామచందర్ నాయక్ మరి 22 మంది సభ్యులు.

శ్రీ భూక్యాలాల్ వందన సమర్పణ చేసారు.

జనగామలో యువకళా సమితి

(ఆంధ్రభూమి విలేకరి)

జనగామ, ఆగస్టు 24

గుండ్లగర్లలోని యువ కళాసమితికి ఈ క్రింద వారిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు: శ్రీ టి శంకర్ ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్ నర్సింగరావు కార్యదర్శి శ్రీ ఎమ్ ఎస్ అలార్య కోశాధికారి శ్రీ పి యాదగిరి అర్గనైజింగ్ కార్యదర్శులు శ్రీయుతులు బి టి. కృష్ణ మనోహర్ షహీద్ మధుసూదనరావు.

నగరంలో సిగరెట్ ఫ్యాక్టరీ

విశాఖపట్నం ఆగస్టు 24 (యు ఎన్ ఐ)

హైదరాబాద్‌లోని నవభారత్ ఎంటర్ ప్రైజెస్ సంస్థకు యేటా 360 కోట్ల సిగరెట్లను ఉత్పత్తిచేయడానికి కేంద్రప్రభుత్వం లైసెన్సు ఇచ్చింది.

హైదరాబాద్ ఆల్విన్ మెటల్ వర్క్స్ సంస్థ హార్మోనిక్ కంప్రెసర్లతయారీకి 70 వేలకు పెంచడానికికూడా అనుమతి లభించింది.

బాలుగు కోట్ల పెట్టుబడి వంతున మార్గెటింగ్ కోటేషను ఉత్పత్తి చేయడానికిగాను ఇరవై కోట్ల చొప్పున ఒక పారిశ్రామిక వేత్తకు లైసెన్సు ఇచ్చారు.

ప్రైవేటు అభ్యర్థులు ఎస్. ఎస్. సి. పరీక్ష ఇవ్వడానికి అనుమతి

హైదరాబాద్ ఆగస్టు 24

ఏడవ తరగతి ఎస్ ఎస్ సి పబ్లిక్ పరీక్షలకు ప్రైవేటుగా కూర్చునే వారికి అవకాశం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు పాఠ్య విద్యావిభాగం డిప్యూటీ డైరెక్టర్ ఒక ప్రకటనలో తెలియ జేశారు.

ఏడవ తరగతి పరీక్షకు కూర్చునే బాలుర కనీస వయస్సు 14 సంవత్సరాలు బాలికల కనీస వయస్సు 12 సంవత్సరాలు ఉండాలనీ పరీక్ష ఇచ్చే నాటికి వారు ఐదవ తరగతిలో ఉత్తీర్ణులై రెండు సంవత్సరాలు దాటి ఉండాలనీ ఎస్ ఎస్ సి పరీక్షకు కూర్చోదలచిన విద్యార్థులు ఏడవ తరగతిలో ఉత్తీర్ణులైన తర్వాత మూడు సంవత్సరాల వ్యవధి కలిగి ఉండాలనీ ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

ఎస్ ఎస్ సి పరీక్ష ఇవ్వదలచిన బాలుర కనీస వయస్సు 16 సంవత్సరాలు. బాలికల కనీస వయస్సు 15 సంవత్సరాలు ఉండాలి.

బాలికలు నేరుగా ఎస్ ఎస్ సి పరీక్ష ఇచ్చే పద్ధతిని 1973వ సంవత్సరం నుండి మరో నాలుగు సంవత్సరాల వరకు మాత్రమే అనుమతిస్తారని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

పరీక్షల గురించిన వివరాలు తెలుసుకోదలచిన వారు అయా జిల్లాల విద్యాశాఖ అధికారులను సంప్రదించవచ్చునని ఈ ప్రకటనలో తెలియ జేశారు.

రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ నిర్మాణం త్వరితంచేయాలనివిజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 24

రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ నిర్మాణ కార్యక్రమాన్ని త్వరితం చేయకపోతే, రాష్ట్రంలో ఎరువులకు తీవ్రమైన కొరత ఏర్పడగలదని తెలంగాణా ప్రాంతీయసంఘ ఉపాధ్యక్షుడు సయద్ రహమత్ అలీ ఆందోళన ప్రకటించారు.

600 రూపాయలు, అంతకులోపు జీతం కల ఉద్యోగాలలోకూడా ఆ ఫ్యాక్టరీయాజమాన్యవర్గం స్థానికులను నియమించడం లేదని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఆజాదిపేతకు గురియవుతున్న నిర్వాసితుల సంఘ సమస్య రాష్ట్రంలోని కార్మికవర్గాయకులు కేంద్ర పభుత్వదృష్టికి తీసుకు వెళ్ళాలని కూడా ఆయన విజ్ఞప్తి చేసారు.

బోనస్ హెచ్చించాలనే ప్రతిపాదన 'సాంఘిక' న్యాయానికి విరుద్ధమట

కమిటీ పరిశీలనకు తయారు చేసిన నివేదికలో యజమానుల సమాఖ్య వాదన

బొంబాయి ఆగస్టు 24 (పి టి ఐ)

దారిద్ర్యపు స్థితిలో ఉన్న అత్యంతగా వెనుకబడిన వర్గాల జీవన స్థాయి పెంచడానికి "సాంఘిక న్యాయ" సాధనాన్నుపయోగించి బోనస్సు ఇవ్వాలి తప్ప కొద్ది మందిగా కల కార్మికులను "ప్రత్యేక హక్కులు కల వర్గం"గా తయారు చేసుకునేదానికి ఆ స్కీమును మలచరాదని కనీస బోనస్ హెచ్చింపు ప్రతిపాదనను వ్యతిరేకించిన యజమానుల సంఘం భారత సమాఖ్య ఒక నివేదికలో పేర్కొన్నది.

బోనస్ సమీక్షా సంఘ పరిశీలనకు రూపొందించిన ఆ నివేదిక ప్రతులను ఆ సమాఖ్య పత్రికలకు కూడా అంద జేసింది.

కనీస బోనస్సును 4 శాతం నుండి 8 పాయింటు 33 శాతానికి హెచ్చించే ప్రతిపాదన విమాత్రం సమర్థనీయంకాదనీ అసలు అది నిరాధారమైన ప్రతిపాదననీ కూడా ఆ యాజమాన్యుల సమాఖ్య వాదించింది.

సాంఘిక న్యాయసాధన అనే ఆశయం ప్రాతిపదికగా చూస్తే అటువంటి ప్రతిపాదనకు ఆస్కారమే లేదని సమాఖ్య వాదించింది.

"సాంఘిక న్యాయమనేదానిని బోనస్‌కు వర్తింపచేసి చూస్తే వ్యవస్థీకృతమైన పారిశ్రామికరంగంలో కాక ఏ కార్మిక శాసనము వర్తించని రక్షణలేని వ్యవసాయ కార్మికులు భూమిలేని కార్మికులు చిన్న తరహా చేతి వృత్తుల వారు మొదలైన వర్గాలకు ఆ బోనస్ సౌకర్యాన్ని వర్తింపచేయవలసి ఉంటుంది అని సమాఖ్య పేర్కొన్నది.

కనీస బోనస్ హెచ్చింపు వల్ల ఆర్థిక స్థోమతు పెద్దగా లేని పరిశ్రమలపై భారం పెరుగుతుందని అందువల్ల ఆర్థిక భారాలపై కూడా ఆ ప్రతిపాదన సమర్థనీయం కాదనీ సమాఖ్య పేర్కొన్నది. ఆ పరిశ్రమల విస్తరణ, ఆధునికీకరణ కార్యక్రమాలపై కూడా దాని ప్రభావం పడుతుంది. తత్ఫలితంగా అప్పటికే పనిచేస్తున్న కార్మికుల సంక్షేమానికి కొత్తవారికి ఉద్యోగావకాశాలు కల్పించడానికి కూడా ఆ పరిశ్రమలు కల్పించడానికి కూడా ఆ పరిశ్రమలు కర్మాగారాలు గిట్టుబాటులేవని సమాఖ్య వాదించింది.

"నష్టం వస్తున్న లేక తగు విధంగా లాభాలుగడించలేకున్న పరిశ్రమలు కూడా తప్పని సరిగా బోనస్ చెల్లించాలనే దానికి సూత్రపాయంగా మేము వ్యతిరేకం అని సమాఖ్య పేర్కొన్నది.

ఉగాండా పౌరసత్వం కలిగిన ఆసియా దేశీయులకు రక్షణ

ఐక్యరాజ్యసమితి, ఆగస్టు 24 (యు పి ఐ)

ఉగాండా పౌరసత్వంకలిగిన ఆసియా దేశస్థులను దేశం నుండి వెళ్ళగొట్టివేసే పమాద లేదని ఉగాండా సిన్న రాజధాని ఐక్యరాజ్యసమితి మానవ హక్కులసంఘానికి హామీ ఇచ్చింది.

జాతి విచక్షణ, మైనారిటీ రక్షణలకు సంబంధించిన ఐక్యరాజ్యసమితి ఉప సంఘం సమక్షంలో ఉగాండా దెలిగేట్ ఎల్లాడ్ కె బాపెన్యో మాట్లాడుతూ బ్రిటిష్ పాస్‌పోర్టులు కలిగిన 55 వేల మంది ఆసియాదేశస్థులనుమట్టుకు తమ ప్రభుత్వం పంపించి వేసుందని చెప్పారు.

ఉగాండా పౌరసత్వం కలిగిన ఆసియా దేశీయుల సంఖ్య 28వేలపరకు ఉంటుంది.

నుడాన్ అధ్యక్షుడు గాఫర్ నుమీరీ జోక్యంవల్ల వీరందరిని ఉగాండాలో ఉండనివ్వడానికి ఉగాండా అధ్యక్షుడు అంగీకరించినట్టు నుడాన్ సమాచార మంత్రి కైరోలో ప్రకటించారు.

మొరాకోలో త్వరలో ఎన్నికల నిర్వహణ

రబాత్, ఆగస్టు 24 (రాయిటర్)

ప్రస్తుత సంక్షోభిత పరిస్థితిని అధిగమించడానికై కొన్ని నెలల్లో ఎన్నికలు జరపగలమని మొరాకో రాజు హసన్ బాగ్దాదు చేసారు.

రాజకీయ వర్గాల ద్వారా మొరాకో సమస్యలను పరిష్కరించ తలపెట్టినట్టు ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఆయన చెప్పారు.

ప్రభుత్వంలో భాగస్వామి కావడానికి విపరీతమైన షరతులు విధిస్తే, రాజకీయ పార్టీలతో చర్చలుజరిపే పనికి ఉంటదని ఆయన హెచ్చరించారు.

ఒక దశాబ్దం నుండీ ఆపార్టీలు అధికారంలో లేవు.

గత తొమ్మిది సంవత్సరాలుగా ప్రజాస్వామిక విరుద్ధ విధానాలను అనుసరించడం వలనే దేశానికి నేడు ఈపరిస్థితి తటస్థించిన దని రెండుపార్టీలు విమర్శించాయి.

కొడంగల్‌లో డిగ్రీ కళాశాలకై విజ్ఞప్తి

కొడంగల్, ఆగస్టు 24

మహబూబ్‌నగర్ జిల్లా కొడంగల్‌లో పంచాయతీ భవనానికి ఇటీవల రాష్ట్రపంచాయతీరాజ్ మంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి శంకుస్థాపన చేసారు. అంతకుముందు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శ్రీ కె కె రెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారి, ఇతర అధికారులనధికారులు మంత్రికి స్వాగతం చెప్పారు.

ఆ తర్వాత రాష్ట్ర మున్సిపల్ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ మానిక్‌రావు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసారు. అతిథులకు పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ కె శ్రీనివాసరెడ్డి స్వాగతం చెప్పారు.

డిగ్రీకళాశాల, వెనుకబడిన తరగతుల వారి వసతి గృహాలు పాఠశాల భవనాలు పశువైద్యశాల, రిగ్గుల కేటాయింపు మొదలైనవి మంజూరు చేయవలసినదిగా మంత్రులకు శ్రీ గురునాథరెడ్డి తమ ప్రసంగంలో విజ్ఞప్తి చేసారు.

అధ్యక్షోపన్యాసములో మంత్రి శ్రీ ఎమ్. మానిక్‌రావు మాట్లాడుతూ ఇతర ప్రాంతాలకు ఆహారధాన్యాలు ఎగుమతి చేయవద్దనీ, ఈ ప్రాంతంలోని దొరకపోలకు మాత్రమే అందచేయవలసిందనీ, వ్యాపారస్థులు, సర్పంచ్‌లకు మంత్రి సలహా చెప్పారు.

అనాటి మధ్యాహ్నం హుస్నాబాద్‌లో 60 గృహాలుగల హరిజన కాలనీకి మంత్రి శ్రీ ఎమ్ మానిక్‌రావు శంకుస్థాపన చేసారు. ఈకాలనీలో నిర్మించే ఒక్కొక్క గృహానికి 1800 రూపాయలు వ్యయమవుతుంది. ఆతర్వాత ఏర్పాటు చేసిన సమావేశానికి పంచాయతీరాజ్ మంత్రి శ్రీ టి హయగ్రీవాచారి అధ్యక్షత వహించారు.

చెర్వు సరమ్మతు, మంచినీటి సరఫరా పాలేరు గ్రామానికి విద్యుద్దీకరణ మొదలైన పనులు కలుగచేయాలని మంత్రికి సమర్పించిన స్వాగతపత్రంలో గ్రామ సర్పంచ్ విజ్ఞప్తిచేసారు.

ఆతర్వాత మద్దూరు గ్రామంలో 60 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన రోడ్డు వంతెనకు మంత్రి శ్రీహయగ్రీవాచారి ప్రారంభోత్సవం చేసారు.

'యుద్ధఖైదీలను విడుదల చేస్తే బెంగాలీలను స్వదేశం పంపే ఏర్పాటు లేదు'

పాకిస్తాన్ పార్లమెంటులో మంత్రి ప్రకటన

కరాచి, ఆగస్టు 24 (ఎ పి)

బంగ్లాదేశ్‌లోని పాక్ యుద్ధ ఖైదీలను విడుదల చేసే పాకిస్తాన్‌లోని బెంగాలీలను పాక్ సాయుధ బలాలలోని బెంగాలీలను బంగ్లాదేశ్‌పంపే ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనేదీ లేదని పాక్ విద్యా మంత్రి పీర్జాదా నిన్న పార్లమెంటులో చెప్పారు.

యుద్ధ ఖైదీల విడుదల కోసం పాక్ ప్రభుత్వం ఎంతగా యత్నించినా, అవి ముందుకు సాగలేదని ఆయన అన్నారు.

బంగ్లాదేశ్ విమోచన బలాలు భారత సైనికుల సంయుక్త అధికారి పర్యానికి పాక్ సైనికులు మునిగిపోయారనీ అందువల్ల తమంత తాముగా యుద్ధఖైదీలను విడుదల చేసే వీలులేదని భారత ప్రభుత్వం వాదించడం వల్ల ఆయత్నాలు ముందుకు సాగలేదని ఆయన వివరించారు.

ఆంధ్రకేసరికి ఢిల్లీ సభలో శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, ఆగస్టు 24 (పి టి ఐ)

ఢిల్లీలో నివసిస్తున్న తెలుగు ప్రజలు నిన్న ఇక్కడ జరిగిన ఒక సమావేశంలో ఆంధ్రకేసరి స్వర్గీయ ప్రకాశం పంతులుకు నివాళులర్పించారు.

ప్రకాశం శతజయంతి సందర్భంగా తంతి తపాలాశాఖ అక్టోబరు 16వ తేదీన ఆయన చిత్రంతల ప్రత్యేక తపాలాబిళ్లను విడుదల చేస్తోంది.

అమ్ముల విశ్వనాథభాగవతార్ శ్రీ ప్రకాశం జీవిత విశేషాలను హరికథ రూపంలో గానం చేసారు.

దక్షిణ యెమెన్ విమానం మళ్ళింపు

నికోసియా, ఆగస్టు 24 (రాయిటర్ ఎ పి)

సాయుధులైన ఇద్దరు పురుషులు ఒక మహిళ కలసి దక్షిణ యెమెన్‌కు చెందిన విమానాన్ని నిన్న బీరుట్ నుండి స్వైప్రస్ మీదుగా లిబియాకు మళ్ళించుకు పోయారు.

తాము యూనిటీ ఆఫ్ సౌత్ యెమెన్ సంస్థకు చెందిన వారమని వారు చెప్పారు.

ఈ విమానం బీరుట్ నుండి కైరోకు వెళుతుండగా ఈ సంఘటన జరిగింది.

లిబియాలో ఈ ముగురు వ్యక్తులు దిగి సౌత్ విమానం కైరో చేరుకున్నది.

పెద్ద మడూరులో శివాజీ యూత్‌క్లబ్

జనగామ, ఆగస్టు 24

జనగామ తాలూకా పెద్దమడూరులో శివాజీయూత్‌క్లబ్ కార్యవర్గ సభ్యులుగా ఇటీవల ఈ క్రింది వారిని ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు శ్రీ ఎ రామచందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీ ఎ రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ కె వి హనుమంతరావు సహాయ కార్యదర్శి శ్రీ ఎమ్ కిషన్‌రావు సాంస్కృతిక కార్యదర్శి శ్రీ టి యాదగిరి ఆటల కార్యదర్శి శ్రీ ఎ సుధాకర్‌రెడ్డి గ్రంథాలయ కార్యదర్శి శ్రీ ఎమ్ రాజయ్య కోశాధికారి శ్రీ బుక్క మల్లయ్య సోషల్ వర్కర్ శ్రీ హెచ్ కృష్ణమూర్తి కన్వీనర్ శ్రీ ఎ రంగారెడ్డి సహాదారులు శ్రీయుతులు ఎ వెంకటరెడ్డి కె ఎమ్ సోమయ్య ఎస్. శోమరత్నం యాదగిరి సోమయ్య.

ఆలేరు సమితిలో నల్లగొండ జిల్లా కలెక్టర్ పర్యటన

ఆలేరు, ఆగస్టు 24

నల్లగొండజిల్లా ఆలేరు పంచాయతీ సమితిలోని రమణాధపురం, ఆలేరు, వంగపల్లి గ్రామాలలో నిర్మించనున్న హరిజన కాలనీలను గత ఆదివారంనాడు జిల్లా కలెక్టర్ శ్రీ ఎల్. సుబ్బయ్య సందర్శించారు.

కలెక్టర్ పర్యటనలో పెద్ద కందుకూరు చిన్నకందుకూరు గ్రామాలలోని హరిజనుల వ్యవసాయపు బావులను, రమణాధపురంలోని దొరకదివిని సందర్శించారు.

గ్రామాలలో మంచినీరు పక్కగ్రామం లభించక ప్రజలు పడుతున్న ఇబ్బందులను కలెక్టర్ సమీక్షించారు.

కలెక్టర్ పర్యటనలో భువనగిరిలోని సబ్ కలెక్టర్ శ్రీ ఎ ఎస్ తివారీ, పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ వై రాంరెడ్డి, బి డి వో శ్రీ కె రంగారావు మొదలైనవారు వెంట ఉన్నారు.

అత్యుత్తమమైన దానితో అంటించండి

ఫెవికాల్





ఫెవికాల్ ఎడ్హెసివ్‌లు ఎంతో రమణీయంగా వస్తువులను కలిపి జతచేస్తాయి. వెంటనే అంటిస్తాయి. పరిశుభ్రము. వాడకానికి తేలిక, సరాసరి వాడవచ్చును మరియు బహుళ ప్రయోజనం గలవి. ఫెవికాల్ ఎడ్హెసివ్‌లు ప్రత్యేక అవసరాలను తీర్చుటకు విభిన్న గ్రేడ్‌లలో దొరుకును. ఇవి ఇళ్లలో, ఆఫీసులలో మరియు పరిశ్రమలలో విస్తారంగా ఉపయోగింప బడుతున్నాయి.

ఎడ్హెసివ్‌ల విషయంలో, అత్యధిక ప్రజలు ఫెవికాల్‌నే విశ్వసిస్తూ వాడుతున్నారు.

FEVICOL VIDILITE

పరేఖ్ ఏజన్సీస్, పో.బా. నం. 11084, బొంబాయి-28
అహమదాబాదు-కలకత్తా-ఢిల్లీ-మద్రాసు-కాన్పూరు.

తయారుచేయువారు:
విడిలైట్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ బొంబాయి-28.

టానిక్ ఏదైనా ఆకలిని మాత్రమే పెంచగలిగితే
అది సగం పనిని మాత్రమే చేసినట్లు అవుతుంది



ఇన్‌క్రిమిన్* దళంలో చేరండి...
పెరుగుదల నిచ్చు ఆకలి పొందండి!

ఇన్‌క్రిమిన్ టానిక్ ఆకలిని పెంచుటయే గాక, అది తిన్న అధిక ఆహారమును అధిక పెరుగుదలగా మారుస్తుంది. ఎందువలనంటే, మీ పిల్లలు తుమించు ప్రోటీనులను ఎక్కువ ప్రయోజనకరముగా చేయగల ముఖ్యమైన అమినో ఏసిడ్ తో అది కూడి యున్నది.

పెద్ద పిల్లలకు (బడిలో చదివే) ఇన్‌క్రిమిన్ సిరప్ — 175 మి.లి. 57 మి. లి. ఇన్‌క్రిమిన్ డ్రాప్స్ పసి పిల్లలకు 10 మి. లి.



*ఇన్‌క్రిమిన్
టానిక్

అన్ని మందుల షాపులలో లభించుచున్నది

Laderle

కంపెనీలపై పన్నుల భారంతగ్గి లాభాలు పెరిగినట్టు వెల్లడి

బొంబాయి, ఆగస్టు 24 (యు.ఎన్ ఐ)

కంపెనీలపై పన్నుల భారం పెరిగిందని సాధారణంగా అందరూ అభిప్రాయపడతారు కాని మొత్తం లాభాలలో నుండి పన్నులకోసం కేటాయించే సొమ్ము 1965-66 సంవత్సరంనుండి 1970-71 సంవత్సరం వరకు అయిదేళ్ళ కాలంలో క్రమంగా తగ్గిపోయినట్టు "పబ్లిక్ లిమిటెడ్ కంపెనీల ఆర్థిక పరిస్థితులు"పై జరిపిన పరిశీలనలో వెల్లడైనది

పన్నులకు సంబంధించి కంపెనీలకుగానికి ప్రోత్సాహక పథకాలు రూపంలో యిచ్చిన పెక్కు రాయితీలు ఫలితంగా నికరంగా చెల్లించే పన్ను లు మామూలుగా చెల్లించవలసిన దానికన్న బాగా తగ్గిపోయినవని ఆ నివేదికలో చెప్పారు

రిజర్వుబ్యాంకు ఆర్థిక వ్యవహారాల విభాగానికి చెందిన డాక్టర్ ఎన్. ఎల్. షెట్టి పరిశీలన జరిపి తయారు చేసిన నివేదికను రిజర్వు బ్యాంకు మానవ వికాస శాఖ సంచికలో ప్రచురించారు

చెలించిన మూలధనం కోటి రూపాయలు, అంతకుపైగా ఉన్న 290 భారీ కంపెనీలు, మరి 1211 మధ్యతరహా కంపెనీలకు సంబంధించి యీ సర్వే నిర్వహించారు

పెన పేర్కొన్న ఐదేళ్ళ కాలంలో కంపెనీల నికరలాభాలు పెరిగాయనీ, ఐతే పన్నులు దానురాను తగ్గిపోయాయని ఆ నివేదికలో తెలిపారు ఆర్థిక మాంద్యం తీవ్రస్థాయి నందుకున్న 1967-68, 1968-69 సంవత్సరాలు నాటి స్థాయినుండి కంపెనీల లాభాలు బాగా పుంజుకుని కంపెనీల నికర లాభాలు 1968-69 లో 48 కోట్ల రూపాయల నుండి 1970-71 లో 97 కోట్లకు పెరిగినందున ఆ అయిదు సంవత్సరాల కాలంలో ప్రైవేటు రంగం కంపెనీలలో పెట్టుబడి పెట్టే విషయంలో స్పష్టంగా వ్యక్తమైన మందకొడితనానికి దారావాహం కాక యితర కారణాలు ఉండాలని ఆ నివేదికలో చెప్పారు

ప్రయాణీకులదోచుకున్న ఐదుగురు టాక్సీ డ్రైవర్లు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 24

కొందరు ప్రయాణీకులను గత ఆదివారం రాత్రి దోచుకున్న ఐదుగురు టాక్సీ డ్రైవర్లను నగర పోలీసులు అరెస్టు చేశారు

చేపూరుపల్లి వ్యాపారస్థుడు ఒకరు తమ గ్రామానికి వెళ్ళడానికి చార్మినార్ టాక్సీ స్టాండు నుండి టాక్సీని మాటాడుకొన్నారని ఆ టాక్సీ డ్రైవరు క్లీనర్ మరో నలుగురు టాక్సీ డ్రైవర్లతో కుటమై ప్రయాణీకుల దోపిడీ చేయ నిర్ణయించుకున్నారని పోలీసుల కథనాన్ని అనుసరించి తెలుస్తున్నది

ఆ వ్యాపారస్థుని ఆయన బంధువులను తీసుకొని టాక్సీ హరీ బావులీవద్ద ఒక సందుకు చేరుకొనగానే మరో టాక్సీలో నలుగురు టాక్సీ డ్రైవర్లు అక్కడికి వచ్చి మొదట టాక్సీని ఆపివేశారని వారంతా కలసి ప్రయాణీకులను కత్తి చూపి బెదిరించి వారివద్దగల 55 రూపాయలను దోచుకున్నారని తెలుస్తున్నది ఈ దోపిడితో సంబంధంగల మరొకరి కోసం పోలీసులు గాలిస్తున్నారు

పాకిస్తాన్‌లో కొత్తగా ఎన్నికలకై ప్రతిపక్ష పార్టీల విజ్ఞప్తి

న్యూఢిల్లీ ఆగస్టు 24 (యు ఎన్ ఐ)

అధ్యక్షుడు భుట్టో రాజీనామా చేయాలని, దేశంలో కొత్తగా ఎన్నికలు జరగాలని పాకిస్తాన్‌లోని కొన్ని ప్రతిపక్ష పార్టీలు కోరాయి సిమ్లా ఒప్పందాన్ని ఇవి నిరసించాయి

పాకిస్తాన్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అధ్యక్షతన నిష్పక్ష పాతమైన తాత్కాలిక ప్రభుత్వ పర్యవేక్షణలో రెండు నెలలలోగా కొత్తగా ఎన్నికలు జరగాలని తెరిక్ ఇ ఇస్లిక్‌బాల్ పార్టీ జాతీయ కార్యవర్గం కోరినది

కొత్తగా ఎన్నికలు జరపాలన్న కోర్కెను పంజాబ్ కౌన్సిల్ ముస్లిం లీగ్ నాయకులు బలపరిచారు ప్రస్తుత ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజా పోరాట సాగుతున్న దృష్ట్యా భుట్టో రాజీనామా చేయాలని వారు కోరారు సిమ్లా ఒప్పందాన్ని వారు విమర్శించారు

బిట్రగుంటవద్ద గూడ్సు వాగెన్ దొంగలపై రైల్వేరక్షకుల కాల్పులు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఆగస్టు 24

బిట్రగుంట మార్షలింగ్ యార్డులో గత మంగళవారం ఒక గూడ్సువాగెన్‌ను తెరచి దానిలోగలసామగ్రినిదొంగిలించప్రయత్నించిన ఇరువదిమందిపై రైల్వే రక్షణదళం సభ్యులు ఇద్దరు కాల్పులు జరిపారు

మార్షలింగ్‌యార్డువద్ద కాపలాఉన్న ఇద్దరు రక్షకులు ఇరువదిమంది వాగెన్‌ను వరుసగొట్టుతుండటం చూశారు వాగెన్ నుండి సామగ్రిని దొంగిలించదలచినవారు రైల్వేరక్షకులపై రాళ్ళు విసిరారు రక్షకులు రెండు రౌండ్లు కాల్చగా వారు పారిపోయారు దోపిడి దారులు వాగెన్‌నుండి 40బెల్లం సంచులను బయటికి తీశారు కాలిపోయినది

పోటింగ్ వయస్సు తగ్గింపు సమస్యపై పరిశీలనకు ముఖ్యమంత్రుల సమావేశం

మద్రాసు ముఖ్యమంత్రి కరుణానిధి సూచన

మద్రాసు ఆగస్టు 24 (యు ఎన్ ఐ)

వోటింగ్ వయస్సును 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలకు తగ్గించడమా లేదా అనే విషయంపై నిర్ణయం తీసుకోడానికి ప్రధానమంత్రి లేదా కేంద్ర న్యాయశాఖామంత్రి అధ్యక్షతన అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశాన్ని ఏర్పాటు చేయాలని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం కరుణానిధి సూచించారు

రాష్ట్ర విధానసభలో ప్రశ్నలకు సమాధానమిస్తూ కరుణానిధి ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల అభిప్రాయాలను అడిగి వారలో ఏప్రిల్‌లో కోరినదని చెప్పారు

ఈ విషయాన్ని పరిశీలించడానికి నియమించిన పార్లమెంటరీ కమిటీ రాజ్యాంగంలోని 326వ ఆర్టికల్‌ను సవరించాలని కోరినదని ఆయన చెప్పారు.

ఆరవ్యాప్త పరీక్షలో పరిశీలన జరపనుట్టి వోటింగ్ వయస్సుతగ్గిస్తే మరో పదికోట్ల మందికొత్త వోటర్లు జాబితాలోకి

కడపజిల్లా గ్రామంలో అగ్నిప్రమాదం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 24

కడపజిల్లా వెంకటాపురం సి వారు గ్రామం గొడియాలలో గత సోమవారం ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంభవించి లక్షరూపాయల విలువచేసే ఆహార ధాన్యం 90 గుడిసెలు కాలిపోయినవి ఈ ప్రమాదంలో గ్రామ మునసబుఇళ్లు పూర్తిగా కాలిపోయినది

బేగంబజారులో వర్తకుని బెదరించి డబ్బు అపహరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 24

బేగంబజారులోని ఒక కిరాణావర్తకుని ముగ్గురు వ్యక్తులు కత్తిచూపి బెదరించి గల్లాలోని వారం 425 రూపాయలు లాగుకొన్నారు

ఈముగురు మాటిరిస్కులని సికిందరాబాద్‌కు చెందినవారని వ్యాపారస్థుడు ఆ రోజు వ్యాపారంలో వచ్చిన డబ్బును లెక్కపెట్టుకుంటుండగా దుకాణంలో ప్రవేశించి బెదిరించి డబ్బును రూపాయల నోటిని వరుసనుండి లాగుకున్నారని పోలీసువారి కథనాన్ని అనుసరించి తెలుస్తున్నది ఆపిదిలో వచ్చిన వారు కొందరు దోపులను విన్నారుగా వారిలో ఒకరు దాపులో తమను వెంబడిస్తున్న వ్యక్తిని గాయపరచడాని మిడలు వారి సరిపోయింతో ఆతన్ని పట్టుకున్నారని మిగతా ఇద్దరు పారిపోయారని తెలుస్తున్నది

పోచంపల్లిలో స్వాతంత్ర్యోత్సవాలు

హైదరాబాద్ ఆగస్టు 24

భూదాన పోచంపల్లిలో నేతాజీ యువజన సంఘంవారిచే స్వాతంత్ర్య దినోత్సవాలు జరిగాయి

గ్రామంలోని గాంధీచి గహంవద్ద జరిగిన జెండావందన కార్యక్రమంలో విద్యార్థులు యువకులు గాంధీజీ పాల్గొన్నారు.

వివిధ పోటీలలో గెలుపొందిన వారికి యువజన సంఘం అధ్యక్షుడు శ్రీ జె. సుదర్శన్‌గౌడ్ బహుమతి ప్రదానంచేసారు

ఉగాండాకు భారత అధికారి పయనం

న్యూఢిల్లీ ఆగస్టు 24

ఉగాండా పర్యటనలో చర్చలకై విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ ఎస్ ఎ రహమాన్ రేపు కంపాలా బయలుదేరుతున్నారు

తంతితపాలా శాఖ

హైదరాబాద్ ముషీరాబాద్‌లోని టి ఇ బిల్డింగ్ కాంపౌండ్‌లో టైప్ III క్వార్టరు 2 టైప్ IV క్వార్టరు 2 నిర్మించుటకాను సి పి డబ్ల్యు డి లో అమోదించబడ్డలైన కంటాక్టరు మరియు రాష్ట్ర పి డబ్ల్యు డి ఎస్ ఇ ఎన్ అండ్ రైల్వేలోని సరైన జాబితాలోవున్న కంట్రాక్టర్ నుండి రాష్ట్రపతి తరపున ఎగ్జిక్యుటివ్ ఇంజనీర్ సివిల్ డివిజన్ (అండర్ టి) ఇంటి నెం 3-4-847 బర్కత్‌పుర హైదరాబాద్-27 (ఆ ప్ర) వారు 2-9-1972 తేదీ మధ్యాహ్నం 3-00 గంటల వరకు సీలువేసిన బిడ్ రేటు టెండర్లు కోరుతున్నారు అంచనావేసిన ఖరీదు రు 57 455/- కాలపరిమితి 9 నెలలు ధరావతు రు 1,437/- నిర్ణీత మైన పద్ధతిలో చెల్లించవలెను నిబంధనలు, టెండర్ ఫారాలు 1-9-72 తేదీ మధ్యాహ్నం 3-00 గంటలవరకు అన్ని పనిరోజులలో రు 5/- (వాపసుయివ్వని పైకం) చెల్లించి కరెంటు ఇన్‌కంటాక్స్ సర్టిఫికెట్ జారీ అయి వున్నట్టు రూడి పరచు ఒరిజినల్ పంపించి పొందవచ్చును వివరాలకు 28-8-72 తేదీ ఇండియన్ రెడ్ అర్మీ మీదవచ్చును

davp: 710(486)72

వరకీకరణ నవోత్సాహాన్ని పొందుటకు డాక్టర్ ఎమ్.బి.చౌదరి (గవర్నమెంట్ రిజిస్టర్డ్) సం పరించండి

సంప్రదింపు సమయాలు ఉ 8 గంటల నుండి మ 9 గంటల వరకు

రాయల్ డిస్పెన్సరీ

నవరంగ్‌టాకీస్ ఎదుట జాంబాగ్‌రోడ్, హైదరాబాద్

(Allied)

లైఫ్‌ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

(లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ 1956 చట్టం ప్రకారం స్థాపితం)

హైదరాబాద్ డివిజనల్ ఆఫీసు

మేము శ్రీ గుర్రపు వెంకటమల్లయ్య ఇంటి నెం: 1-11-42 వీవర్స్ కాలనీ పి ఓ. జనగామ (వరంగల్‌జిల్లా)వారి పేరయిచ్చిన జీవితబీమా పాలసీ నెంబరు: 27986098 పోయిందని తెలియపరిచింది కావున యీ తేదీనుండి నెలరోజులలోపుగా అత్యంతరాలు దాని యెడల డూప్లికేట్ పాలసీ యివ్వగలము

(సం) ఆర్. నారాయణన్

డివిజనల్ మేనేజర్

ప్రదేశం: హైదరాబాద్

తేదీ: 25-8-72

(ఆర్-5225)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ప్రజాపనులశాఖ (ప్రాజెక్టుల విభాగం)

గోదావరి వ్యాలీసర్కిల్ నెం: III దారూర్‌క్యాంప్: జగిత్యాల

కరీంనగర్ జిల్లా

ఆంధ్రప్రదేశ్ ఇండియా

టెండరు నోటీసు

నెం: 12/జి వి సి- III/72-73

తిగువ తెల్పిన పనులకు క్రమపద్ధతిన రిజిస్టరయిన కంట్రాక్టర్లు మరియు ప్రముఖ కంపెనీలనుండి దిగువ సంతకం చేసినవారు 30-9-72 తేదీ మధ్యాహ్నం 15-30 గంటల వరకు సీలువేసిన టెండర్లు కోరుచున్నారు. టెండరు అదే రోజు సాయంత్రం 16-00 గంటలకు తెరుస్తారు

పనుల సంఖ్య	పని పేరు	కంట్రాక్టు పైకం రు	ధరావతు పైకం రు	సేల్స్‌టాక్స్‌తోసహా పూర్తి షెడ్యూల్ జరీదు చేయవలసిన (వాపసు యివ్వరు) సొమ్ము	సమయం
1	2	3	4	5	6
1	జగిత్యాల - నిజామాబాద్ రోడ్‌పైన కి మీ. 68.97 (మైలు 43/0-550) వద్ద పోచంపాడు ప్రాజెక్టు జి ఎస్ కెనాల్‌కు అడ్డంగా డబుల్ లేన్ రోడ్ బ్రిడ్జి నిర్మించుట.	3 60లక్షలు	9,000/-	41 20	15 నెలలు
2.	పోచంపాడు ప్రాజెక్టు జి ఎస్. కెనాల్‌కు అడ్డంగా సింగిల్ లేన్‌రోడ్ బ్రిడ్జి నిర్మించుట (ఎ) కి మీ 74.60 (మైలు 46/6+-00)	1.80 లక్షలు	3,250/-	30 90	12 నెలలు
	(బి) కి మీ, 76 50 (మైలు 47/6+300)	1 20 లక్షలు	3,000/-	30,90	12 నెలలు
3.	పోచంపాడు ప్రాజెక్టు జి ఎస్. కెనాల్‌కు అడ్డంగా టైప్ II అండర్‌టన్నల్స్ నిర్మించుట (ఎ) కి మీ. 74 98(మైలు 46/6+440)	3 40 లక్షలు	8,500/-	41 20	15 నెలలు
	(బి) కి మీ 79.70(మైలు 49/6+370)	3 20 లక్షలు	8,000/-	41 20	15 నెలలు

1. పైన పేర్కొన్న పనులకు కంట్రాక్టు పద్ధతి ఎల్. ఎస్ పద్ధతి

2 టెండరు డాక్యుమెంట్లకు దరఖాస్తులు డాక్యుమెంట్ ఖరీదు క్రింద బ్యాంకు డిమాండ్ డ్రాఫ్టురూపంలో పే అండ్ ఎకౌంట్ ఆఫీసర్ వారి పేర జగిత్యాలలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ బ్రాంచీలో చెల్లించునట్లుగా వాసి దరఖాస్తులకు జత పరచి 21-9-72 వరకు పంపించవలెను. పోస్టుద్వారా టెండర్ డాక్యుమెంట్లు పంపదు టెండరు డాక్యుమెంటుకు దరఖాస్తు చేయునపుడు పి డబ్ల్యు డి కంట్రాక్టరుగా సరైన తరగతిలో రిజిస్ట్రేషన్ అయినట్లు రూడిపరచు పత్రాలను కూడా పంపించవలెను

3 టెండరు డాక్యుమెంట్లు దిగువ సంతకంచేసిన వారి కార్యాలయంలో పని రోజులలో చూడవచ్చును టెండర్ షెడ్యూళ్ళు 22-9-72 నుండి 27-9-72 వరకు సరవరా చేసారు

4 ధరావతు పైకం చెల్లింపు తదుపరి సిక్యూరిటీ డిపాజిట్లు ఇ ఎమ్ డి, ఎఫ్ ఎస్. డి కన్సెషన్, బ్యాంకు గ్యారంటీల ఆమోదం మన్నగుబాటు ఇతర వివరాలు ఆంధ్రప్రదేశ్ పి డబ్ల్యు డి నిబంధనల ప్రకారం టెండర్ డాక్యుమెంట్లలో వివరంగా కూడవచ్చును. ఏ ఇతర సమాచారమున్న దిగువ సంతకం చేసిన వారి కార్యాలయం నుండి అన్ని పని రోజుల్లో పొందవచ్చును

5 ఏ కారణంచూపక ఏ టెండరయిన లేదా అన్ని టెండర్లు నిరాకరించుటకు తిగువ సంతకం చేసిన వారికి హక్కుగలదు

కె. ఆర్. చూడామణి

సూపరింటెండింగ్ ఇంజనీర్

పి డబ్ల్యు డి

జి వి సర్కిల్ నెం: III

దారూర్‌క్యాంప్: జగిత్యాల

జిల్లా కరీంనగర్ (ఆ ప్ర)

దారూర్‌క్యాంప్; జగిత్యాల

తేది: 19-8-1972

విద్యారంగంలో ఎంతో అభివృద్ధి జరిగినా లక్ష్యం ఇంకా దూరమే

ఐదవ ప్రణాళికకు సంబంధించిన ముసాయిదా పత్రంలో వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 24 (యు. ఎన్.ఐ)

గత పాతిక సంవత్సరాలలోనూ విద్యారంగం ఎంతో విస్తరించి, అక్షరాస్యుల సంఖ్య అంతకు ముందు కంటె రెట్టింపు పెరిగినప్పటికీ పర్నాలుగు సంవత్సరాల లోపు పిల్లలందరకూ నిర్బంధ ప్రాథమిక విద్యాపథకాన్ని వర్తింపజేయాలనే రాజ్యాంగంలోని లక్ష్యాన్ని సాధించడానికిమరెంతో కృషి చేయవలసి ఉన్నది

ఐదవ ప్రణాళికలో విద్యారంగానికి సంబంధించి సాధించవలసిన లక్ష్యాలు గురించిన ముసాయిదా పత్రం పై ఇటీవల జాతీయాభివృద్ధి మండలి సమావేశంలో చర్చ జరిగింది

నాలుగవ ప్రణాళిక ఆఖరుకు 6-11 సంవత్సరాల మధ్యవయస్సుకల పిల్లలలో 84శాతం మందికి 11-14 సంవత్సరాల మధ్యవయస్సుకల పిల్లలలో 40శాతం మందికి ప్రాథమిక విద్యాపథకం వర్తింపచేయనున్నది అని ఆ పత్రంలో సూచించారు

1947లో అక్షరాస్యుల సంఖ్య 14 శాతం మాత్రమే ఉన్నది ప్రాథమిక పాఠశాలల సంఖ్య ఒక లక్ష 72వేలు వాటిలో విద్యార్థుల సంఖ్య 141 లక్షల 10వేల 6-11 సంవత్సరాల వయస్సు మధ్యకల పిల్లలసంఖ్యలో35శాతంఅన్నమాట మాధ్యమిక పాఠశాలస్థాయిలో 20లక్షల 40వేల మంది విద్యార్థులు ఉండేవారు అంటే 11-14 సంవత్సరాల మధ్యవయస్సుకల వారిలో 9శాతం మంది మాత్రమే ఆ పాఠశాలలో ఉండేవారు సెకండరీ పాఠశాలలు మాత్రం 5వేలు ఉండేవి వాటిలో 8 లక్షల 70వేలమంది విద్యార్థులు ఉండేవారు అంటే 14-17 సంవత్సరాలమధ్యవయస్సుకల పిల్లలలో 4 శాతం మంది మాత్రమే సెకండరీ విద్యఅభ్యసించేవారన్నమాటఇక ఉన్నత విద్యకు సంబంధించి, దేశంలో మొత్తం 19 విశ్వవిద్యాలయాలు, 400 కళాశాలలూ ఉండేవి వాటిలో మొత్తం రెండున్నర లక్షల మంది విద్యార్థులు ఉండేవారు.

విద్యారంగంపై సుమారు 57 కోట్ల రూపాయలు అంటే జాతీయాదాయంలో 60 శాతం కంటెకూడా తక్కువ పెట్టేవారు

విదేశీపాలకులకు అవసరమైనసిబ్బందికి శిక్షణ ఇచ్చే పద్ధతికి బదులు సమానత్వం సామాజిక న్యాయం అనే ఆశయాల ప్రాతిపదికగా నూతన సామాజిక వ్యవస్థ నిర్మాణానికి అనుగుణంగా ఏదో కార్యక్రమాన్ని చేపట్టడం అవసరమని గుర్తించి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం వయోజన విద్యాభ్యాసికి జాతీయ కార్యక్రమం చేపట్టారు

నేడు, దేశంలో ప్రాథమిక పాఠశాలలు 5 లక్షలు ఉన్నాయి విద్యార్థులు ఆరుకోట్ల మంది ఉన్నారు ఏ ప్రాంతంలోనైనా కాలినడకపై వెళ్ళవచ్చే దూరంలోనే పాఠశాలల ఏర్పాటు జరిగింది మాధ్యమిక పాఠశాలల సంఖ్య లక్షవరకు ఉన్నది వాటిలో విద్యార్థుల సంఖ్య 146 లక్షలున్నది అంటే 11-14 సంవత్సరాల మధ్య వయస్సుకల పిల్లలలో 35 శాతం మంది ఆ పాఠశాలలకు హాజరవుతున్నారు సెకండరీ పాఠశాలల సంఖ్య 40 వేలు ఉన్నది వాటిలో 75 లక్షల మంది విద్యార్థులున్నారు అంటే 14-17 సంవత్సరాల మధ్య వయస్సుకల పిల్లలలో 22 శాతం మంది పాఠశాలలకు హాజరవుతున్నారు

ఇకఉన్నతవిద్యకుసంబంధించి, దేశంలో నేడువిశ్వవిద్యాలయాలు కాక ఆ ప్రతిపత్తికల సంస్థల సంఖ్య వందవరకు ఉన్నది 25లక్షలమంది విద్యార్థులలో, మొత్తంఅన్ని రకాలకూ చెందిన సుమారు 3500 కళాశాలలు ఉన్నాయి

నాలుగవ ప్రణాళికలో విద్యారంగానికి 880 కోట్ల రూపాయలకు పైగా కేటాయించారు

పాఠ్యాంశాలు కూడా మారిపోయాయి వైజ్ఞానిక సాంకేతిక, వైద్య, వ్యవసాయ శాస్త్రాలలో విద్యాబోధన, పరిశోధనా కార్యక్రమాలకు ఎన్నో సౌకర్యాలు కల్పించారు ఈ నూతన విధానంవల్ల పారిశ్రామిక తదితర రంగాలలో అభివృద్ధి సాధనకు అవకాశం లభించినది

అయితే, సాధించవలసిన లక్ష్యాలకు సాధించిన వాటికి మధ్య అంతరం కూడా తీవ్రంగానే ఉన్నది. అన్నిటికీ ముఖ్యమైనది 14 సంవత్సరాలలోపు పిల్లలకు నిర్బంధ విద్యా పథకం వర్తింపచేయడమనే దానిలో విఫలం కావడమే

వాస్తవానికి 1960వ సంవత్సరానికల్లా ఆ లక్ష్యాన్ని సాధించవలసి ఉన్నది ప్రస్తుత పద్ధతిలో ఆ కృషి సాగితే 1984 ఆఖరులోకూడా ఈ లక్ష్యం తీరేదు సెకండరీ ఉన్నతస్థాయి విద్యా అవేది పేదపిల్లలకు ఇంకా అందుబాటులోకి రావేలేదు

విద్యా రంగంలోకూడా ప్రాంతీయ అసమానతలు కొట్టవచ్చినట్టు కనిపిస్తున్నాయి

అంతేకాక, బోధనా ప్రమాణాలు బాగా పడిపోయాయనేది సర్వత్రా వినిపిస్తున్న ఫిర్యాదు విద్యార్థులలో మాత్రమే క్రమశిక్షణా రాహిత్యం విపరీతమైంది

మొత్తం 56కోట్ల జనాభాలో సుమారు 70శాతం మంది ఇంకానిరక్షరాస్యులే

15-25 సంవత్సరాలమధ్య వయస్సుకల వారిలోనే నిరక్షరాస్యులసంఖ్య 8కోట్ల వరకు ఉన్నది

ఏ పద్ధతిలో విద్యాభివృద్ధి జరగాలో కొఠారి కమిషన్ సూచించినది

జాతీయ విద్యావిధానం క్రింద, ఆ కమిషన్ సిఫార్సులు అమలు కార్యక్రమాన్ని కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు పాటించినాయి అయితే ఇంకా అంతగా అభివృద్ధిసాగలేదు

నిర్బంధ ప్రాథమిక విద్యకు ఇప్పుడు. ఈ ముసాయిదాలో ప్రాధాన్యమిచ్చారు ఖచ్చితంగా నిర్వర్తించవలసిన మౌలిక కర్తవ్యాలలో ఒకటిగా దానిని పరిగణించారు.

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

టెండర్ నోటీసు

దిగువ తెల్పిన పనులకు పి డబ్ల్యు డి లో రిజిస్టరయిన కంట్రాక్టర్లు మరియు ప్రముఖ కంపెనీల నుండి దిగువ తెల్పినవారు సీలువేసిన టెండర్లు కోరుచున్నారు

పని పేరు	టెండర్ ఫీజు	ధరావతు (పని టెండర్ విలువలో 2%)	టెండర్ సెంటరు ఫీజు	పని పూర్తి చేయవలసిన గడువు
1 రామగుండం సెక్టర్ నెం: 1, 2లో జాన్ డ్రైనేజి పనులతో నవా వాటర్ టౌండ్ మెయిన్ కాలనీ రోడ్లు వేయుట	1,00,000/-	2,000/-	10/-	మార్కు చేసినతేదీ నుండి ఆరు మాసాలు
2 రామగుండం సెక్టర్-1 క్వార్టరుయు ఆఫీసర్ల పొంతలో 25 ఎమ్ ఎమ్ మందం కీల్ మకాడం రోడు వేయుట	61 000/-	1,220/-	10/-	" "
3 రామగుండంలో నెం: 5 7, 7-ఎ జస్క్రెయిన్స్ ఆర్ఓఎమ్ బంకర్లలో 62 ఎమ్ఎమ్ మందం కీల్ లీటింగ్ లూప్ రోడ్లు వేయుట	30,500/-	610/-	5/-	" "
4 రామగుండం - గోదావరి నదివద్ద (ఇందారం వద్దనుకు) ఎదమవైపున 35 కె వి టాన్స్‌మిషన్ లైన్‌టవరకు రక్షణవనులు (స్టోన్‌మెసోనరీ, తవ్వకం పని, స్టోన్‌పిచింగ్ మొదలగునవి)	33 000/-	660/-	5/-	" "
5 రామకృష్ణాపురం ఎమ్ కె నెం. 2 జస్క్రెయిన్‌లో హాలర్ షెడ్ నిర్మించుట	25,000/-	500/-	5/-	" "
6 రామకృష్ణాపురం ఎమ్ కె నెం: 8 జస్క్రెయిన్‌లో హాలర్ షెడ్ నిర్మించుట	25,000/-	500-/	5/-	" "

1. టెండరు 18-9-72 వరకు తీసుకోబడును
2. టెండరు 22-9-72 తేదీ మధ్యాహ్నం 12-00 గంటలకు కొత్తగూడెంలో తెరువబడును
3 క్వాంటిటీలు స్పెసిఫికేషన్ షెడ్యూల్‌లో టెండర్ పాలాలు, చీఫ్‌మాస్టర్ సింగరేణి కాలరీస్ కంపెని లిమిటెడ్ కొత్తగూడెం కాలరీస్ పి ఓ ఆ వ లేదా డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎస్ సి కంపెని లిమిటెడ్ బెల్లంపల్లి లేదా అసిస్టెంట్ చీఫ్‌మాస్టర్ రామగుండం డివిజన్, రామగుండం లేదా సింగరేణి కాలరీస్ కంపెని లిమిటెడ్: మెహర్ మంజిల్ పి బి. నెం: 18 ఖైరతాబాద్ పి ఓ హైదరాబాద్-4 (ఆ ప్ర) నుండి పని రోజుల్లో ఉ: 10-00 నుండి 5-00 గంటల వరకు పనికి ఎదుటగా పేర్కొన్న పైకం చెల్లించి 16-9-72 తేదీ వరకు పొందవచ్చును
4 ధరావతు పైకం చీఫ్‌మాస్టర్ కార్యాలయం కొత్తగూడెం కాలరీస్ లేదా డిప్యూటీ జనరల్ మేనేజర్ బల్లంపల్లి లేదా అసిస్టెంట్ చీఫ్‌మాస్టర్ రామగుండం డివిజన్ రామగుండం, లేదా ఎడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సింగరేణి కాలరీస్ కంపెని లిమిటెడ్, మెహర్ మంజిల్, ఖైరతాబాద్ పి ఓ. హైదరాబాద్-4 లలో లొక్కంగాని లేదా ప్రభుత్వ సెక్యూరిటీలలోగాని (సింగరేణి కాలరీస్ కంపెని లిమిటెడ్ కొత్తగూడం కాలరీస్ వారి పేర) చెలించవలెను ధరావతు పైకం రసీదు లేదా సెక్యూరిటీలు టెండరుతు జతపరచి సవరు వివరం టెండరు కలిగి వున్న పీలు కవరు పైనపేర్కొనవలెను లేనియెడల టెండరు చెలనేరదు నిల్వయున్న బిలుల పైకం క్రింద ధరావతు పైకం సర్దుబాటు చేయుటకు అంగీకరించబడదు
5 కంటాక్టర్లు ముఖ్యంగా కంట్రాక్టు మామూలునిబంధనల నెం: 24 క్లాజు మరియు అనుబంధం "ఎ"లో పైన దృష్టి వుంచవలెను ఎందుకనగా అట్టి దానిలో గనుల ప్రాంతం అభివృద్ధి ప్రాంతాలు వర్తించే కనీస జీతాల చట్టం ప్రకారం రేటు మార్చబడి యున్నవి (రెండు ప్రాంతాలకు అమ రేటు వర్తించనియెడల అభివృద్ధిప్రాంతంలో పని చేయుటకు తమరేట్ పేర్కొనవలెను మరియు గనుల ప్రాంతంలోపని చేయునప్పుడు పని నిర్వహించుటకుతాముఎంత అదనపు జీతం పేర్కొనేది కూడా తెల్ప వలెను)
6 ఏ కారణం చూపక ఏ టెండరయిన లేదా అన్ని టెండర్లు నిరాకరించుటకు లేదా పూర్తి టెండరు లేదా దానిలో కొంత భాగం అంగీకరించుటకు దిగువ తెల్పిన వారు హక్కు కలిగి వున్నారు
7 కంట్రాక్టరు టెండర్ షెడ్యూల్‌కు జతపరచి రిజిస్ట్రేషన్ ఫారాన్ని పూరించేసి సదరు ఫారం టెండరుకు జతపరచి పంపి తమ పేర్లను సింగరేణి కాలరీస్ కంపెని లిమిటెడ్‌లో నమోదు చేయించుకోవలెను

జనరల్ మేనేజర్

సింగరేణి కాలరీస్ కంపెని లిమిటెడ్

కొత్తగూడెం కాలరీస్ పి ఓ.

ఖమ్మంజిల్లా (ఆ ప్ర)

సుఖజీవనము గడుపుటకు

మీరు నిరుత్సాహముగాను బలహీనముగాను బాధా సంవత్సరాల నుండి బాధపడుతున్నట్లయితే ఈ రోజే మీరు డా॥ చౌహాన్ జి. డి. రాజ్‌పుత్ ప్రసిద్ధిగాంచిన సుఖరోగములను బాగుచేయుటలో 48 సంవత్సరాల అనుభవమున్నది పురుషుని బలహీనతను మందులద్వారా మరియు అత్యాధునిక పరికరములలో గ్యారంటీగా బాగు చేయబడును దూరపు జిల్లాలవారి సౌకర్యార్థం దవాఖాన ఆదివారమునాడు కూడా తెరచి యుండును సమయము: ఉ: 8-00 మొ: రా: 9-00 వరకు

రుల్దీప్ మెడికల్ హాల్ ESTD 1947

ముకరంజాహిల్స్ మొజంజాహి మార్కెట్‌వద్ద

ప్రీమియర్‌టెర్ ఎదుట హైదరాబాద్ ఫోన్ : 52287

Khan & Sons

కావలెను

ఉస్మానియా విశ్వవిద్యాలయానికి అనుబంధంగావున్న కాలేజీకి దిగువ తెలిపిన సిబ్బంది కావలెను:

పదవి	విద్యార్హతలు	అనుభవము
1. ప్రిన్సిపాల్	1 పరిగణన పొందిన సోషల్‌వర్క్ కళాశాలనుంచి సోషల్ వర్క్‌లో ప్రథమ/ద్వితీయ శ్రేణిలో ఎమ్ ఏ డిగ్రీ పొంది వుండాలి	1 సోషల్ వర్క్ న్యూటులు కళాశాలలో అడ్మినిస్ట్రేషన్ మరియు బోధనలో 5 సంవత్సరాల అనుభవం వుండాలి.
వేతనం స్కేలు: 700-50-1250 అలవెన్సులు అదనంగా లభిస్తాయి	లేక బొంబాయిలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ నుంచి సోషల్ సర్వీస్ అడ్మిని స్ట్రేషన్‌లో ప్రథమ/ద్వితీయ శ్రేణిలో పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లొమాను పొంది వుండాలి	సోషల్ వర్క్‌లో అండర్ గ్రాడ్యుయేట్/గ్రాడ్యుయేట్ కోర్సులు నిర్వహణలో అనుభవమున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
వయః పరిమితి 35-45 ఏండ్లు	2 సోషల్ వెల్‌ఫేర్ పాలసీ మరియు/లేక అడ్మినిస్ట్రేషన్‌లో డిగ్రీ లేక డిప్లొమా వుంటే అది అదనపు అర్హతగా పరిగణించబడును	2 సోషల్‌వర్క్ రంగంలో మరేదయినా ఇతర అనుభవం.
2 లెక్చరర్ల

విజయవంతమైన 40వ సంయుక్త వారం
రోజూ 3 ఆటలు: 2–15, 6–00, 9–30



సాగర్ ఆదిత్య, హైదరాబాద్ | అప్సర లాల్‌దర్వాజ | ప్రకాశ్ మంగళ్‌హాట్

దిగ్విజయమైన 20వ సంయుక్త వారం
రోజూ 3 ఆటలు: 2-30. 6-15. 9.30

శాంతి–ఎయిర్‌కూలర్, హైదరాబాద్ | కృష్ణ–నల్లగొండ | తీరందాజ్–కరీంనగర్

19వ సంయుక్త వారం



ప్రభాత్—హైదరాబాద్
ఆటల సమయాలు: 2-30, 6-00, 9-30
అడ్వాన్సు బుకింగ్:
ఉ: 11-00 నుండి 1-00 గంట పా: 4-00 నుండి 6-00 గంటలు
కృష్ణమహల్ నాగార్జునసాగర్ | భాస్కర్ నల్గొండ | వెంకటేశ–సంగారెడ్డి తదుపరి మార్పు కొత్తగూడెం

14వ సంయుక్త వారం

రోజూ 2–15, 6-00. 9-30
సుదర్శన్ | ప్యారడైజ్

కేంద్ర పరిశోధనా మండలి పథకం క్రింద కరీంనగర్‌జిల్లా ఎంపిక

ఆధునిక పద్ధతులద్వారా సహజవనరులను వినియోగంలోకి తీసుకురావడానికి కృషి

కాన్పూర్, ఆగస్టు 24 (పి టి ఐ)

అభివృద్ధి కార్యక్రమాలకోసం సహజ వనరులను ఆధునిక సాంకేతిక పద్ధతుల ద్వారా వినియోగంలోకి తీసుకువచ్చే పథకం క్రింద వైజ్ఞానిక పారిశ్రామిక పరిశోధనామండలి ఆంధ్రప్రదేశ్‌లో కరీంనగర్ జిల్లాను ఎంపిక చేసినది

ఈ పథకం క్రింద వైజ్ఞానిక, పారిశ్రామిక పరిశోధనామండలి వనరులబడినరెండు జిల్లాలను ఎంపికచేయడానికి నిర్ణయించినదనీ, రెండవజిల్లాను ఉత్తరాది రాష్ట్రాలలో ఎంపిక చేయవలసిఉందని పరిశోధనా మండలి డైరెక్టర్ జనరల్ డాక్టర్ నాయుడమ్మ మొన్న యిక్కడ ప్రకటించారు.

వాణిజ్య, పారిశ్రామిక వేత్తల సంఘాల ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ సాంకేతికరంగం ప్రస్తుత స్థాయిని మెరుగు పరచే ఉద్దేశంతో వివిధ పారిశ్రామిక సంస్థలకు, పరిశోధనాగారాలకు కావలసిన వైజ్ఞానిక సమాచారాన్ని అందచేయడానికి ఒక కేంద్రాన్ని పరిశోధనా మండలి ఏర్పాటు చేసుందనికూడా ఆయనతెలిపారు.

నిజామాబాద్ కాలేజి హాస్టల్ ఎన్నికలు

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాదు ఆగస్టు 24

జిల్లారోడ్డులోనున్న సాంఘిక సంక్షేమ కాలేజి హాస్టల్ విద్యార్థుల సమావేశం వారెన్ శ్రీ నరసింహులు అధ్యక్షతన 20వ తేదీన జరిగి క్రింది వారిని ఎన్నుకున్నారు

అధ్యక్షుడు ఎ నారాయణ, ఉపాధ్యక్షుడు. బెంజిమెన్ పెస్సి, కార్యదర్శి. బి దేవిదాస్‌గౌడు, ఆహార కార్యదర్శి. బి. శివరామారావు, ఆహార ఉపకార్యదర్శి: ఎ గణేష్, సాంస్కృతిక కార్యదర్శి: బి శ్యామ్‌సుందర్, గేమ్స్ కార్యదర్శి: బి లింగయ్య, సలహాదారులు, యం కిషన్‌గౌడు, యం పరమేశ్వర్, హాస్టలులోని కాలేజి విద్యార్థులు స్వాతంత్ర్య దినోత్సవమునాడు ఉదయం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సోషల్ వెల్‌ఫేర్ అధికారి శ్రీ యస్ నారాయణరెడ్డి హాజరయ్యారు ఉపన్యాసాలు, సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం యమ. కిషన్‌గౌడు వందన సమర్పణ చేసారు.

రెడ్ రివల్యూషన్ గ్రంథావిష్కరణ

విజయవాడ, ఆగస్టు 24

శ్రీ కాట్రగడ్డ నరసయ్య రచించిన రెడ్ రివల్యూషన్ (మాంస పరిశ్రమలు, వైట్ రివల్యూషన్ (పాలపరిశ్రమ), గ్రీన్ రివల్యూషన్ (వ్యవసాయం) పెంపొందించడంలో యువతరం అన్న పుస్తకాన్ని ఈ నెల 14వ తేదీ సాయంత్రం 4 గంటలకు విజయవాడలో రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి శ్రీ దేవానందరావుఆవిష్కరించారు.

లోగడ పత్రికలలోను కరపత్రరూపంలోను ప్రచురించబడిన దానినే పెంపొందించి ఈ పుస్తకంగా రచయిత వ్రాశారు ఈ సందర్భంలో మంత్రి శ్రీ దేవానందరావు మాట్లాడుతూ ఇతర దేశాలలో వలె మన దేశంలో యువతరంలో పుస్తకాలు చదివే అలవాటు పెంపొంద లేదని, ఆ విధానం పెంపొందాలని అన్నారు యువతరమే రేపటి నాయకులు, కనుక వారిని పెద్దగా మార్గంలోకి నడిపే గ్రంథాలు అందించాలనీ, శ్రీ నరసయ్య వ్రాసిన పెపుస్తకం అటువంటిదేనని అన్నారు ఈ పుస్తకం వారి మందికి ప్రయోజనం కలదన్న ఆశాభావం వ్యక్తంచేస తనకు యీపుస్తకాన్ని ఆవిష్కరించే అవకాశం లభించినందుకు సంతోషాన్ని వెలిబుచ్చారు. కార్యక్రమానికి శ్రీ జాయాజీరావుఅధ్యక్షతవహించారు. పాడి పరిశ్రమ, వ్యవసాయ పరిశ్రమ, మాంస పరిశ్రమ గ్రామజీవితానికి అనుబంధ పరిశ్రమలుగా రచయిత తెలియజేశారు

నిర్మల్ తాలూకాలో కరవు పరిస్థితుల పరిశీలన

నిర్మల్, ఆగస్టు 24

ఆదిలాబాద్‌జిల్లా నిర్మల్ తాలూకాలోని కరవు పరిస్థితులను తెలుసుకోడానికై కాన్ఫ్ నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ పి. నర్సారెడ్డి గత సోమవారంనాడు నిర్మల్ పట్టణం సందర్శించారు

ఆదిలాబాద్‌జిల్లా కలెక్టర్ శ్రీ కె వి.ఎస్ గౌడ్, నిర్మల్‌లోని రెవెన్యూ డివిజనల్ అధికారి మహమ్మద్ వసీ అహమ్మద్, తహసీల్దార్ శ్రీ వకారామ్, ఇన్‌చార్జి బి.డి.వో మహమ్మద్ వలీయుద్దీన్, పీడబ్ల్యూడి అసిస్టెంట్ ఇంజనీర్, విధాన పరిషత్ సభ్యులు శ్రీ ముకెర్జీషా, స్థానిక ఆనదికారులు మంత్రి శ్రీ నర్సారెడ్డికి స్వాగతం చెప్పారు

తాలూకాలోని కరువుపరిస్థితుల గురించి మంత్రి అధికార అనధికారులతో సంప్రదించారు వ్యవసాయపు పనులు పూర్తి స్థంభించిపోయాయనీ, నాటినపైరు వర్షాభావంవల్ల ఎండిపోయిందనీ, వేలాది వ్యవసాయ కూలీలు పనులులేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ మంత్రికి వారు విజ్ఞప్తి చేసారు సమీప ప్రాంతంలోని కరువు పరిస్థితులను చర్చించడానికై సమితి సర్వసభ్య సమావేశం త్వరలో ఏర్పాటు చేయవలసినదిగా మంత్రి బి.డి.వోకు ఆదేశించారు

నిర్మల్‌లోని హరిజనకాలనీ నిర్మాణ కార్యక్రమం త్వరలో పూర్తి చేయించవలసినదిగా పట్టణ మున్సిపల్ చైర్మన్‌కు మంత్రి చెప్పారు

పంజాబీ రచయిత్రి అమృత్‌యుగోస్లావియా యాత్ర

న్యూఢిల్లీ, ఆగస్టు 24

సుప్రసిద్ధ పంజాబీ రచయిత్రి శ్రీమతి అమృత ప్రీయతమ్ యుగోస్లావియాలోని స్టూగా నగరంలో ఈనెల నేటినుండి జరుగనున్న కవితోత్సవాలలో పాల్గొనడానికి వెళ్ళారు శ్రీమతి ప్రీయతమ్ జెకోస్లోవేకియా, పోలండ్ దేశాలు తూర్పు జర్మనీ సందర్శించవచ్చును సాంస్కృతిక వినిమయ కార్యక్రమాలక్రింద ఏర్పాటు అయ్యే ఉత్సవాలలో ఆమె పాల్గొంటారు ఆమె ఆరు వారాలపాటు పర్యటన జరుపుతారు.

మిడుతల నిర్మూలన పరిశోధనా పథకానికి అమెరికా సహాయం

న్యూఢిల్లీ ఆగస్టు 24

మిడుతల నిర్మూలనకు పంజాబుయూనివర్సిటీలో ఒక కొత్త పరిశోధనను ప్రారంభించారు మిగమిడుతలకునవుంపకత్వాన్ని ప్రాసెస్‌చేయటం ద్వారా మిడుతల సంతతిని నిరోధించటం ఈ పరిశోధనా పథక లక్ష్యం

అనేక వందల మైళ్ళ పర్యంతం విస్తరించి సూర్యరశ్మిని సైతం అడ్డుకొంటూ వచ్చే బహ్మాండమైన మిడుతల దండు తరచు ఇండియా మీద విరుచుకపడుతుంటాయి దారిలో కనపడిన పచ్చని పైరును సర్వనాశనం చేసుంటాయి ఈ దండు పంటబేలపై పడ్డాయంటే వాటిని ఆపటం బహ్మతరం కాదు

మూడేళ్ళ పరిశోధనా పథకానికి ధన సహాయంగా అమెరికా ప్రభుత్వం ఒకలక్ష 87 వేల రూపాయల విరాళం ఇచ్చిందని అమెరికా రాయబార కార్యాలయం ప్రకటించినది పంజాబుయూనివర్సిటీ జూఆలజీ పూర్వ ప్రొఫెసరు డాక్టర్ విశ్వనాథ్ ఈ పరిశోధనకు ఆధ్వర్యం వహిస్తారు

మిడుతలు ప్రపంచ రైతాంగానికిపరమ శత్రువులు మిడుతల సంతతిని నిరోధించటానికి తోడ్పడగల ప్రక్రియలనుకనుగొనటానికి భారతీయ శాస్త్రజ్ఞులు ప్రయత్నిస్తారు వీరి పరిశోధనా ఫలితాలు అనేక దేశాల కర్షకులకు లభించగలవు

శ్రీకాకుళం జిల్లాలో 9మందినక్సలైట్లుఅరెస్టు

హైదరాబాద్, ఆగస్టు 24 (యుఎన్ఐ)

నవరదండాగి తుమ్మకొండ ఇండస్టుల నాలుకత్యాన గల నక్సలైట్ల బృందాన్ని శ్రీకాకుళం జిలాలోని కెరసింగి కొండల ప్రాంతంలో పోలీసులు మొన్న అరెస్టు చేసారు ఇందులో 9 మంది ఉన్నారు

ఈ ప్రాంతంలో గాలింపు చర్యలు సాగిసున్న పోలీసులపై నక్సలైట్లుకాల్పులు ప్రారంభించి, బాటబాంబులు పేసినిరనట్లు ఇళ్ళకుదికి అందిన సమాచారం వల్ల తెలిసింది

అయితే పోలీసులెవరూ గాయపడలేదని వారు నక్సలైట్లను చుట్టిముట్టి అరెస్టు చేసారని పోలీసు ప్రధాన కార్యాలయం తెలియజేసింది

దామలార హత్యకేసు సందర్భంలో నవరదండాగి కోసం పోలీసులు గాలిస్తున్నారు

యెహోవా సాక్షుల ద్వైవార్షిక సమావేశం

హైదరాబాద్ ఆగస్టు 24

స్థానిక యెహోవా సాక్షులు సెప్టెంబరు 1వ తేదీనుండి 3వ తేదీ వరకు హైదరాబాద్ నారాయణగూడ వై ఎం సి ఎ హాలులో రాష్ట్రీయ యెహోవా సాక్షుల ద్వైవార్షిక సమావేశాన్ని ఏర్పాటు చేసున్నారు. ఈ సమావేశమునకు ఆంధ్రప్రదేశ్ నలుమూలలనుంచి ప్రతినిధులు వస్తారు మూడు రోజులు జరుగు ఈసమావేశములో పాల్గొనుటకు యెహోవా సాక్షులు, ఇతర సత్యులకు ఉపన్యాసకులు, ప్రదర్శనలు, టెలిఫోటోలు, బైబులు ఆధారంగా చర్చలు జరుగుతాయి

సెప్టెంబరు 3వ తేదీ ఉదయం 6 గంటలకు సమావేశములు బాప్టిజమ్ సొసైటి ప్రతినిధి శ్రీ ఆర్. జె మానిలా మణి, ప్రసంగిస్తారు.

రష్యన్ భాషా డిప్లొమా పరీక్ష ఫలితాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 24

మే నెలలో భారత రష్యా సాంస్కృతిక సంఘంవారు నిర్వహించిన న్యూఢిల్లీలోని ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రష్యన్ లాంగ్వేజస్ డిప్లొమా, సర్టిఫికెట్ పరీక్షలలో ఈ క్రిందివారు ఉత్తీర్ణులయ్యారు.

అఖిల భారత స్థాయిలో ఇమారి సాయి కల్పన ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు డిప్లొమా ఎస్ ఎస్. లక్ష్మీజయంతి, వినయ్ ఎం పటేల్, డి విద్యారావు (డిస్టింక్షన్) ప్రదీప్‌కుమార్ విద్యారావు (ప్రథమ శ్రేణి) సర్టిఫికెట్ పరీక్ష:– ఎసి సాయి కల్పన) కె అశోక్‌కుమార్ (డిస్టింక్షన్) ఎ మహీంద్రబాబు కె ఉదయలక్ష్మి, జి యు. రంగనాథం (ప్రథమ శ్రేణి) డి శేషగిరిరావు (ద్వితీయ) వి సుదర్శన్, నక్షి సీతారామన్.

నిజామాబాదు ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాదు ఆగస్టు 24

నిజామాబాదు పట్టణములోని ఫోటోగ్రాఫర్ల సమావేశం ఆదివారంనాడు స్థానిక కమల్ స్టూడియోలో జరిగింది ఫోటోగ్రాఫర్ల సమాఖ్య నొకదానిని స్థాపించటకు తీర్మానించి సమావేశం కి-ది కార్యవర్గాన్ని ఏకగ్రీవంగాఎన్నుకున్నారు అసోసియేషన్ పేరును "ది నిజామాబాద్ జిల్లా ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్" అని నామకరణంచేసారు

అధ్యక్షులు శ్రీ యస్. కె రామన్, ఉపాధ్యక్షులు: శ్రీ యస్ వి లక్ష్మణ్, కార్యదర్శి: శ్రీ బాబురావు. సంయుక్త కార్యదర్శి: శ్రీ రషీద్, (ఆర్ కె), కోశాధికారి: శ్రీ యమ్ ఎ రషీద్

చిన్నమొత్తాల పొదుపు కృషిలో క్రొత్తరికార్డు

న్యూఢిల్లీ ఆగస్టు 24

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి నాలుగు మాసాలలో చిన్నమొత్తాల పొదుపు రూపంలో 52కోట్ల 84 లక్షలు సేకరించారు గత సంవత్సరం ఇదేకాలంలో ఇలా సేకరించిన మొత్తంకన్నా ఇది 27కోట్ల 56 లక్షలు ఎక్కువ

చిన్నమొత్తాల పొదుపు కృషికి ప్రజల నుంచి మంచి ప్రోత్సాహం లభిస్తున్నదృష్ట్యా 1972–73లో చిన్నమొత్తాల పొదుపు రూపంలో సేకరించాలనిలక్ష్యంగా పెట్టుకొన్న మొత్తాన్ని. 275 కోట్లకు పెంచారు

ఆకాశవాణి

26-8-1972
శనివారం

హైదరాబాద్-ఎ

405.4 M (740 kHz)

ప్రసారము 1

ఉ: 6-00 వందేమాతరం 6-02 ఆంగ్లములో వార్తలు 6-04 మంగళధ్వని, కార్యక్రమ వివరణ 6-10 భక్తిరంజని 6-40 సూక్తిముక్తావళి 6-45 వార్తాగోష్ఠి 6-55 పాడి-పంట 7-02 ఆంగ్లములో వార్తలు 7-04 కార్యక్రమ వివరణ 7-05 తెలుగులో వార్తలు 7-15 సి. ఇందిరామణి 7-45 చిత్రసీమ 8-00 హిందీలో వార్తలు 8-10 ఆంగంలో వార్తలు 8-20 అల్లం కోదేశ్వరరావు: గోటుబాద్యం 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

ప్రసారము 2

మ: 12-00 ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఆంగ్లములో పాఠాలు 12-25 విరామసంగీతం 12-30 తెలుగులో వార్తలు 12-40 కార్మికుల కార్యక్రమము 1-10 వాద్య సంగీతం 1-30 సి. ఇందిరామణి 1-59 వాతావరణ సూచన. 2-00 ఆంగ్లములో వార్తలు 2-10 చిత్రసీమ 2-30 బాలానందం 3-02 ఆంగములో వార్తలు 3-04 ప్రసార సమాప్తి

ప్రసారము 3

సా: 5-30 లలిత సంగీతం 5-55 సుఖసంసారం 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ఉర్దూలో వార్తలు 6-25 ప్రసార విశేషాలు 6-30 గ్రామసీమలు 6-55 సేద్య సమాచారం 7-00 అనగ అనగ కథానిక 7-05 తెలుగులోవార్తలు 7-15 ఇల్లూ వాకిలి 7-30 లలిత సంగీతం 7-45 వారావాహిని 8-00 మీరు కోరిన పాటలు 8-30 ప్రసంగం 8-45 వాద్యవృంద 8-45 హిందీలో వార్తలు (కడప మాత్రమే) 9-00 ఆంగములో వార్తలు 9-15 పూలజడ నాటిక 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము 11-00 హిందీలో వార్తలు 11-02 ఆంగ్లములో వార్తలు 11-04 వాతావరణసూచన, ప్రసార సమాప్తి

హైదరాబాద్-బి

217.4 M (1380 kHz)

ప్రసారము 1

ఉ: 6-30 వందేమాతరం 6-40 ఈశ్వర అల్లా తేరేనామ్ 7-00 హిందీలో వార్తలు యువవాణి 7-02 కార్యక్రమావళి 7-05 లలిత సంగీతం 7-30 పిల్లిగానే 7-50 కళాశాల విద్యార్థులకు 8-10 చిత్రసీమ 8-20 పాశ్చాత్య సంగీతం 8-50 ఉర్దూలో వార్తలు 9-00 వీణ: నిలయ విద్వాంసుడు 9-30 ప్రసార సమాప్తి

ప్రసారము 2

మ: 2-00 శాస్త్రీయసంగీత్ 2-10 హిందీలో వార్తలు 2-20 పిల్లిగానే 2-30 కన్నడ కార్యక్రమము 3-00 హిందీలో వార్తలు 3-02 ప్రసార సమాప్తి

ప్రసారము 3

సాయంవాణి 5-30 కర్ణాటకసంగీతం 5-45 చిత్రసీమ 6-05 హిందీలో వార్తలు 6-10 భవిష్యత్ భారతం నాటిక 7-00 హిందీలో వార్తలు 7-02 కార్యక్రమావళి 7-06 పిల్లిగానే 7-40 సాహిత్యపరిచయం 7-50 వారంవారం 8-00 హిందీలోవార్తలు 8-02 కార్యక్రమావళి 8-05 వీణ:నిలయ విద్వాంసుడు 8-15 రేడియోవార్తాప్రసారం 8-25 సుగం సంగీత్ 8-45 హిందీలో వార్తలు 9-00 నైరంగ్ 9-15 ఉర్దూలో వార్తలు 9-30 వీణ: నిలయ విద్వాంసుడు 9-45 నైరంగ్: (ఉర్దూలో కార్యక్రమం) 10-30 ప్రసార సమాప్తి

వేములవాడలో గీతాజ్ఞాన యజ్ఞం

(ఆంధ్రభూమి విలేకరి)

వేములవాడ, ఆగస్టు 24

వేములవాడలో గత నెల 22వ తేదీ నుండి శ్రీ ఆంజనేయ గీతాపారాయణ భక్త సమాజం వారి నిర్వహణలో నవమదళ (19 బాలుర్మాన్య మహావ్రత) గీతాజ్ఞాన యజ్ఞము ప్రారంభమైనది

నవంబర్ 18వ తేదీవరకు నిర్వహింపబడే ఈ కార్యక్రమంలో వందలాది భక్తులు ప్రతిరోజు ధిగువ పేర్కొనబడే కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు

ప్రతిరోజు ఉదయం 6 నుండి 7-30 గంటలవరకు ప్రజ్ఞానంద స్వాములవారిచే గీత ప్రవచనం, 9 నుండి 10వరకు దైవారాధన. సాయంత్రం 6గంటలనుండి గీతార్థ తత్త్వ జ్ఞానానుభవ ప్రవచనము, 8గంటల నుండి రాత్రి 10 వరకు సీతారామాంజనేయ సంవాదము ప్రవచనము

భక్తులు ఈ కార్యక్రమాల్లో పాల్గొనవలసినదిగా కార్యనిర్వాహకులు శ్రీ కంటాల లక్ష్మీనారాయణ కోరుతున్నారు.

నేడే ఉ: 11–30 గంటలకు గొప్ప విడుదల
బే-ఇమాన్ (మనోజ్ కుమార్) హైదరాబాద్‌కు వస్తున్నాడు
పిలిమ్‌నగర్ సమర్పించు
'బే - ఇమాన్' (ఈస్ట్‌మన్‌కలర్)

నిర్మాత, దర్శకుడు: సోహన్‌లాల్ కన్వర్ | సంగీతం: శంకర్ జైకిషన్

మనోజ్‌కుమార్, రాఖీ, వాణిశ్రీ, స్నేహలత, ప్రేమ్‌నాథ్, ప్రాణ్
ఆగస్టు 25 నుండి 27 వరకు రోజూ 4ఆటలు: ఉ:11–30, 3–00 6–15, 9–30
దిల్వాడ్ శ్యామ్ సుధ మినర్వా
రేపటి నుండి ఆగస్టు 31 వరకు ఒక వారం దిల్వాడ్‌లో
రోజూ 4 ఆటలు: ఉ: 11–30, 3–00, 6–15, 9–30
అన్ని థియేటర్లలోఅడ్వాన్సు బుకింగ్
—దిల్వాడ్‌రిలీజ్

5వ సంయుక్త వారం
రోజూ 3 ఆటలు: 2–30, 6-00, 9–30

ఆద్యంతం నవ్వించే వినోద భరిత చిత్రం

జి. జి. బోస్ గానాగభూషణం
చెప్పే సూక్తులూ, ఉపదేశాలూ
వినండి!
చూడండి!



బసంత్

10వ సంయుక్త వారం
ఒలింపిక్ పిక్చర్స్
అప్నా దేశ్
(ఈస్ట్‌మన్‌కలర్)

సంగీతం: ఆర్. డి. బర్మన్
రాజేష్‌ఖన్నా, ముంతాజ్, ఓంప్రకాష్, జగదీప్, మదన్‌పురి, కన్హయాలాల్
విక్రాంతి సంగీత్
ఆటల సమయాలు: 2–30, 6-00, 9–30

6వ సంయుక్త వారం

సంగమ్ హైదరాబాద్ | రాజేశ్వర్ సికింద్రాబాద్ | శ్రీనివాసమహల్ ఖమ్మం | లక్ష్మి వరంగల్
రోజూ: 2–30, 6–00, 9–30

ఉగాండానుండి 50 వేల మంది తరలింపునకు విమానసంస్థలసన్నాహాలు

లండన్, ఆగస్టు 24 (ఎ.పి)

ఉగాండా నుండి 50 వేల మంది ఆసియా దేశస్థులను తరలించడానికి ఏడు బ్రిటిష్ ఎయిర్‌లైన్స్ సంస్థలు సమష్టి ఏర్పాట్లు చేసున్నాయి

ఇంత భారీ యెత్తున విమానాలలో కాందిశీకులను తరలించడం చరిత్రలో బహుశా ఇదే మొదటి వార్యాయం

"ఆపరేషన్ ఉగాండా" అని వ్యవహరించనున్న ఈ కార్యక్రమం సెప్టెంబర్ ఒకటవ తేదీన ప్రారంభమవుతుంది కొన్ని డెంట్ ఆఫీస్ నిర్ణయించిన గడువులోగా. అంటే నవంబర్ ఒకటో తేదీలోగా ఒక్కొక్క విమానంలో 200 మంది వంతున రోజు మూడుసార్లు విమానాలు తిరగవలసి ఉంటుంది

బ్రిటిష్ ప్రభుత్వ రంగానికి చెందిన బ్రిటిష్ ఓవర్‌సీస్ ఎయిర్‌వేస్ కార్పొరేషన్ (బి ఓ ఎ సి). మరో ఆరు ఇతర విమాన యాన సంస్థలు ఈ పథకాన్ని సమష్టిగా అమలు జరుపుతాయి ఇతర సంస్థలేవి. బ్రిటిష్ కలెడోనియా. డాన్‌ఎయిర్ లేకర్ ఎయిర్ వేస్. బ్రిటిష్ మిడ్‌లాండ్. దొనాల్‌సన్ ఇంటర్నేషనల్. బ్రిటానియా ఎయిర్ వేస్

నిన్న బ్రిటిష్ ప్రభుత్వానికి ఈ విమాన యాన "సంస్థల"కు మధ్య చర్చలు జరిగాయి. ప్రయాణికులకు ఒక్కొక్కరికి 70 పౌండు (1260 రూపాయలకు సమానం) వంతున టిక్కెట్లను నిర్ణయించారు ఈ వయోజనం టికెట్లను సక్రమంగా చెల్లించేటట్లు ప్రభుత్వం హామీ ఇవ్వాలని. కంపాలాలో ప్రయాణికులు తెలిపే మొత్తాన్ని ఉగాండా ప్రభుత్వం తమకు దక్కనివ్వక పోవచ్చునని ఎయిర్‌లైన్స్ ప్రతినిధులు బ్రిటిష్ ప్రభుత్వానికి విన్నవించారు

లక్ష్మీపురం గ్రామానికి విద్యుచ్ఛక్తి సరఫరా

హైదరాబాద్, ఆగస్టు 24

మేడ్చల్ పంచాయతి సమితికి చెందిన లక్ష్మాపురం గ్రామంలో విద్యుచ్ఛక్తి సరఫరాకు ఇటీవల రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి ప్రారంభోత్సవం చేసారు

అంతకుముందు పంచాయతి సమితి అధ్యక్షుడు శ్రీ కె వీరారెడ్డి అతిథులకు స్వాగతంపలికారు సమితి ప్రాంతంలోని 101 గ్రామాలలో ఇంతవరకు 53 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరాచేయడం జరిగిందని ఆయన తెలియచేసారు ఈ కార్యక్రమానికి శాసనసభ్యుడు శ్రీ పి. నరసింగరావు అధ్యక్షత వహించారు

జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ ఎమ్ భోజ్ రెడ్డి, శాసనసభ్యులు శ్రీ నాగేశ్వరరావు, శ్రీమతి సుమిత్రాదేవి విధాన పరిషత్ సభ్యుడు శ్రీ ఎన్. వెంకటరామరెడ్డి వివిధ శాఖల అధికారులు తమ పనంగాలో సమితి ప్రాంతంలోని కరువు పరిస్థితులను ప్రజలు సంపీడనభావంతో ఎదుర్కోవాలని ఉద్బోధించారు

మద్దిలపాలెంప్రాంతంలో వెయ్యిఇండ్లను నిర్మించే పథకం

వట్టణాభివృద్ధి కార్పొరేషన్ పరిశీలనలోఉన్నదని మంత్రివెల్లడి

విశాఖపట్టణం, ఆగస్టు 24 (యు ఎన్ ఐ)

విశాఖపట్టణంలోని మద్దిలపాలెం ప్రాంతంలో వెయ్యిఇండ్లను నిర్మించే పథకాన్ని భారత గృహవసతి పట్టణాభివృద్ధి కార్పొరేషనవారు పరిశీలిస్తున్నారని రాష్ట్ర గృహవసతిశాఖమంత్రి లక్ష్మణదాస్ నేడు ఇక్కడ తెలిపారు

రాష్ట్ర హౌసింగ్‌బోర్డు ఆధ్వర్యంలో ఈ పట్టణంలో నిర్మించుతున్న 27 యూనిట్ల తక్కువ ఆదాయవర్గం గృహాలకు సీ కే శ్రీ లక్ష్మణదాస్ శంకుస్థాపన చేశారు గ్రామీణ ప్రాంతాలలోని గృహవసతి సమస్యను పరిష్కరించడానికై గ్రామీణ గృహ అభివృద్ధి కార్పొరేషన్‌ను భారత ప్రభుత్వం ఏర్పాటుచేయదలుస్తున్నదని గ్రామీణ గృహవసతి కల్పనకై బిరజకోట్ల రూపాయల ఖర్చుతో కూడుకున్న కేంద్ర ప్రభుత్వ పరిశీలనకు సమర్పించారని మంత్రి లక్ష్మణదాస్ వివరించారు

ఇటుకల తయారీ ఫ్యాక్టరీని, కలప ఫ్యాక్టరీని స్థాపించడానికై రాష్ట్ర ప్రభుత్వం రెండు పథకాలను కార్పొరేషన్ ఆర్థికసహాయానికై పంపినదని పెరుగుతున్న జీ ఇటుకలు కలప అవసరాలను పూర్తి చేయడానికి ఈ ఫ్యాక్టరీల ఏర్పాటు అవసరమని మంత్రి అన్నారు

హౌజింగ్‌బోర్డు ఇంజనీర్ బి వెంకటరత్నం మాటాడుతూ హౌజింగ్‌బోర్డు అంతకుపూర్వమున్న నిర్మించినపన్నెండు వేల ఇండుకాక ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న రెండువందలఇండ్లు ఈ ఆర్థిక సంవత్సరంలోగా పూర్తిఅగలవని, హైదరాబాదులో ముకరమజాహీరోడ్డుపై లేపబోయే లక్ష రూపాయల పథకాన్ని కార్పొరేషన్ ఆమోదించినదని తెలిపారు

హౌజింగ్‌బోర్డు తన కార్యకలాపాలు నెల్లూరు, కర్నూలు, చిత్తూరు, కరీంనగర్ జిల్లాలు, వరంగల్ జిల్లాలకు ఈ సంవత్సరం విస్తరింపకలదని కూడా ఆయన తెలిపారు

ఆటవీశాఖమంత్రి పాగి సూర్యనారాయణరాజు గృహాల నిర్మాణానికి అవసరమైన కలపకు ఆటవీశాఖ సమకూర్చగలదని తెలిపారు.

పాకిస్తాన్‌లో బెంగాలీ సైనికుల దుస్థితి

డైలీ టెలిగ్రాఫ్ పత్రిక విలేకరి వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 24 (యు ఎన్ ఐ)

పాకిస్తాన్ సైన్యంలోని బెంగాలీ సిబ్బందిని నిర్బంధించిన శిబిరాలలోని దయనీయ పరిస్థితులు ఒక బెంగాలీ బ్రిగేడియర్ రాసిన రహస్య లేఖ వల్ల తెలిశాయి

లండన్‌నుండి వెలువడే డెలీ టెలిగ్రాఫ్ పత్రిక రావల్పిండి విలేకరి ఈ వివరాలను వెలడించారు

వివాహితులైన సుమారు 8 వేల మంది బెంగాలీ సైనిక సిబ్బందిని వారు ఉన్న బోట నుండి ఆప్ఘనిస్తాన్‌లోని నిర్బంధ శిబిరాలకు తరలించారు వివాహితులు కాని 16వేల మంది సిబ్బందిని అంతకు ముందే తరలించారు

తనను తన కుటుంబంతోసహా ఈ శిబిరాలలో ఒక దానికి తరలించారని శిబిరాలలో పరిస్థితి విభ్రాంతి కలిగించినదని బ్రిగేడియర్ తన లేఖలో పేర్కొన్నారు

ఈ శిబిరాలలో ఒక కుటుంబానికి ఇరుకైన గదులలో వసతి ఏర్పాటు చేసారని మరగుదొడ్ల పరిస్థితి దుర్భరంగా ఉన్నదని ఇక్కడి ఆహార పదార్థాలు దరలు అకాశాన్నంటుతున్నాయని ఆయన పేర్కొన్నారు

అనేక మంది బెంగాలీ సైనికులు ఆప్ఘనిస్తాన్‌లోకి తప్పించుకు పోవడానికి యత్నించారని ఆయన తెలిపారు

జంటనగరాలలో కేంద్ర ప్రభుత్వాధికారుల సమావేశం

హైదరాబాద్, ఆగస్టు 24

ఈనెల 26వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు ఇక్కడ రాష్ట్ర అకౌంటెంట్ జనరల్ కార్యాలయంలో జంటనగరాలలోని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల అధిపతుల సమావేశం జరుగుతుంది.

"నెహ్రూ స్టడీఫోరమ్" పేరిట కాంగ్రెస్‌లో కొత్త వర్గం ఏర్పాటు

న్యూఢిల్లీ ఆగస్టు 24 (పి టి ఐ)

కాంగ్రెస్‌లోని తీవ్రవాదుల కార్యకలాపాలను ప్రధానంగా పరిశీలించే ఉద్దేశంతో అధికార కాంగ్రెస్‌లోనే "నెహ్రూ స్టడీఫోరమ్" అనే కొత్తవర్గం ఒకటి ఏర్పడింది

ఆవర్గానికి చెందిన పార్లమెంటు సభ్యులు నిన్న ఇక్కడ సమావేశమై ఫోరమ్ అధ్యక్షుడుగా శ్రీ ఆర్. డి భండారేను ఎన్నుకున్నారు

వలువురు మంత్రులు, పార్టీ సీనియర్ సభ్యుల ఆశీస్సులు ఆ ఫోరమ్‌కు లభించినట్టు టిస్తారు ఈనెల 29వ తేదీన లాంఛనంగా దీని కి ప్రారంభోత్సవం జరుగుతుంది

పార్టీ నాయకుల మద్దతుఉన్నట్టు చెప్పుకుంటున్న ఒక వర్గం జరుపుతున్న కార్యకలాపాలవల్ల మధ్య మధ్యలో పార్టీ ఐక్యతకు భంగం వాటిల్లుతున్నదనీ, అందువల్ల ఐక్యతను నిలబెట్టడానికి ఆ ఫోరమ్ ఏర్పడినదనీ ఆ సమావేశానికి హాజరైన వారు చెప్పారు

తీవ్రవాదులలో అధికభాగం కాంగ్రెస్ సోషలిస్టిఫోరమ్ పేరిట పనిచేస్తున్న మరో వర్గానికి చెందినవారే ఉన్నారు తీవ్రవాదుల కార్యకలాపాల గురించి పార్లమెంటు బడ్జెట్ సమావేశాల సందర్భంలో సుమారు 80మంది పార్లమెంటు సభ్యులు ప్రధానికి విజ్ఞాపన చేసారు అప్పుడేవేరె మరో వర్గాన్ని ఏర్పాటు చేయాలనే ఆలోచన వచ్చింది భూసంస్కరణలపై పార్టీలు తీవ్రమైన వాదోపవాదాలు జరుగుతున్న రోజులవి

కౌకూరు గ్రామం హరిజన కాలనీకి ప్రారంభోత్సవం

హైదరాబాద్ ఆగస్టు 24

మేడ్చల్ పంచాయతీసమితికి చెందిన కౌకూరు గ్రామంలో నిర్మించిన హరిజన హౌసింగ్ కాలనీకి ఇటీవల రాష్ట్ర మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ ఎమ్. మానిక్‌రావు ప్రారంభోత్సవం చేసారు.

ఇంతవరకు గృహాలు లభించని హరిజనులు నిరుత్సాహ పడనవసరంలేదనీ, రాబోయే రెండు సంవత్సరాలలో ప్రతి ఒక్కరికి గృహం కేటాయించడం జరుగుతుందని మంత్రి శ్రీ మానిక్‌రావు చెప్పడంపారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి విధాన పరిషత్ సభ్యుడు శ్రీ ఎస్ వెంకట రామరెడ్డి అధ్యక్షత వహించారు వెనుకబడిన తెలంగాణా ప్రాంతాభివృద్ధికి మంత్రి చేస్తున్న సేవలను ఆయనఅభినందించారు

అంతకుముందు సమితి అధ్యక్షుడు శ్రీ కె. వీరారెడ్డి అతిథులకుస్వాగతంచెప్పారు బ్లాక్ ప్రాంతంలో నిర్మించవలసిన 300 గృహాలకుగాను ఇంతవరకు 30 గృహాలు మాత్రమే పూర్తి అయినాయనీ, మిగతా 270 గృహాలువచ్చేసెప్టెంబర్ నెలాఖరులోగా పూర్తి అవుతాయనీ ఆయన తెలియచేసారు

దాదాపు 100 మంది హరిజన బాలకుటుంబాలకు దుస్తులు పంపిణీ చేసారు

గ్రామసర్పంచ్ శ్రీ కె నరసింగరావు వందన సమర్పణ చేసారు.

నేడు నగరంలో బ్యాంకు ఉద్యోగుల జాతీయ సదస్సు

హైదరాబాద్ ఆగస్టు 24

నవభారత బ్యాంకు ఉద్యోగుల జాతీయ సదస్సు ఈనెల 25 నుండి 27 వరకు ఇక్కడ జరుగుతుంది

రేపు సాయంత్రం 6 గంటలకు సరోజినీదేవి హాలులో ఈ సదస్సుకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ అనగాని భగవంతరావు ప్రారంభోత్సవం జరుపుతారు కేంద్ర మంత్రి శ్రీ కె ఆర్ గణేశ్ ఈసదస్సులో ప్రసంగిస్తారు

ఈ సందర్భంగా రేపు సాయంత్రం 6 గంటలకు గన్‌ఫౌండ్రీలోని స్టేట్‌బ్యాంకు ఆఫ్ హైదరాబాదు నుండి బ్యాంకు ఉద్యోగుల ఊరేగింపు జరుగుతుంది.

మానుకోట సబ్‌జైలులో ఐదుగురు పోలీసు ఉద్యోగుల సస్పెన్షన్

హైదరాబాద్, ఆగస్టు24 (యు ఎన్ ఐ)

విచారణలో ఉన్న 73 మంది ఖైదీలలోను ఎనిమిది మంది ఖైదీలు తప్పించుకుపోయిన దృష్ట్యా మహబూబాబాద్ సబ్‌జైలులోని ఒక హెడ్ కానిస్టేబుల్‌ను, నలుగురు కానిస్టేబుళ్లను సస్పెండు చేసారు

మిగతా ఐదుగురు ఖైదీలు తప్పించుకు పోవడానికి యత్నించలేదని ఇక్కడికి అందిన సమాచారంవల్ల తెలిసింది

వీరిలో ఐదుగురు నేరంమీద ముగ్గురు దోపిడీ నేరంపై ముగ్గురు దొంగతనాలను కలిగి ఉన్నారన్న నేరంపై ఇద్దరు విచారణలో ఉన్నారు

నిజామాబాదులో కవిసమ్మేళనం గోష్ఠులు

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాదు, ఆగస్టు 24

స్వాతంత్ర్య రజతోత్సవాల సందర్భంలో జిల్లా పౌర సంబంధాల కేంద్ర ప్రభుత్వ క్షేత్ర ప్రచారశాఖ సంయుక్త ఆధ్వర్యాన 19వ తేదీన ఉర్దూ.హిందీ "కవిసమ్మేళనం" జరిగింది "స్వతంత్ర భారత దేశంలో స్త్రీలు" అనే అంశంపై రెండవ రోజున జరిగిన గోష్ఠికి, స్త్రీల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి బి లక్ష్మీనర్సమ్మ అధ్యక్షత వహించారు. డాక్టర్ తులసమ్మ, శ్రీమతి నీలా మహాలక్ష్మి, కుమారి వి ద్యావతి మున్నగు వారు స్వాతంత్ర్యము లభించక మునుపు తరువాత భారత స్త్రీలలో జరిగిన విద్యాభివృద్ధి తత్ఫలితంగా వచ్చిన జాగృతి గురించి ఉపన్యసించారు

21వ తేదీన జరిగిన "దేశసేవలో" అనే గోష్ఠిలో స్థానిక లెన్స్‌కట్. రోటరీక్లబ్ అధికారులు పాల్గొన్నారు

22వ తేదిన జరిగిన "పంచాయితీరాజ్ పరిపాలక వ్యవస్థ" గోష్ఠికి నిజామాబాదు పంచాయిత్ సమితి అధ్యక్షులు శ్రీ జి రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు నేడు అమలులోనున్న పంచాయత్‌రాజ్ వ్యవస్థలో కొన్ని మౌలిక మార్పులు తీసుకుని రావడం ముఖ్య అవసరమని. ఈ గోష్ఠిలో పాల్గొన్న శ్రీయుతులు శ్రీనివాసరెడ్డి. అర్జున రావు అన్నారు

ప్రతిరోజూ గోష్ఠులు జరిగిన అనంతరం స్థానిక కాలేజి. హైస్కూలు. నాట్యమండలి సంస్థలచే సాంస్కృతికకార్యక్రమాలు నిర్వహించారు.

రాష్ట్ర నలుమూలలా స్వాతంత్ర్యరజతోత్సవాలు

వేములవాడ

వేములవాడలో భారత స్వాతంత్ర్య రజతోత్సవాలు వైభవోపేతంగా జరిగాయి.

పంచాయతీసమితి ఆవరణలో సమితి అధ్యక్షులు శ్రీ పి. హెచ్ భగవంతరావు పతాకావిష్కరణ చేశారు

స్థానిక శ్రీ వేలుగోపాల శిశుమందిర్, అప్పర్ ప్రైమరి స్కూలులో మేనేజర్ శ్రీ ఈశ్వరహరిశర్మ, పతాకావిష్కరణ చేశారు

15వ తేదీ సాయంత్రం శ్రీ వేలుగోపాల శిశుమందిర్, స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలవారు సంయుక్తంగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

సాయంత్రం జరిగిన బహిరంగ సభలో వేములవాడ పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ సి హెచ్. భగవంతరావు అధ్యక్షత వహించి విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు

ఇంకా స్థానిక తాలా పరిషత్ సెకండరీ స్కూల్ వారు, బాలుర ప్రాథమిక పాఠశాల, బాలికల ప్రాథమిక పాఠశాల యువజన సంఘం శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం తంతి తపాల కార్యాలయం మొదలైన ప్రభుత్వ ప్రభుత్వేతర కార్యాలయాలు పతాకావిష్కరణ జరిపి అటల పోటీలు, వ్యాసరచన ఉపన్యాసపోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

తాలా పరిషత్ సెకండరీ పాఠశాల, స్థానిక సాహితి మిత్ర బృందం వారు సంయుక్తంగా "కలుపు మొక్కలు" నాటకాన్ని ప్రదర్శించారు పెద్దకు మందిని ఆకర్షించిన ఈ నాటకం శ్రీ చొప్పకట్ల చంద్రమౌళి శ్రీ మధు మృత్యుంజయశర్మల దర్శకత్వంలో ప్రదర్శింప బడినది

ఆ రోజు రాత్రి శ్రీ జి తిరుపతిరెడ్డి, నిరక్షరాస్యతనివారణ సమితి పాఠశాలల పర్యవేక్షకుడాధికారి అధ్యక్షతన స్థానిక సాహితి మిత్ర బృందం నిర్వహణలో కవిసమ్మేళనం జరిగింది

సమ్మేళనంలో శ్రీయుతులు చొప్పకట్ల రాంచందమౌళి మధు మృత్యుంజయశర్మ, ఆర్. మాదవరావు, రామారావు. పురాణం రామచంద్ర యం రాజన్న, వై యన్ మూర్తి ప్రభృతులు కవితాగానం చేశారు.

చౌరహా జిన్సి

చౌరహా జిన్సిలోని బాల్‌బహదూర్ నవయువక సంఘ ఆధ్వర్యాన సాంస్కృతిక దిన రజతోత్సవము జరిగినది. మాజీ శాసన సభ్యుడు శ్రీ బ దివిశాల్‌పట్టి ముఖ్య అతిథిగా విచ్చేసి పతాక ఆవిష్కరణ చేసినారు శ్రీయుతులు ఆర్ యాదవ్‌రావు, ఘన్సీరాం, గన్‌శ్యామ్‌దాస్ అగ్రవాల్ (అధ్యక్షుడు), వి కే నరేందర్, ఆర్.ఈశ్వరయ్య కె చరణ్‌దాస్ స్వాతంత్ర్య దిన రజతోత్సవముగురించి వచనంగించినారు

శ్రీయుతులు కె రాజేశ్వరరావు, మగన్ సింగ్, పి.విజయకుమార్,లాల్‌మాని సింగ్, దయావంద్, సత్యనారాయణ ఉత్సవ కార్యక్రమాలను నిర్వహించినారు.

పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టబడినది.

ఖానాపురం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్ సమీపంలోని ఖానాపురం గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవ సంబరము; రాత్రి ప్రవచనములు జరిగినవి.

కామారెడ్డి శిశుగృహం వార్షికోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్. ఆగస్టు 24

కామారెడ్డిలోని "శిశుగృహం" ఏడవ వార్షికఉత్సవము దర్శకాల సాంగణంలో, నిజామాబాద్ ఆదర్శహిందీ విద్యాలయ ప్రిన్సిపాల్ శ్రీ రామనారాయణ్‌గట్టానీ అధ్యక్షతన జరిగింది శ్రీమతి పద్మావతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు

సూపరింటెండెంటు శ్రీమతి లక్ష్మీజానన్ వార్షిక నివేదికను చదివారు కామారెడ్డి గ్రామపంచాయత్ యిచ్చిన భూమిపాటులో భవన నిర్మాణం ప్రారంభించవలసి ఉన్నదని పేర్కొన్నారు

హోమ్ పిల్లలకు కబడ్డీ, చెన్నికాట్ పరుగుపందెములు వగైరాలనుజిలావరిషత్ హైస్కూలు ఫిజికల్ ఇన్స్ట్రక్టరు శ్రీ మూర్‌మొహమ్మద్ నిర్వహించారు తద నంతరము సాంస్కృతిక, సంగీత కార్యక్రమములు జరిగినవి. పై ఆటపోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను లేడీ మెడికల్ ఆఫీసరు డాక్టర్ పమీమ్‌అస్కరి పంచిపెట్టారు.

సూపరింటెండెంట్ శ్రీమతి లక్ష్మీజానన్ వందనసమర్పణతో కార్యక్రమంముగిసింది

గాదెపల్లి

ఆర్మూరు తాలూకా గాదెపల్లి గ్రామంలోని ఉచ్చతర ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర్య రజతోత్సవములు జరిగినవి. విద్యార్థులచేత ఆటల కార్యక్రమములు, పాటలు, ఉపన్యాసములు, వ్యాసరచన పోటీలు మరెన్నో రకరకములైన కార్యక్రమములు అతి ఉత్సాహముతో జరుపబడినవి

స్వాతంత్ర్యదినమున విద్యార్థులు ప్రభాతఫేరీ ఊరేగింపు తరువాత సర్పంచ్ శ్రీ ఎం ఇంద్రారెడ్డి అధ్యక్షతన సభాకార్యక్రమము జరిగింది. అందులో పురప్రముఖులుకూడా పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు స్వాతంత్ర్య ఉత్సవ ప్రాధాన్యతను వెల్లడించారు. తరువాత బహుమతి పంపకము జరిగినది

1972–73 సంవత్సరమునకుగాను విద్యార్థి సంఘానికి కిందివారు ఎన్నికైనారు.

అధ్యక్షులు, శ్రీ ఎన్ గంగన్న ఉపాధ్యక్షులు, ఎం మల్కన్న కార్యదర్శి, కె రంగారెడి ఆటలకార్యదర్శి ఎం మల్కన్న కోశాధికారి. సాయన్న.

రెడ్డిపల్లి

మెదక్‌జిలా పంచాయతీసమితిరామాయంపేటలోని రెడ్డిపల్లిలో 25వ స్వాతంత్ర్య దినోత్సవవేడుకలు మహావైభవముగాజరిగినవి పతాకవేరి ఆనంతరము ప్రధానోపాధ్యాయులు శ్రీ బి ఇమ్మారెడ్డి పతాకావిష్కరణ గావించారు గ్రామ సర్పంచ్ పెద్దలు నాటి బహిరంగ సభలో పాలొని 25వ స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. బహుమతి ప్రధానము జరిగినది.

నిజామాబాదులో వేద సప్తాహ మహోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాదు, ఆగస్టు 24

ప్రతిష్ఠాపన జరిగినరోజే, 18 తేదీనుండి నేటివరకు ఆర్యసమాజ్ మందిర్‌లో "వేద సప్తాహ మహోత్సవం" (శ్రావణి ఉపాకర్మ) జరిగింది .ఈ ఉత్సవంలో ఆర్య ప్రసిద్ధులైన విద్వాంసులు పాల్గొన్నారు.

ప్రతిదినము ఉదయము బృహద్‌యజ్ఞం, భజన ప్రవచనములు; సాయంత్రం హవనము; రాత్రి ప్రవచనములు జరిగినవి.

కరీంనగర్ జిల్లాలో ఖరీఫ్ పంటలకు పూర్తి నష్టం: 15 శాతం పశుగణం మృతి

కరీంనగర్, ఆగస్టు 24 (యు ఎన్.ఐ)

అనావృష్టి వలితంగా పశుగణంకారణ వల్ల కరీంనగర్‌జిల్లాలో పశుగణం 15 శాతం నశించినదని జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ శ్రీనివాసరావు చెప్పారు

మొన్న ఇక్కడ సమితి అధ్యక్షులు, జిలాకు చెందినశాసనసభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ, కోసా ఆంధ్ర ప్రాంతంనుండి లారీ గడ్డిని 700 రూపాయలనుండి 800 రూపాయలవరకు దరపై సరఫరా చేసుకుంటున్నట్టు శ్రీ శ్రీనివాసరావు తెలిపారు

సకాలంలో వర్షాలు పడనందున గ్రామీణ ప్రాంతాలలో ఏర్పడిన మోర పరిస్థితులను జిల్లా కలెక్టర్ శ్రీ ఎన్ వి. సుబ్రహ్మణ్యం వివరిస్తూ. జిల్లాలో ఖరీఫ్‌పంట పూర్తిగా దెబ్బతిన్నదని తెలిపారు మూడుతాలూకాలలో అధమం నాలుగోవంతు రూములలో పరిస్థితి వేయడం సాధ్యం కాకపోవచ్చని ఆయన అనుమానం వెలిబుచ్చారు. మరి మూడు తాలూకాలలో పరిస్థితి కొంత మెరుగుగా ఉందని కలెక్టర్ చెప్పారు

ఆహార ధాన్యాలను కొరతఎత్తున విడుదల చేయకపోతే పరిస్థితి పెరుగుదలను అరికట్టడం కష్టం కాగలదని కలెక్టరు అన్నారు

సమావేశానికి హాజరైన శాసనసభ్యులు, సమితి అధ్యక్షులు మొత్తం జిల్లాను అనావృష్టి ప్రాంతంగా ప్రకటించాలని వత్తిడిని తెచ్చారు. చౌకదుకాణాలను అధికంగా ఏర్పాటు చెయ్యాలని, జిల్లాలో లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను త్వరలో అమలు పరచాలని వారు విజ్ఞప్తి చేశారు,

పంచాయతీరాజ్ శాఖమంత్రి శ్రీ టి హయగ్రీవాచారి మాట్లాడుతూ సహాయక కార్యక్రమాల గురించి హామీ యిచ్చారు

'కలుపు మొక్కలు' నాటిక ప్రదర్శన

(ఆంధ్రభూమి విలేకరి)

వేములవాడ, ఆగస్టు 24

భారత స్వాతంత్ర్య రజతోత్సవాల సందర్భంగా వేములవాడలో స్థానిక సెకండరీ పాఠశాల ఉపాధ్యాయులు, సాహితి మిత్ర బృందం సభ్యులు, ప్రముఖ కవి, రచయిత శ్రీ చొప్పకట్టల దేవాలయ వాసిన "కలుపు మొక్కలు" నాటిక ప్రదర్శించబడి పలువురి ప్రశంసలనుపొందుకున్నారు

నిత్యజీవితంలోని పరిస్థితులను ప్రతిబింబింపజేసే యీ నాటికలోని ప్రతిపాత్ర ప్రేక్షకుల హృదయాలలో శాశ్వతంగా నిలుస్తుంది నీతి నిజాయితీలనుఅణగద్రొక్కి కలుపు మొక్కలను పెళ్ళాలోనవో పీకి వెయ్యాలిందేనని ప్రబోధించే ఈ నాటిక రచనద్వారా శ్రీ చంద్రమౌళి నాటక రచనలో కూడా సిద్ధహస్తులని అనిపించుకున్నారు

నటీనటులందరు చక్కని కృషితో నాటకాన్ని ఆద్యంతమూ రక్తి కట్టించారు ముఖ్యంగా శ్రీయుతులు పురాణం రామచంద్ర, యం వెంకటేశం, వెంకటాచారి తమ ప్రకటనీయమైన నటనతో ప్రేక్షకుల మెప్పునందుకొన్నారు

"కలుపు మొక్కలు" నాటిక ఆంధ్ర నాటక రంగానికి ఒక కానుక రచయిత శ్రీ చొప్పకట్ల చంద్రమౌళి అభినందనీయులు.

బాలాజి. ముషీరాబాద్ — ఉదయం 11-00 గం
అప్సర లాల్‌దర్వాజ — ఉదయం 11-30 గం.
25, 26, 27 తారీఖులు
మొదటిసారి ఉదయం ఆటలు
అమ్మకోసం
తారా: కృష్ణ, విజయనిర్మల, కృష్ణంరాజు, రేఖ, అంజలి, గుమ్మడి, నాగభూషణం

నేడే విడుదల


అలంకార్ - సికింద్రాబాద్
రోజూ 2-30, 6-00, 9-30.

నేడే గొప్ప విడుదల


బాలాజీ చిత్రమందిర్ - ముషీరాబాద్
రోజూ: 2-30 6-00 9-30

విజయవంతమైన 16వ సంయుక్తవారం
రోజూ 3 ఆటలు: 2-30, 6-15, 9-30


విజయవంతమైన 8వ సంయుక్త వారం
రోజూ 3 ఆటలు 3.00 6-30 9-30

వెంకటేశ కమల్ చిత్రాణి
ఎయిర్ కండిషన్డు. హైదరాబాద్ హైదరాబాద్ సికింద్రాబాద్

7-9-72 శుక్రవారం రోజు గొప్ప విడుదల

దేవర్ సమర్పించు
దండాయుధపాణి ఫిల్మ్స్
జాన్‌వర్ బార్ ఇన్‌సాన్
(ఈస్ట్‌మన్ కలర్)
శశికపూర్ రాఖీ నిరూప్‌రామ్,
మాస్టర్ అలంకార్,
కథ స్క్రీన్‌ప్లే నిర్మాణం:
కాండో ఎమ్ఎమ్.ఎ
చిన్నప్పదేవర్
దర్శకత్వం: చాణక్య
సంగీతం:
కల్యాణ్‌జీ ఆనంద్‌జీ
రామకృష్ణ-35 ఎమ్ ఎమ్ (ఎయిర్‌కండిషన్డు) హైదరాబాద్
స్కైలైన్ ఆషా సంగీత్
(ఎయిర్‌కూల్డ్) హైదరాబాద్ ఎయిర్‌కండిషన్డు సికింద్రాబాద్
సోమవారం 28-8-72 తేదీన అడ్వాన్స్ బుకింగ్ ప్రారంభం
అప్సర-ఔరంగాబాద్
హన్సు పిక్చర్స్ రిలీజ్

సుదర్శన్ ఎయిర్ కూల్డ్
వ పర్యమంగా ఉదయం ఆటలు
నేడు ఉ॥ 11-15 గంటలకు
భార్యా భర్తలు
నరి కొత్త వింటర్ తెలుగు
నాగేశ్వరరావు, కృష్ణకుమారి రేలంగి
స్త్రీలకు ప్రత్యేక పరిమిత పొదర్యం కలదు
60 పైసలు

Prabhat
ఆగస్టు 25 26, 27 తేదీలు
ఉదయం 11-30 గం.
దొంగరాముడు
వి నాగేశ్వరరావు. సావిత్రి. జగ్గయ్య
జమున రేలంగి
తమపనిమార్పు: "అరాధన"

6వ సంయుక్త వారం
పిలిమ్స్ అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్
జై జవాన్ జై కిసాన్
నా: జయబాదురి, అనిల్‌ధావన్, రేష్మి
రోజూ 3 ఆటలు 3-30, 6-30, 9-30
స్కైలైన్
కపూర్‌కపూర్ బలిదా నిజామాం 2 రీళ్ళు
మరియు కత ఆజ్ పౌర్ కత
ప్రీమియర్ షో ప్రదర్శించబడుచున్నది

29వ వారం
కమల్‌ఆర్ట్‌మోహన్ వారి
పాకీజా
(ఈస్ట్‌మన్‌కలర్-సినిమాస్కోప్)
సంగీతం కె. శే. గులామ్‌మహమద్
అశోకకుమార్. మీనాకుమారి,
రాజ్‌కుమార్. వీణా
ఆటల సమయాలు: 2-45. 6-15. 9-30
లత

నేడే చూడండి

విజయలక్ష్మి అశోక్
అమీర్‌పేట నిర్మల్
రోజూ 2-30, 6-00, 9-30

అనావృష్టి పరిస్థితుల నివారణకు గైకొంటున్న చర్యలను వివరించాలి

ప్రభుత్వానికి రాజ్యసభలో వి. బి. రాజు విజ్ఞప్తి

న్యూఢిల్లీ ఆగస్టు 24 (పి టి ఐ)

ఆంధ్రప్రదేశ్‌లోని 21 జిల్లాలలోను 19 జిలాలలో అనావృష్టిపరిస్థితి తీవ్రతను నిన్న రాజ్యసభలో శ్రీ వి. బి. రాజు (కాం) ప్రభుత్వదృష్టికి తెచ్చారు

గత సంవత్సరంపాటే యీ యేడాది కూడా రాష్ట్రంలో అనావృష్టిపరిస్థితి తీవ్రంగాఉందనీ, పైరువండిపోయినవనీ, మంచినీటికి సైతం ప్రజలు కటకటపడుతున్నారనీ పశుగ్రాసం లేనందున పశువు పాయదారులు తమ పశువులను కబేళాలకు అమ్ముకుంటున్నారని శ్రీ రాజు వివరించారు

రాష్ట్రంలో అనావృష్టిపరిస్థితి గాంధి కష్టతరం సమస్యగా పరిణమించినదని కూడా ఆయన అన్నారు

అసలు యదార్థపరిస్థితులు యేమిటో, ప్రజానీకం పడుతున్న యిక్కట్ల నివారణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు యేమిటో పార్లమెంటుకు తెలియచేయాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు

ఆంధ్రప్రదేశ్ ప్రతిసంవత్సరమూ ఆలేదులక్షల టన్నులబియ్యాన్ని కేంద్రానికి సరఫరా చేస్తుంటుందని పేర్కొంటూ నెలకొన్న అనావృష్టిపరిస్థితుల్ని ముక్తకంఠంతో కేంద్రాన్ని కోరిందనీ, రాష్ట్రం కోరినవిధంగా ఆహారధాన్యాలను కేంద్రం సరఫరా చేయాలని ఆయన సూచించారు

త్వరలో అధికారుల బృందం సందర్శన

అనావృష్టి వాంతాలలో సహాయ కార్యక్రమాలకు ఆర్థికసహాయం మంజూరీ వ్యవసాయదారులకు నష్టంలో కొంతమేరకు అధికారుల బృందాలు ఆంధ్రప్రదేశ్, మైసూరు రాష్ట్రాలు సందర్శించనున్నవని వ్యవసాయ శాఖ సహాయమంత్రి శ్రీ ఎ పి జైన్ నిన్న రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు

నిజామాబాద్‌లో అరవింద శతజయంతి

నిజామాబాద్ ఆగస్టు 24

విశ్వహిందూపరిషత్ నిజామాబాద్ పట్టణశాఖ ఆధ్వర్యాన గత ఆదివారం నాడు వైశ్యసంఘం ఆవరణలో ప్రముఖ వక్తలు శ్రీ పార్టీ బాలరాజయ్య శేష్ఠి అధ్యక్షతన శ్రీ అరవింద శతజయంతి జరిగింది

సహాయకార్యదర్శి డాక్టర్ మధుకర్ రావు అతిథులకు స్వాగతం చెప్పారు

శ్రీ అరవిందుల సోదరుడు తత్వాత శ్రీ అరవిందులు యోగసాధన లక్ష్యములు అనే విషయము గురించి శ్రీ టి నరసింహం ప్రసంగించారు

శ్రీ అరవిందులు కన్నకలలు ఆరోవిల్ నగర నిర్మాణము శ్రీ సుమన్‌లాల్ వ్యాస్ గురించి ఉపన్యసించారు

దురాసోత్తం తత్వాత సభికులు ఐదు నిమిషములు మౌనము పాటించారు

శ్రీ పార్టీ పెదతాములు వందన సమర్పణ చేశారు

సిద్ధిపేటలో అరవింద శతజయంతి

(ఆంధ్రభూమి విలేకరి)

సిద్ధిపేట, ఆగస్టు 24

సిద్ధిపేటలోని గీతాభవనంలో "విశ్వహిందూపరిషత్" శాఖ ఆధ్వర్యాన అరవింద యోగి శతజయంతి ఉత్సవం జరిపారు

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పలకు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ టి సూర్యనారాయణ అధ్యక్షవహించారు శ్రీ సోహన్‌లాల్ బల్లవా అరవిందుని చిత్రపటం ఆవిష్కరించారు

శ్రీ సూర్యనారాయణ తమ అధ్యక్షోపన్యాసంలో అరవిందుని జీవిత చరిత్రను వివరించారు

వందితి పరాశరం గోపాలకృష్ణమూర్తి తమ ప్రవచనంలో అరవిందుని సందేశమును ఉపదేశములను వివరించారు అరవిందుడు యుగపురుషుడనీ పూర్ణాద్వైతి సిద్ధాంత ప్రవక్త అనీ వ్యాఖ్యానించారు

అష్టావధాని శ్రీ లక్ష్మీనరసింహశర్మ శ్రీ వేముగంటి నరసింహాచార్యులు అరవిందునిగూర్చి తాము వ్రాసిన కవితలు వినిపించారు శ్రీ డి నరసింహాచార్యులు శ్రీ కె వి రామచారాచార్యులు అరవిందుని గూర్చి ఉపన్యసించారు

అంతకుముందు పెద్దకోడిపల్లి విశ్వహిందూపరిషత్ కార్యదర్శి శ్రీ వి నారాయణ నివేదిక సమర్పించారు స్థానికశాఖ అధ్యక్షుడు శ్రీ ఎ రాధాకృష్ణమూర్తి వందనసమర్పణ చేశారు

ఉప్పరమల్యాలలో స్వాతంత్ర్య దినం

(ఆంధ్రభూమి విలేకరి)

వేములవాడ, ఆగస్టు 24

ఉప్పర మల్యాల ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీ కె సత్యయ్య పతాకావిష్కరణ చేశారు అటల పోటీలు నిర్వహించారు

విజేతలకు గ్రామసర్పంచ్ హన్మాండ్లు బహుమతి ప్రదానం చేశారు

బెంగాలీలను పంపేట్టు పాకిస్తాన్‌పై ఒత్తిడి

ప్రపంచ రాజ్యాలకు సమద్ విజ్ఞప్తి

ఢాకా ఆగస్టు 24 (పి టి ఐ)

పాకిస్తాన్‌లో చిక్కుపడిపోయిన బెంగాలీల పరిస్థితి దుర్భరంగా ఉన్నదనీ, వారిని బంగ్లాదేశ్ తరలించేట్టుగా చూడడంలో ప్రపంచదేశాలు, ఐక్యరాజ్యసమితి, పాకిస్తాన్‌పై తమ పలుకుబడి ఉపయోగించాలని బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి కమాల్ హుసేన్ విజ్ఞప్తి చేశారు.

బంగ్లాదేశ్‌కు సమితి సభ్యత్వానికై భద్రతా మండలికి తీర్మానం

భారత, రష్యాలతోసహా నాలుగుదేశాల ప్రతిపాదన

ఐక్యరాజ్యసమితి ఆగస్టు 24 (పి టి ఐ)

బంగ్లాదేశ్‌కు ఐక్యరాజ్యసమితి సభ్యత్వం ఇవ్వవలసినదిగా సిఫారసు చేయాలని భారత, రష్యా యుగోస్లావియాలు నిన్న భద్రతామండలి పరిశీలనకు ఒక తీర్మానం సమర్పించాయి

పాక్ యుద్ధఖైదీల విడుదల, సేనల ఉపసంహరణకు సంబంధించి భద్రతా మండలి తీర్మానాన్ని పూర్తిగా అమలు పరచేవరకూ బంగ్లాదేశ్‌కు సమితి సభ్యత్వం విషయాన్ని వాయిదా వేయాలని కోరుతూ శ్రీలంక ఇదివరకే ఒక తీర్మానం సమర్పించినది

భద్రతామండలి నేడు ఆ తీర్మానాన్ని పరిశీలించనున్నట్టు ఎ పి విలేకరి వ్రాస్తున్నారు

బంగ్లాదేశ్‌కు సభ్యత్వం ఇచ్చే విషయాన్ని వాయిదావేయాలనే శ్రీలంక తీర్మానం విఫలమైతే, ఆ విషయంలో వీటో తప్పక వీటో చేయగలదని రొట్టవర్గాలంటాయి భావిస్తున్నారు

2కోట్ల కిలోవాట్ల మేర ఉత్పత్తి హెచ్చుకపోతే విద్యుచ్ఛక్తి కొరత

కేంద్రమంత్రి కె ఎల్. రావు హెచ్చరిక

న్యూఢిల్లీ, ఆగస్టు 24 (యు ఎన్ ఐ)

ఐదవ పథకాల కాలంలో అదనంగా రెండుకోట్ల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కాకపోతే విద్యుచ్ఛక్తి దేశంలో తీవ్రమైన కొరత ఏర్పడగలదని ఇరిగేషన్ విద్యుచ్ఛక్తిశాఖమంత్రి కె ఎల్ రావు మొన్న లోక్‌సభలో హెచ్చరించారు

ఆమేర అదనంగా విద్యుదుత్పాదనకు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను ప్రణాళికా సంఘం కూడా ఆమోదించినదనీ, ఆ పనిచేయకపోతే పరిస్థితి దిగజారిపోగలదనీ నాలుగు గంటలసేపు ప్రత్యేకంగా జరిగిన చర్చకు సమాధానమిస్తూ ఆయన చెప్పారు.

మొత్తం కార్యక్రమాలు ఆశామాయిగా కేంద్రస్థాయిలో ఒక ప్రత్యేకసంస్థ ఉండాలని కూడా ఆయన అన్నారు.

కొత్తగూడెంవద్ద విజయవాడ సమీపాన ప్రాజెక్టులు మంజూరు కానున్నాయని ఆయన చెప్పారు.

నిజామాబాదు వైశ్య సేవా సంఘం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాదు ఆగస్టు 24

వైశ్య సేవాసంఘ సర్వసభ్య సమావేశం గురువారంనాడు సంఘ అధ్యక్షులు శ్రీ పెండ్యాల వెంకటేశము అధ్యక్షతన జరిగి కింది మూడవ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది

అధ్యక్షులు: శ్రీ పెండ్యాలవెంకటేశము

ఉపాధ్యక్షులు. శ్రీయుతులు: ఉప్పల నాగభూషణం, ముక్కా జగదీశ్వర్ ప్రధాన కార్యదర్శి: శ్రీ శివునూరిఆగయ్య, సహాయ కార్యదర్శులు. శ్రీయుతులు ముక్కనరేందర్ కొట్టూరు రాజేశ్వర్, పైతర వెంకటరమణయ్య, కోశాధ్యక్షులు; శ్రీ కోటదోండురావు, సలహాదారులు: శ్రీయుతులు పెన్న భూమయ్య ముక్కలింగము కార్యవర్గ సభ్యులు: శ్రీ యుతులు గాలి శంకరయ్య పార్టి రమేశ్ పైతర రాజేశ్వర్, ధన్‌పాల్ నరేందర్, దొంతుల కాశీవిశ్వనాథమ్ గుజులగంగాధర్, ఉప్పల నర్సింహరావ్ ముక్కమురళీధర్, గజులాడ ధర్మరాజు పాకీ జగన్నాథమ్, అనంతపల్లి చిన్నబైరయ్య, పార్టి విజయకుమార్, కావర్తి తులసీదాస్, శివనూరిఅంజనేయులు

ఎల్లంకి గ్రామంలో పాఠశాల భవనానికి శంకుస్థాపన

రామన్నపేట ఆగస్టు 24

నల్లగొండ జిల్లా రామన్నపేట వంతాయతీసమితికి చెందిన ఎల్లంకి గ్రామంలో రెండుగదుల పాఠశాల భవనానికి సమితి అధ్యక్షుడు శ్రీ జి. అనంతరెడ్డి ఇటీవల శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి విద్యా కమిటి అధ్యక్షుడు శ్రీ జి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు

సమితి అధ్యక్షుడు శ్రీ అనంతరెడ్డి మాటాడుతూ స్వాతంత్ర్యదినోత్సవాల సమయంలోనే పాఠశాల భవనానికి శంకుస్థాపన జరిగినందున పాఠశాలకు మంచి భవిష్యత్తు ఉన్నదనీ, త్వరలోనే జిల్లా పరిషత్ పాఠశాలగా రూపొందగలదనీ తమవంతు పాయం వ్యక్తం చేశారు పాఠశాల అభివృద్ధికై వదాన్యులు శ్రీ విఠలాచారి కృషిని ఆయన అభినందించారు హౌసింగ్‌శాఖనీ జిల్లా పరిషత్ రోడ్డు, పాఠశాల భవన నిర్మాణం మొదలైన కార్యక్రమాలలో గ్రామ సర్పంచ్ శ్రీ నరసింహారెడ్డి సహాయ సహకారాలకు సమితి అధ్యక్షుడు తమ హర్షం వ్యక్తం చేశారు

18 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన పాఠశాల భవనానికి రామన్నపేట డి డి వో శ్రీ ఆర్ సుందరశర్మ పాలాభిషేకోత్సవంచేశారు తమ పిల్లలను పాఠశాలకు పంపి విద్యాభ్యాసం చేయించవలసినదిగా హరిజనులకు ఆయన సలహాఇచ్చారు.

సమితి విద్యా విభాగ విస్తరణాధికారి శ్రీ మహమ్మద్ అలీ పాఠశాలల డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ శ్రీ శ్రీనివాసరావు మొదలైనవారు ప్రసంగించారు

విద్యార్థులకు సమితి అధ్యక్షుడు శ్రీ జి అనంతరెడ్డి బహుమతులు పంచిపెట్టారు

ప్రధానోపాధ్యాయుడు శ్రీ విఠలాచారి వందనసమర్పణ చేశారు

శ్రీ వెంకటేశ్వర హిందీ మహా విద్యాలయ వార్షికోత్సవం

హైదరాబాద్ ఆగస్టు 24

విజయనగర్ కాలనీలోని పట్టభద్ర పాఠశాలలో విద్యాసమితి సభ్యుడు శ్రీ వి పి. రామచారాచార్యులు అధ్యక్షతన ఇటీవల శ్రీ వెంకటేశ్వర హిందీ మహా విద్యాలయ వార్షికోత్సవం జరిగింది

కార్యదర్శి శ్రీ చవాకుల నరసింహమూర్తి, అతిథులకు స్వాగతం చెప్పారు విద్యాలయం చేపట్టిన నిర్వహిస్తున్న ఉచిత హిందీ తరగతులగురించి ఆయన వివరించారు త్వరలో విజయనగర కాలనీలో ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేయనున్నట్టు ఆయన తెలియచేశారు

ఉపాధ్యాయుడు డాక్టర్ బి మనోహర్ నిర్మల్ మాటాడుతూ జాతీయ భాష అధికారభాష అయిన హిందీలోని సాహిత్యమును అధ్యయనమునలేని ఆ భాషలో జ్ఞానవిస్తృతి పొందవలసినదిగా విద్యార్థులకు సలహా ఇచ్చారు

దక్షిణభారత హిందీ ప్రచారసభ ఆంధ్ర కార్యదర్శి శ్రీ పేమూరి రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ 25వ భారత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భమున సభ నిర్వహించదలచిన తెలుగు హిందీ తరగతులగురించి వివరించారు హిందీ ప్రచారకులు హిందీ భాషకు చేస్తున్న సేవలను ఆయన కొనియాడారు

డాక్టర్ సి మార్కండేయశాస్త్రి తమ సందేశంలో హిందీ మాతృభాష కానివారు హిందీలో బాగుగా మాటాడటం నేర్చుకొనమని హితోపదేశము చేశారు విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు

అధ్యక్షుడు శ్రీ రామచారి మాట్లాడుతూ తెలుగు హిందీ, భాషలను బాగుగా నేర్చుకొనవలసినదనీ కాని పొరుగైన బాలబాలికలు శీలమును, మహోన్నత ఆదర్శములను అలవరచుకొనవలసినదిగా సలహా చెప్పారు

శ్రీ జి వెంకటరెడ్డి వందన సమర్పణ చేశారు

సింప్సన్ కంపెనీల పున: ప్రారంభ

మద్రాసు, ఆగస్టు 24 (పి టి ఐ)

డి ఎం కె అనుకూల కార్మికులకు ఇతర కార్మికులకు మధ్య సంఘర్షణల వల్ల జూన్ 15 నుండి మూసివేయ బడిఉన్న సింప్సన్ గ్రూపు కంపెనీలు వదలకొండింటిలోను పనిమిదింటిని నిన్న గట్లు పోలీసు బందోబస్తు క్రింద పునః ప్రారంభించారు

మేమూద్రిగడ్డ ప్రాజెక్టు నిర్మాణానికి ఆటంకాలు

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్టణం ఆగస్టు 24

కాలు గున్నర కోట రూపాయల వ్యయంతో కూడిన మేమూ దిగడ్డ బాజెక్టు నిర్మాణం పని నిలచిపోయినది ప్రాజెక్టు వాంతానికి చెందిన భూస్వాములు పనికి అంతరాయం కలిగించడమే కాకుండా వేల మట్టపు కొలతలు తీసుకోవడానికికూడా వారు ఒప్పుకొనడంలేదని రాష్ట్ర మధ్యతరగతి నీటిపారుదలశాఖ మంత్రి శ్రీ పి ఐసిరెడ్డి ఇక్కడ తెలిపారు

ఆయన ప్రాజెక్టు పాంతాన్ని సందర్శించి అక్కడి ఇంజనీయర్లతోనూ; పత్రా ప్రతినిధులతోనూ చర్చలు జరిపారు

గత సంవత్సరం దీనికోసమై కేటాయించిన 11 లక్షల రూపాయలను ఇంత వరకుకూడా ఖర్చు చేయలేదు అయితే 1969 జూన్‌లో మంజూరుచేసిన 60 లక్షల రూపాయలు వ్యయమైనాయని మంత్రి తెలిపారు

ఇక్కడికి సమీపంలో ఉన్న ఈప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయితే విశాఖపట్టణానికి దానిచుట్టు ప్రక్కలగల పారిశ్రామిక క్షేత్రాలకు నీరు సరఫరా అవుతుంది

గోదావరి మళింపు పథకాన్ని వెంటనే అమలుపరచివుట్టయితే మేమూ దిగడ్డ పథకానికి స్వస్తి చెప్పవచ్చు అయితే ఈమళింపు పథకం అమలుకు చాలాకాలం పడుతుందని ఆయన అన్నారు

ఈ సంవత్సరం మేమూ దిగడ్డ పథకానికి 41 లక్షల వదిలేలు మంజూరు చేసారని. దీనిలో ప్రాజెక్టు క్రింద భూములు కోల్పోయేవారికి నష్టపరిహారంచెల్లించడానికి 20 లక్షల రూపాయలు కేటాయించారని శ్రీ ఐసిరెడ్డి వివరించారు

చీఫ్‌ఇంజనీయర్ తదితర అధికారులతో చర్చలు జరిపిన తర్వాత ఈ పథకాన్ని అమలు జరుపాలా, లేక విరమించాలాఅన్న విషయంపై ప్రభుత్వం త్వరలో ఒక నిర్ణయం ప్రకటిస్తుందని ఆయన అన్నారు.

తెలంగాణాలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖల స్థాపనకు విజ్ఞప్తి

రాష్ట్రపతికి మెమొరాండం సమర్పణ

హైదరాబాద్, ఆగస్టు 24

తెలంగాణాలో అభివృద్ధి కుంటుపడుతున్న ప్రాంతాలలో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలను ప్రారంభించడంలో అవసరవరజాప్యం జరుగుతున్నదనీ ఈ విషయంలో అవసరచర్యలు గ్రహించవలసిందిగాకోరుతూ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా సూపర్ వైజింగ్ సిబ్బంది సంఘం జాతీయ సమాఖ్య ప్రతిపాదనను అర్థరాత్రి నివేదించినది

సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఇ కె బాబూనాయకత్వానగల ఒక ప్రతినిధివర్గం కొలంబంలోని రాష్ట్రపతి నిలయంలో రాష్ట్రపతి శ్రీ వి వి గిరిని కలుసుకొని మొన్న ఒక మెమొరాండం సమర్పించినది

దేశం మొత్తంమీద సమాఖ్య పట్టుబడి ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరిస్తూ వాటి నిర్మూలనకై సత్వరచర్యలు గ్రహించవలసిందిగావారు రాష్ట్రపతిని కోరారు

సమాఖ్య హైదరాబాద్ మండలం అధ్యక్షుడు శ్రీ వి కోటయ్య, ఉపాధ్యక్షుడు శ్రీ ఎన్ వి రమణ, ప్రధానకార్యదర్శి శ్రీ వి మాధవరావు కార్యదర్శి శ్రీ ఆర్. శంకర్ రెడ్డి ఈ ప్రతినిధివర్గంలో ఉన్నారు

బలం ఆరోగ్యం పొందండి

ఆధునిక శాస్త్రీయ విద్యుత్చికిత్సల సహాయముతో ఉచిత చికిత్స లేగ ఒడను పక్షవాతిగాంచిన గుప్తరోగములు స్పెషలిస్టు డా॥ రాజా బలహీనతకు శాస్త్రీయమైన చికిత్స చేయుదుట పెండ్లిముందు లేక తరువాత ఒకసారి సంప్రదించండి

ముఖ్యమైన వ్యాధి నివారణ చేయుటకు 12 గంటల వ్యవధి అవసరము వేళలు ఉదయం 8 నుండి రాత్రి 9-30

DR. RAJA

రాజా డిస్పెన్సరీ

కాచిగూడ స్టేషన్‌రోడ్, ప్రభాత్ టాకీసువద్ద, హైదరాబాద్-27 ఫోన్: 52519

Khan & Sons



నేడే విడుదల!

ఉదయం ఆటతో ప్రారంభం

నేటి నుండి ఆదివారం వరకు
రోజూ 4 ఆటలు
11-00, 2-30, 6-15, 9-30

శక్తి మూవీస్

ఇన్‌స్పెక్టర్ భార్య

కథ-స్క్రీన్‌ప్లే-దర్శకపర్యవేక్షణ
ఎ.సి.త్రిలోకచందర్ M.A.,

దీపక్
హైదరాబాద్

రీగల్
భైరతాబాద్

అంజలి
సికింద్రాబాద్

రామా
వరంగల్

వెంకటలక్ష్మి
ఖమ్మం



దర్శకత్వం: పి.వి.సత్యనారాయణరావు నిర్మాత: కె.జయశేఖర్ సంగీతం: కె.వి.మహదేవన్
సహనిర్మాతలు: జే.యస్.పాండురంగారావు., ఏ.యస్.షా.... మాటలు: అప్పలాచార్య కళ దలం.కెపెడ: రాజగోపాల్.
[illegible] తారకరాము. [illegible]: [illegible] [illegible]: త్రిలోకరాము. మైసూరు నటేష్ ఫిల్మ్స్ ఎక్స్‌ఛేంజ్

Printed by K. R. Pattabhiram B.A. for the Proprietor of the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad, Managing Editor & Publisher K. R. Nandagopal [illegible] Editor Gora Sastry.